# ప్రభుత్వ వైద్యశాల గత సూపరిండెంట్ అక్రమాలపై విచారణ

**గిద్దలూరు పెన్ పవర్ అక్టోబర్ 22**

ప్రభుత్వ వైద్యశాల గత సూపరిండెంట్ అక్రమాలపై గిద్దలూరు ప్రభుత్వ వైద్యశాలలో ప్రత్యేక విచారణ నిర్వహిస్తున్నారు గిద్దలూరు ప్రభుత్వ వైద్యశాల సూపర్డెంట్ గా పని చేసిన డాక్టర్ పై అక్రమాలపై ఆర్టిఐ కార్యకర్త యామ సంజయ్ వైద్య విధాన పరిషత్ కమిషనర్ కు ఫిర్యాదు చేయగా దీనిపై స్పందించిన కమిషనర్ గుంటూరు విజిలెన్స్ డి సి హెచ్ ఎస్ అధికారిని ఈ అక్రమాలపై ప్రత్యేక అధికారిగా నియమించారు ఈ సందర్భంగా గుంటూరు డిసిహెచ్ఎస్ ప్రత్యేక అధికారి మంగళవారం గిద్దలూరు వైద్యశాలకు చేరుకొని విచారణ నిర్వహిస్తున్నారు.




10 YEAR ANNIVERSARY 2014 - 2024
పెన్ పవర్
గుంటూరు పల్నాడు తిరుపతి
బాపట్ల । ప్రకాశం । నెల్లూరు

# అవినీతి ఆక్రమణల బ్రాండ్ అంబాసిడర్ టీజేఆర్

టీజేఆర్ రాజకీయమంతా అవినీతి,అక్రమణల పర్వం
హోమ్ మంత్రి అనితను విమర్శించే స్థాయి టీజేఆర్ కు లేదు
హోం మంత్రి అనిత పై అవాకులు చెవాకులు
పేలితే దేహశుద్ధి తప్పదు
సంతనూతలపాడు ఆదాయాన్ని
మింగేసిన అనకొండ టీజేఆర్
నాడు సాటి దళిత ఎమ్మెల్యే స్వామిపై
కుట్ర దాడి చేసిన టీజెఆర్
నాడు చేతికి కట్టుతో కపట నాటకం ఆడిన టీజేఆర్
గుర్తులేదా మరిచిపోయావా తెలియదా
మాజీ ఎమ్మెల్యే టీజెఆర్
దళితుల రాజకీయ భవిష్యత్తును తొక్కేసిన టీజేఆర్
గత ఐదేళ్లలో టీజేఆర్ చేసిన అవినీతి,అక్రమాలపై రాష్ట్ర సిఐడికి ఫిర్యాదు చేస్తాం
కొమ్ము సుజన్ మాదిగ



**ఒంగోలు పెన్ పవర్ అక్టోబర్ 22**

సంతనూతలపాడు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్ బాబు అవినీతి,అక్రమాలకు బ్రాండ్ అంబాసిడర్ అని సంతనూతలపాడు నియోజకవర్గంలో ఉన్న ప్రభుత్వ వనరులను సైతం మింగేసిన అనకొండని,ఎస్సీ నియోజకవర్గంలో సాటి ఎస్సీలపైనే అక్రమ కేసులు బనాయించి ఎస్సీలను అనేక రకాలుగా వేధించి,హింసించి, వారి రాజకీయ భవిష్యత్తును పునాది లేకుండా చేసిన టీజేఆర్ పై త్వరలోనే రాష్ట్ర సిఐడికి ఫిర్యాదు చేస్తామని ఎమ్ యస్ పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు కొమ్ము సుజన్ మాదిగ అన్నారు.డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పుణ్యమని ఎస్సీలకు రిజర్వ్ స్థానాలు కల్పించి రిజర్వేషన్ కేటాయించి,దళిత,పేదలకు సేవచేసి వారి అభ్యున్నతికి తోడ్పడాలన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాన్ని తుంగలో తొక్కి సాటి దళిత బిడ్డలపై విషం కక్కి పైశాచిక ఆనందం పొందిన టీజేఆర్ సుధాకర్ బాబుపై సిఐడి ఎంక్వైరీ వేస్తామని సుజన్ మాదిగ మండిపడ్డారు.మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రాపకం కోసం,రాష్ట్రహోం శాఖ మహిళా మంత్రి అనితపై మాజీ ఎమ్మెల్యే టీ.జె.ఆర్ సుధాకర్ బాబు సోమవారం వైసీపీ రాష్ట్ర కార్యాలయంలో చేసిన అనుచిత వ్యాఖ్యలు ఖండిస్తున్నట్లు మాదిగ సంక్షేమ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు కొమ్ము .సుజన్ మాదిగ అన్నారు. మంగళవారం ఒంగోలులోని అంబేద్కర్ భవన్ లో జరిగిన సమావేశంలో సుజన్ మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే సుధాకర్ బాబు రాజకీయ జీవిమంతా అవినీతి, ఆక్రమణలమయమని,తాను ఎమ్మెల్యేగా పనిచేసిన ఐదు సంవత్సరాల కాలంలో, సంతనూతలపాడు నియోజకవర్గంలో దళితులు, బడుగులు,నిరుపేదల నుండి వారికి ఇచ్చిన ప్రతి ఉద్యోగానికి లక్షల రూపాయలు డబ్బులు వసూలు చేసి దోచుకున్నాడని, మల్లవరం లో పంట కాలవను ఆక్రమించి బిల్డింగులు కట్టిన నీవు నీతులు మాట్లాడితే దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉంటుందని సుజన్ అన్నారు.మహిళా హోంమంత్రి అనితపై అవాకులు చవాకులు పేలితే, దేహశుద్ధితో పాటు,తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. మహిళలకు రక్షణ కరువైందని నీవు మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. మహిళల పట్ల నీవు ఎమ్మెల్యేగా ఉన్న హయాంలో నీవు చేసిన సిగ్గుమాలిన పనులన్నీ ఒక్కొక్కటిగా ప్రజలకు తెలియజేస్తామన్నారు. ఒంగోలు రాజీవ్ నగర్ లోని మీ కార్యాలయంలో మహిళా ఉద్యోగుల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తే వారి బంధువులు వచ్చి నీ కార్యాలయం పై దాడి చేసి కారును పగలగొట్టింది గుర్తులేదా మర్చిపోయావా,నిజం నిప్పులాంటిదని ఎప్పటికీ దాగదని,నైతికంగా టీజేఆర్ పతనమైపోయావని,నీ రాజకీయ మనుగుడ ప్రశ్నార్థకంగా మారితే,మరలా ఎస్సీ సెల్ అంటూ మరో అవతారం ఎత్తి ఆపార్టీలో నీకు ఒక పదవి ఇస్తే దానిని అడ్డుపెట్టుకొని,నిరంతరం ప్రజాసేవలో ఉంటు,రాష్ట్ర భవిష్యత్తు,గురించి ఆలోచించే దళిత మహిళ హోంమంత్రి అనితపై నీవు మాట్లాడే మాటలు సభ్య సమాజం అసహ్యించుకుంటుందని, అయినా మహిళలను వేధించే టీజెఆర్ కు,మహిళల పట్ల గౌరవం ఉంటుందని అనుకోవటం మన దౌర్భాగ్యమని సుజన్ తెలియజేశారు.దేవాలయం లాంటి అసెంబ్లీలో నాడు దళిత శాసనసభ్యులు స్వామి పై అసెంబ్లీలో దిగజారి దాడికి పాల్పడింది గుర్తులేదా టీజేఆర్ అంటూ ప్రశ్నించారు.గత ఐదేళ్లలో సంతనూతలపాడు నియోజకవర్గ ప్రజల నుండి దోచుకొని దాచుకున్న సొమ్ము ఎవరిదివారికి తిరిగి ఇవ్వకపోతే టీజేఆర్ చేసిన అవినీతి అక్రమాలపై నిలదీసేందుకు,ప్రశ్నల వర్షం కురిపించేందుకు సంతనూతలపాడు నియోజకవర్గ ప్రజలు సిద్ధంగా ఉన్నారని కొమ్ము సుజన్ అన్నారు.గత వై సి పి ప్రభుత్వ హయాంలో అసెంబ్లీ సమావేశాల్లో నాటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రాపకం కోసం తోటి,సాటి దళిత శాసనసభ్యులైన డోలా బాలా వీరాంజనేయ స్వామిపై, అకారణంగా దాడికి పాల్పడి గాయపరిఛాడని,చేతికి గాయమైందని,కట్టుకట్టుకొని నాటక మాడిన విషయం గుర్తులేదా,మర్చిపోయావా టీజెఆర్ అని ధ్వజమెత్తారు.ఇక అబద్ధాలు చెబితే వినేవారు లేరు. నీ భాగోతం అంతా అందరికీ తెలిసిందే.నీవు ఐదేళ్ల కాలంలో ఎవరెవరి దగ్గర ఏయే ఉద్యోగాలకు ఎంత డబ్బులు వసూలు చేశావు.ఎవరెవరికి ఉద్యోగాలు ఇప్పిస్తామని డబ్బులు తీసుకుని,వారికి ఉద్యోగాలు ఇవ్వకుండా, డబ్బులు ఇవ్వకుండా ఉన్న చిట్టా మొత్తం మా దగ్గర ఉంది.ఇక నీ ఆటలు సాగవు,అంటూ,దళిత ద్రోహి అయిన టీజెఆర్ సుధాకర్ బాబుపై పూర్తిస్థాయిలో రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి సిఐడి విచారణ కొరతామన్నారు. వైసీపీ పార్టీ హయాంలో మహిళలకు రక్షణ పూర్తిగా ఉంటే,ఆ మహిళలు మీ పార్టీని ఆదరించేవారని,అది జరగలేదని,గత ఎన్నికల్లో మహిళలు మీకు ఓట్లు వేయలేదని,ఇంకా అర్థం కాలేదంటే మీరు ఏ దశలో ఉన్నారో అర్థమవుతుందని, సుజన్ అన్నారు.అవినీతి ఆరోపణలతో నిండా మునిగిపోయిన నిన్ను సంతనూతలపాడు నియోజకవర్గ ప్రజలు గత సార్వత్రిక ఎన్నికల్లో చిత్తుచిత్తుగా ఓడించిన నీకు సిగ్గు లేకుండా,మరలా మీడియా ముందుకు వచ్చి నీతులు మాట్లాడుతున్నావంటే అసహ్యం వేస్తుందన్నారు. జగన్మోహన్ రెడ్డి మరలా నీకు టిక్కెట్ ఇచ్చేదిలేదని,ఒకవేళ నీకు రాష్ట్రంలోఎక్కడ సీటు ఇచ్చిన,నీ బాధితులతో పాటు,దళితులు,బడుగులు నిరుపేదలు అందరం కలిసి చిత్తుచిత్తుగా ఓడించడం ఖాయమన్నారు.ఒక విష సర్పం తన పిల్లల్ని చంపుకు తిన్నట్టు,పార్టీ కార్యకర్తలను, సాటి దళిత,గిరిజన,పేదలను, హింసించిన టీజేఆర్ కు తగిన గుణపాఠం చెబుతామని కొమ్ము సుజన్ మాదిగ హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎం.ఎస్.పి ఎస్.నాయకులు ఎం.ప్రసాద్ మాదిగ,ఏసోబు మాదిగ, మోహన్ మాదిగ,సాంత్వన సేవా సమితి అధ్యక్షులు జయకుమార్ తదితరులు పాల్గొన్నారు.





# రెవిన్యూ సమస్యల పరిష్కారం కోసమే గ్రామ సభలు

### ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు

### రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సూచన

**కందుకూరు పెన్ పవర్, అక్టోబర్ 22**

కందుకూరు సబ్ కలెక్టర్ తిరుమణి శ్రీ పూజ ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం నియోజకవర్గంలోని అన్ని మండలాల తహసిల్దార్లతో కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు సబ్ కలెక్టర్ గారి కార్యాలయంలో రివ్యూ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు గారు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో రీ సర్వే పేరిట ఒక రైతు పొలం ఇంకొకరికి ఆన్లైన్ చేయడం, పొలం కొలతల్లో మార్పులు వంటి సమస్యల ద్వారా రైతుల్లో గందరగోళం నెలకొందని ఎమ్మెల్యే తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఈ సమస్య పరిష్కారం దిశగా ఈనెల 23వ తేదీ నుంచి రాష్ట్రవ్యాప్తంగా గ్రామసభలు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా కందుకూరు నియోజకవర్గంలో నిర్వహించే గ్రామ సభలలో అధికారులు అందరూ పాల్గొని సభల ద్వారా వచ్చిన అర్జీలను త్వరగతిన పరిష్కరించి రైతులకు మేలు జరిగేలా చూడాలని అధికారులకు సూచించారు. నియోజకవర్గంలో కొన్ని మండలాల్లో ఇద్దరు రైతులు ఒకే సర్వే నెంబర్ తో అసైన్మెంట్ భూమిని కలిగి ఉన్నచో రెవెన్యూ రికార్డులను సక్రమంగా పరిశీలించి నిజమైన భూ హక్కుదారులకు న్యాయం జరిగేలా చూడాలని అధికారులను ఆదేశించారు.. అన్ని మండలాలలో అసైన్మెంట్ భూముల సంబంధించిన రిజిస్టర్లు ఈనెల చివరికల్లా మండల రెవెన్యూ కార్యాలయాల్లో రైతులకు అందుబాటులో ఉండే విధంగా చూడాలని సబ్ కలెక్టర్ ని ఎమ్మెల్యే కోరారు.ఈ కార్యక్రమంలో అన్ని మండలాల ఎమ్మార్వోలు రెవెన్యూ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# రాష్ట్ర అభివృద్ధి,ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం















**ఒంగోలు పెన్ పవర్ అక్టోబర్ 22**

రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి వుందని రాష్ట్ర మంత్రులు గొట్టిపాటి రవి కుమార్ డా.డోలా బాల వీరాంజయ స్వామి పేర్కొన్నారు.మంగళవారం ఉదయం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ అధ్యక్షతన జిల్లా ప్రజా పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం జరిగింది.ఈ సమావేశానికి రాష్ట్ర విద్యుత్ శాఖామాత్యులు గొట్టిపాటి రవికుమార్,రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖా మాత్యులు డా. డోలా బాల వీరాంజనేయ స్వామి,జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా,శాసన మండలి సభ్యులు కంచర్ల శ్రీకాంత్,పర్వతరెడ్డి చంద్ర శేఖర్ రెడ్డి,ఒంగోలు,శాసన సభ్యులు దామచర్ల జనార్ధన రావు,మార్కాపురం, శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి, కనిగిరి శాసనసభ్యులు డా. ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి,గిద్దలూరు, శాసనసభ్యులు ముత్తముల అశోక్ రెడ్డి,దర్శి, శాసనసభ్యులు డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి,కందుకూరు శాసన సభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు,బాపట్ల జిల్లా జాయింట్ కలెక్టర్ ప్రఖర్ జైన్ తదితరులు పాల్గొన్నారు.ఈ సమావేశంలో జిల్లా నీటి యాజమాన్య సంస్థ,జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, వ్యవసాయ మరియు ఉద్యాన శాఖ,వైద్య ఆరోగ్య శాఖ,గృహ నిర్మాణ శాఖ,విద్యుత్ శాఖ తదితర శాఖలకు సంబంధించిన అజెండా అంశాలపై చర్చించగా, పలువురు జడ్పిటిసి, ఎంపీపీలు పలు సమస్యలను మంత్రులు, జిల్లా పరిషత్ చైర్ పర్సన్, జిల్లా కలెక్టర్ల దృష్టికి తీసుకువచ్చారు.మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ, ఈ రోజు జిల్లా పరిషత్ చైర్ పర్సన్ శ్రీమతి వెంకాయమ్మ అధ్యక్షతన జరిగిన జిల్లా ప్రజా పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశంలో జిల్లా నీటి యాజమాన్య సంస్థ, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, వ్యవసాయ మరియు ఉద్యాన శాఖ, వైద్య ఆరోగ్య శాఖ , గృహ నిర్మాణ శాఖ, విద్యుత్ శాఖ తదితర శాఖలకు సంబంధించి అనేక అంశాలపై శాసన మండలి సభ్యులు, శాసన సభ్యులు,జడ్పిటిసి, ఎంపిపి సభ్యులు పలు సమస్యలను ప్రస్తావించడం జరిగిందని మంత్రి తెలిపారు. సభ్యులు ప్రస్తావించిన సమస్యలన్నింటినీ పరిషరించే దిశగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగిందని మంత్రి తెలిపారు.అర్హత కలిగిన ప్రతి పేద వానికి సంక్షేమ పధకాలు ఆందాలన్న లక్ష్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నదన్నారు.అధికారులు క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలన చేసి సంక్షేమ ఫలాలు నిజమైన లబ్ధిదారునికి అందేలా పని చేయాలని అధికారులను ఆదేశించడం జరిగిందని మంత్రి తెలిపారు. పారదర్శకంగా ఇసుక ప్రజలకు అందేలా చర్యలు తీసుకోవడం జరుగుచున్నదన్నారు. అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తున్నదన్నారు.రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖామాత్యులు డా.డోలా బాల వీరాంజయ స్వామి మాట్లాడుతూ,ఈ రోజు జరిగిన జిల్లా పరిషత్ సర్వ సభ్య సమావేశంలో జిల్లా నీటి యాజమాన్య సంస్థ, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, వ్యవసాయ మరియు ఉద్యాన శాఖ, వైద్య ఆరోగ్య శాఖ, గృహ నిర్మాణ శాఖ, విద్యుత్ శాఖలకు సంబంధించి అమలు జరుగుచున్న కార్యక్రమాల అమలుపై చర్చించడం జరిగిందన్నారు.ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా అంటు వ్యాధులు ప్రబల కుండా అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని వైద్య ఆరోగ్య శాఖ అధికారులను ఆదేశించడం జరిగిందన్నారు. అలాగే వ్యవసాయ శాఖకు సంబంధించి భారీ వర్షాల కారణంగా నష్ట పోయిన పంట వివరాలను క్షేత్ర స్థాయిలో అంచనాలు తయారు చేయడం,రైతాంగానికి అవసరమైన ఎరువులు, సలహాలు సూచనలు ఇవ్వడం చేపట్టాలని వ్యవసాయ శాఖ అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగిందని మంత్రి తెలిపారు.వైద్య ఆరోగ్య శాఖ పై సమీక్షిస్తూ ప్రభుత్వ ఆసుపత్రుల్లో కాన్పులు శాతం పెరిగేలా, మెరుగైన వైద్య సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలని వైద్య ఆరోగ్య శాఖ అధికారులను ఆదేశించినట్లు మంత్రి తెలిపారు.ప్రవేటు బ్లడ్ బ్యాంకుల నుండి ప్రభుత్వ ఆసుపత్రులకు అవసరమైన బ్లడ్ అందించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించినట్లు మంత్రి తెలిపారు. గ్రామాల అభివృద్దే లక్ష్యంతో ఉపాధి హామీ పథకం ద్వారా అవసరమైన పనులు చేపట్టాలని అధికారులను ఆదేశించడం జరిగిందన్నారు. ప్రభుత్వం ఏర్పడిన నాలుగు నెలల కాలంతో 200 కోట్ల రూపాయలకు పైగా సీసీ రోడ్లు, సైడు కాలువలు,క్యాటిల్ షెడ్స్ తదితర పనులను పెద్దఎత్తున చేపట్టడం జరిగిందన్నారు. సభ్యులు కోరిన విధంగా ప్రతి మండలంలో సదరన్ క్యాంపులు ఏర్పాటు చేసి అర్హులైన ప్రతిఒక్కరికీ మెడికల్ సర్టిఫికెట్స్ జారిచేసేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని మంత్రి తెలిపారు.గ్రామ సభలు నిర్వహించి అర్హత కలిగిన వారికి కొత్త పింఛన్లు మంజూరు చేయడం జరుగుతుందని మంత్రి తెలిపారు.శాసన మండలి సభ్యులు కంచర్ల శ్రీకాంత్ మాట్లాడుతూ,2014-19 మధ్య కాలంలో ఉపాధి హామీ పథకం కింద చాల వరకు పాఠశాలల్లో క్రీడా మైదానాలకు లేవలింగ్ పనులు,చెరువుల పూడిక తీత పనులు చేపట్టి ఆ మట్టితో రైతుల పొలాల్లో లేవలింగ్ పనులు చేపట్టడం జరిగిందని, నేడు అదే విధంగా ఉపాధి పథకం కింద పనులు చేపట్టేలా చర్యలు తీసుకుంటే రైతులకు ఉపయోగంగా ఉంటుందని మంత్రుల దృష్టికి తీసుకు వచ్చారు.ఒంగోలు శాసన సభ్యులు దామాచర్ల జనార్ధన రావు మాట్లాడుతూ,జిల్లాలో ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టిన అంగన్ వాడీ భవనాలు,సైడు డ్రైన్స్ నిర్మాణాలకు సంబంధించి పెండింగ్ లో వున్న బిల్లులు చెల్లించేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం వుందని మంత్రుల దృష్టికి తీసుకు వచ్చారు.కనిగిరి శాసన సభ్యులు డా. ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి మాట్లాడుతూ,ఇరిగేషన్ కెనాల్స్ లో జంగిల్ క్లియరెన్స్ చేయడం తో పాటు నగర పంచాయాతీల్లో విలీనమైన పంచాయతీల్లో ప్రజలకు ఉపాధి హామీ పథకం ద్వారా పనులు కల్పించాలని సమావేశం దృష్టికి తీసుకు వచ్చారు.కనిగిరి ప్రభుత్వ ఆసుపత్రిలో అంబులెన్స్ వుంది అని, అయితే డ్రైవర్ లేరని డ్రైవర్ నియామకం చేపట్టాలన్నారు.మార్కాపురం శాసన సభ్యులు కందుల నారాయణ రెడ్డి మాట్లాడుతూ,పశ్చిమ ప్రాంతంలో భూగర్భ జలాల మట్టం గణనీయంగా తగ్గిపోయాయని, భూగర్భ జలాల మట్టం పెరిగేలా నీటి సంరక్షణకు పెద్దఎత్తున చెక్ డ్యాంల నిర్మాణాలు చేపట్టాలని, చేపట్టిన చెక్ డ్యాం ల పనులు త్వరగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు.ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా దెబ్బతిన్న ప్రతి ఏకరాన్ని పరిశీలించి నష్టపోయిన రైతులకు నష్ట పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. కందుకూరు శాసనసభ్యులు ఇంటూరు నాగేశ్వర రావు మాట్లాడుతూ, రైతులకు అవసరమైన ఎరువులను సకాలంలో అందించేలా వ్యవసాయ శాఖ అధికారులు చర్యలు చేపట్టాలన్నారు.దర్శి శాసన సభ్యులు డా.బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ, ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా దర్శి నియోజక వర్గంలో పంటలు దెబ్బ తిన్నాయని, ఏ ఒక్క రైతు నష్ట పోకుండా నష్టం అంచనాలను రూపొందించాలని కోరారు. తొలుత ఇటీవల మరణించిన గుడ్లూరు జడ్పిటిసి సభ్యులు కె. బాపిరెడ్డి మృతి పట్ల సమావేశంలో రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళు లర్పించారు.ఈ సమావేశంలో జిల్లా పరిషత్ సిఇఓ శ్రీ చిరంజీవి,డ్వామా, డి.ఆర్.డి.ఏ,వ్యవసాయ, వైద్య ఆరోగ్య శాఖ, గృహ నిర్మాణ,విద్యుత్ శాఖలకు సంబంధించి ప్రకాశం, నెల్లూరు, బాపట్ల జిల్లాలకు చెందిన జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## బొలెరో వాహనం ఢీ - వ్యక్తి మృతి



**బెస్తవారిపేట,పెన్ పవర్ అక్టోబర్ 22:**
వేగంగా వెళ్తున్న బొలెరో వాహనం ఢీకొట్టడంతో ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన 544. హైవే రోడ్ లో మంగళవారం తెల్లవారుజామున జరిగింది. బేస్తవారిపేట ఎస్సై రవీంద్రారెడ్డి తెలిపిన వివరాల మేరకు మార్కాపురం మండలం నికరంపల్లి గ్రామానికి చెందిన అన్నపురెడ్డి రామకృష్ణారెడ్డి (55) వ్యక్తిని బొలెరో వాహనం ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. రామకృష్ణారెడ్డి తమ స్నేహితులతో కలిసి తర్లపాడు మండలం గొల్లపల్లి గ్రామంలో సోమవారం సాయంత్రం కర్మకాండలకు వెళ్లి రాత్రి బేస్తవారిపేట జంక్షన్ లోని ఓ లాడ్జిలో ఉన్నారు. మంగళవారం ఉదయం రామకృష్ణారెడ్డి స్నేహితులను గుంటూరు వెళ్ళేందుకు బస్సు ఎక్కించి లాడ్జి సమీపంలో తన స్నేహితులతో మాట్లాడుతున్నాడు. ఆ సమయంలో కంభం వైపు నుండి గిద్దలూరు వైపు వెళ్తున్న బొలెరో వాహనం వేగంగా ఢీకొట్టడంతో రామకృష్ణారెడ్డి మృతి చెందాడని తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టర్ నిమిత్తం కంభం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. మృతుని కుమారుడిచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రవీంద్రారెడ్డి తెలిపారు.

## గిద్దలూరు పట్టణంలో ట్రాఫిక్ సమస్య

### 108 అంబులెన్స్ కు తప్పని తిప్పలు

### 108 లో వైద్య శాలకు వెళ్తున్న రోగులు ఉక్కిరిబిక్కిరి




**గిద్దలూరు పెన్ పవర్ అక్టోబర్ 22**
గిద్దలూరు పట్టణంలో రోజురోజుకి ట్రాఫిక్ సమస్య విపరీతంగా పెరిగిపోతుంది. రోడ్ల ఆక్రమణలకు గురి కావటంతో రోడ్లు కుచించుకు పోయాయి అత్యవసర 108 సేవలకు కూడా ట్రాఫిక్ కష్టాలు తప్పడం లేదు. ఇష్టారాజ్యంగా ఆర్టీసీ బస్సులను ,వాహనాలను, ఆటోలను తోపుడు బండ్లను నడి రోడ్లపై నిలపడం వలన చివరికి 108 అంబులెన్స్ కు ట్రాఫిక్ లో ఇరుక్కుపోయి కష్టాలు ఏర్పడ్డాయి దీంతో అత్యవసరంగా వైద్యశాలకు వెళ్లే పేషేంట్లు 108 లో ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. సాక్ష్యత్తుగా ప్రధాన మంత్రులు,ముఖ్య మంత్రులు కుడా ప్రయాణం చేసే సమయంలో అత్యవసర అంబులెన్సులు వచ్చినప్పుడు విలువైన సమయాన్ని కూడా ఆపుకొని అంబులెన్స్లకు దారి ఇచ్చిన సంఘటన కూడా కోకొల్లలు ఉన్నాయి. అధికారులు స్పందించి ట్రాఫిక్ కష్టాల నుంచి తమను విముక్తి కల్పించాలని ప్రజలు కోరుచున్నారు.

## కొత్తపల్లి,బుడంగుంట గ్రామాల్లో పొలం పిలుస్తుంది






**కావలి పెన్ పవర్ అక్టోబర్ 22**
కావలి మండల పరిధిలోని బుడంగుంట,మరియు కొత్తపల్లి గ్రామాలలో మంగళవారం మండల వ్యవసాయ అధికారి ఏ.లలిత పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మండల వ్యవసాయ శాఖ అధికారి ఏ.లలిత మాట్లాడుతూ రైతులందరూ దుక్కి దున్నేటప్పుడు మట్టి పరీక్షలు చేయించుకొని పెట్టుబడిని తగ్గించుకోవాల్సిందిగా సూచించారు. అలాగే రబి సీజన్ లో కొన్ని వరి రకాలను వాటి సమయాలను వివరించారు. మీరు ఎంచుకున్న విత్తనాలను విత్తన శుద్ధి చేసుకుని చీడ పీడలను నివారించుకోవాలని తెలిపారు. అదేవిధంగా విత్తనాలలో కల్తీ లేకుండా చూసుకొని మంచి దిగుబడులు సాధించాలని కోరారు.రబీ సీజన్లో అనువైన రకాలుగా బీపీటీ ఆర్ఎన్ఆర్ కే ఎన్ మరియు షుగర్ లెస్ రకాలను ఎంచుకోవలసినదిగా సూచించారు. రైతుల కు అవసరమగు వరి రకాలను దాదాపు అన్ని రైతు సేవ కేంద్రాలలో ఉంచామని తెలియజేశారు.రైతులు తప్పనిసరిగా మొలక శాతం చూసుకుంటూ వరి విత్తనాలను నానబెట్టాలని అన్నారు. అనంతరం రాయితీ మీద అందించే వరి విత్తనాలను రైతులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో కొత్తపల్లి సర్పంచ్ చిమ్మిలి శ్రీహరి నాయుడు, రైతు సేవా కేంద్ర సహాయకురాలు సుభాషిని, రైతులు పాల్గొన్నారు.

# వరిలో ఆకు చుట్టు పురుగు నివారణ

**దొనకొండ అక్టోబర్ 22 పెన్ పవర్**
మండలం లో వరి సాగు చేస్తున్న రైతు సోదరులు ఆకు చుట్టు పురుగు నివారించాలని మం గాడల వ్యవసాయాధికారి ఎన్. లక్ష్మి నారాయణ తెలియజేస్తున్నారు. ఈ సంవత్సరం సాగర్ కాల్వ కి నీరు వదిలినందువల్ల మన మండలం లో 600 ఎకరాల్లో వరి పంట సాగయ్యింది.ఈ రోజు చందవరం మరియు పోలేపల్లి రైతు సేవా కేంద్రాల పరిధిలోపొలం పిలుస్తోంది కార్యక్రమం లో భాగంగా రైతులతో తో కలిసి వరి పొలాలను సందర్శించి పలు సలహాలు సూచనలు అందజేశారు. ప్రస్తుతం వరి పైరిలో ఆకు చుట్టు పురుగు ఆశించిందని, ఈ పురుగు ఆకు రెండు చివర్లను కలిపి గూడు కట్టుకొని లోపల ఉంటూ పత్ర హరితాన్ని గీకి తినడం వల్ల ఆకులు తెల్లగా మారుతాయి. రైతులు దీనినే మజ్జిగ తెగులు/ తెల్ల తెగులు అని కూడా పిలుస్తున్నారన్నారు.దీనిని నివారించకపోయి నట్లయితే పంటల దిగుబడి మీద తీవ్ర ప్రభావం చూపిస్తుంది. పురుగు సోకిన పొలాల్లో క్లోరోపైరిఫాస్ లీటర్ నీటికి 2 ఎం ఎల్ లేదా క్లోరా నట్రా నిలిప్రోల్ 0.3 ఎం ఎల్ లేదా కార్టాప్ హైడ్రోక్లోరైడ్ 2 గ్రాములు లేదా ఎసిఫేట్ 1.5గ్రాములు చొప్పున 5 మిల్లీలీటర్ల వేపనూనె తో కలిపి పిచికారి చేసుకోవాలన్నారు. అక్కడక్కడ ఆకు కొసలు ఎరుపు లోకి మారి






ఎండిపోతున్నాయి. దీనిని నివారించడానికి ఎకరాకు 25 కేజీల పొటాష్ ఎరువును వాడాలి. రైతులు ఎక్కువ మోతాదులో నత్రజని ఎరువుని వాడటం వల్ల పురుగుల ప్రభావం అధికంగా వచ్చేదానికి అవకాశం ఉందన్నారు.. కావున నత్ర జని ఎరువుల వాడకాన్ని తగ్గించి సూచించిన మోతాదులోనే పోటాష్ తో కలిపి వాడాలి. ప్రస్తుతం వర్షపు జల్లులతో తేమ వాతావరణంనెల్కొన్నందువల్ల ఆకుమచ్చ తెగుళ్లు వచ్చేదానికి అవకాశం ఉందని,ముందు జాగ్రత్తగా కార్బెన్డిజిమ్ మరియు మాంకోజెబ్ రెండు మందులు కలిసి వుండే మందుని నీటికి 2 గ్రాములు చొప్పున చల్లుకోవాలన్నారు. గత వారం పది రోజులుగా కురుస్తున్న వర్షాలకి ప్రత్తి పంటలో కాయ కుళ్ళు తెగులు వచ్చిందని నివారణకి కాపర్ ఆక్సి క్లోరైడ్ 3 గ్రాములు 0.5 గ్రా. ప్లాంటేమైసిన్ తో కలిపి పిచికారీ చేసినట్టయితే తగ్గుతుందని చెప్పారు. మిరప లో నీళ్లు తీసిన వెంటనే 2 కేజీ ల పోటాషయమ్ నైట్రేట్ ని లేక 19.19.19 లని పిచికారి చేసుకున్నట్టితే మంచి ఫలితముంటుందని తెలిపారు. రెండు గ్రామాల రైతులు రైతు సేవా కేంద్రాల వ్యవసాయ సహాయకులు సురేంద్ర, ఆంజనేయులు పాల్గొన్నారు.

## సభ్యత్వ నమోదు కార్యక్రమంలో చురుకుగా పనిచేసి గిద్దలూరు అసెంబ్లీ అత్యధిక సభ్యత్వాలు నమోదుకు కృషి చేయాలి

### జిల్లాలో ప్రధమ స్థానంలో నిలపాలి -బీజేపీ సభ్యత్వ నమోదు సమీక్ష సమావేశం




**గిద్దలూరు పెన్ పవర్ ఆక్టోబర్22**
జాతీయ అధ్యక్షులు జె పి నడ్డ ఆదేశాల మేరకు భారతీయ జనతా పార్టీ గిద్దలూరు పట్టణ బీజేపీ కార్యాలయం లో మంగళవారం పట్టణ అధ్యక్షులు అపి సెట్టి ఉదయ్ శంకర్ ఆధ్వర్యం లో జిల్లా ఉపాధ్యక్షులు భవ నాసి వెంకట రామాంజనేయులు ముఖ్య అతిథిగా పాల్గొని బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమం త్వరలో ముగియనందున బీజేపీ నాయకులు సమీక్ష సమావేశం నిర్వహించారు ఈసందర్బంగా అప్పిశెట్టి మాట్లాడుతూ సభ్యత్వ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు చురుగ్గా పాల్గొని సభ్యత్వ నమోదు చేయాలని కోరారు ' సభ్యత్వ నమోదులో గిద్దలూరు అసెంబ్లీ నియోజకవర్గంలో అత్యధిక సభ్యత్వాలు నమోదుకు కృషి చేసి జిల్లాలోనే గిద్దలూరు సభ్యత్వ నమోదులో ప్రధమ స్థానంలో ఉండేవిధంగా పనిచేయాలని కోరారు కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించాలని తెలిపారు.కేంద్ర సంక్షేమపథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీ పట్ల ఆకర్షితులచేయాలని ఇవరించారు '.ప్రతి బీజేపీ నాయకుడు జాతీయ పార్టీ నిర్దేశించిన ప్రకారం క్రియాశీలక సభ్యత్వం పొందడానికి 50 సభ్యత్వాలు చేయాలని ఆ విధంగా పనిచేయాలని కోరారు ఈ కార్య క్రమం లో జిల్లా అధికార ప్రతినిధి డాక్టర్ జె వి నారాయణ,సీనియర్ నాయకులు మారుతి ప్రసాద్,యువ నాయకులు కె కృష్ణ,అసెంబ్లీ ఏస్ సి మోర్చ ఇంఛార్జి బండారి జయ ప్రసాద్,రమణ,సురేష్,రమేష్ పాల్గొన్నారు.

## బాల్య వివాహాలపై సుప్రీంకోర్టు చారిత్రాత్మక తీర్పు

### సిఫార్డ్ సంస్థ డైరెక్టర్ రవి ప్రదీప్

**పెన్ పవర్ స్టాప్ రిపోర్టర్ అక్టోబర్ 22:**
బాల్య వివాహాల పై సుప్రీంకోర్టు చారిత్రాత్మక తీర్పు ఇవ్వడం పై సిఫార్డ్ సంస్థ డైరెక్టర్ రవి ప్రదీప్ హర్షం వ్యక్తం చేశారు. దేశంలో బాల్యవివాహాల పరిస్థితి; భయంకరంగా ఉందని లెటర్ అండ్ స్పిరిట్ లో బాల్య వివాహ చట్టాన్ని అమలు చేయడం లేదని పేర్కొన్నారు. స్వచ్ఛంద సేవా సంస్థ దాఖలు చేసిన పిటిషన్ ను సుప్రీంకోర్టు ధర్మాసనం విచారణ చేపట్టిందన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాల్య వివాహ రహిత భారతదేశం క్యాంపెయిన్ సభ్యులుగా ఉన్న ఎన్జీవో సేవా కార్యకర్త నిర్మల్ గోరానా దాఖలు చేసిన పిటిషన్ సుప్రీంకోర్టు పూర్తి స్థాయి విచారణ చేసి బాల్య వివాహం పిల్లల హక్కులను దోచు కుంటుందన్నారు. బాల్య వివాహాలు జీవిత భాగస్వామిని ఎంపిక చేసుకునే మైనర్ల స్వేచ్ఛ, సంకల్పాన్ని ఉల్లంఘించడమేనని సుప్రీంకోర్టు పేర్కొనబడిన్నారు.బాల్య వివాహాలను అరికట్టడానికి బాల్య వివాహ చట్టం కఠినంగా అమలు చేయడం కోసం సుప్రీంకోర్టు మార్గదర్శకాలను జారీ చేసిందని తెలిపారు. బాల్య వివాహ నిషేధ చట్టం 2006 అమలు కోసం ప్రతి జిల్లాకు బాల్య వివాహ నిషేధ అధికారులను నియమించాలని,నివారణ,రక్షణ, ప్రాసిక్యూషన్ వ్యూహం,సమాజ ఆధారిత విధానాన్ని అవలంబించాలని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి; జస్టిస్ చంద్ర చూడ్,న్యాయమూర్తులు పార్థివాల,మనోజ్ మిశ్రాల తో కూడిన ధర్మాసనం పేర్కొందన్నారు. బాల్యవివాహాలు ప్రభలంగా ఉన్న ప్రాంతాలలో తప్పనిసరిగా పాఠ్యాంశాలలో దాన్ని నివారణకు సంబంధించిన సమాచారాన్ని చేర్చాలని ఈ తీర్పులో పేర్కొనబడినది. 2030 నాటికి భారతదేశాన్ని బాల్య వివాహ రహిత దేశంగా మార్చటానికి వీలైనంత త్వరగా మార్గదర్శకత్వం అనుసరించాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసిందన్నారు. సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తూ సర్వోన్నత న్యాయస్థానానికి సొసైటీ ఫర్ ఇంటిగ్రేటెడ్ రూరల్ డెవలప్మెంట్; బాపట్ల, డైరెక్టర్ కొమరాబత్తిన రవి ప్రదీప్,డిస్ట్రిక్ట్ కో ఆర్డినేటర్ బడుగు కిషోర్



కృతజ్ఞతలు తెలిపారు.బాల్య వివాహాల పై పనిచేస్తున్న మనందరికీ ఇది చాలా ముఖ్యమైన తీర్పు అని,2030 నాటికి బాల్య వివాహాలను అంతం చేయడానికి మనందరం కలిసికట్టుగా కృషి చేయాలని,భారతదేశంలో బాల్య వివాహాలను అంతమొందించడానికి కృషిలో భాగంగా సిఫార్డ్ స్వచ్ఛంద సేవా సంస్థ కీలక భాగస్వామిగా ఉందని వెల్లడించారు. సుప్రీంకోర్టు జారీ చేసిన మార్గదర్శకాలను వెంటనే అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. 2030 నాటికి భారతదేశం బాల్య వివాహ రహిత దేశంగా మార్చడంలో ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలియజేశారు.

## అన్ని గ్రామ పంచాయతీలలో పారిశుధ్ధ్య కార్యక్రమాలు నిర్వహించాలి




**బేస్తవారిపేట,పెన్ పవర్ అక్టోబర్ 22**
ప్రకాశం జిల్లా కలెక్టర్ గారి ఆదేశాల మేరకు ఈరోజు ఉదయం మండల పరిషత్ సమావేశపు హాలులో "సీజనల్ వ్యాధులు-ముందస్తు జాగ్రత్తలు" గురించి ప్రత్యేక సమావేశం బేస్తవారిపేట ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించడమైనది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రంగనాయకులు సీజనల్ వ్యాధులు రాకుండా తీసుకోవాల్సిన ముందు జాగ్రత్త చర్యల గురించి చర్చించడం జరిగినది...అన్ని గ్రామ పంచాయతీలో శానిటేషన్ చేయించాలని, ఓవర్ హెడ్ ట్యాంకులు ఎప్పటికప్పుడు క్లీన్ చేయించాలని, క్లోరినేషన్ చేయించాలని పంచాయతీ కార్యదర్శులను ఆదేశించడం అయినది.హాస్టల్స్ , అంగన్వాడి సెంటర్స్ ,స్కూల్స్ పరిశుభ్రంగా ఉంచాలని తెలియజేయడమైనది...సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని తెలియజేయడమైనది.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రంగనాయకులు, మెడికల్ ఆఫీసర్స్ మహబూబ్ వలి,వికాస్,ఎంఈఓలు కాశయ్య,రమణారెడ్డి , సీడీపీఓ నీలోఫర్ గారు, ఆర్డబ్ల్యూస్ ఎ ఇ నాయక్, ఈ ఓ ర్ డి రమేష్ మండలంలోని అందరూ కార్యదర్శులు పాల్గొన్నారు,

## దర్శి ఎక్సైజ్ స్టేషన్ పరిధి లోని మద్యం షాపు లలో ఏంఆర్ పి ధరలకే మద్యం అమ్మకాలు జరగాలి

### ఎక్సైజ్ సీఐ కె శ్రీనివాసరావు

**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్ ఒంగోలు అక్టోబర్ 22**
దర్శి ఎక్సైజ్ స్టేషన్ పరిధి లో మరియు దర్శి నగర పంచాయతీ లో 5 మద్యం షాపు లు, దర్శి రూరల్ మండల లో 4 , కురిచేడు మండల లో 3, దొనకొండ మండలం లో 3, ముండ్లమూరు మండలం లో 4, మరియు తాళ్ళూరు మండలం లో 4 మద్యం షాపు లు ఏర్పాటు చేయడం జరిగింది. 5 మండలాల లోని అన్ని మద్యం షాపు ల వద్ద ప్రభుత్వ నిబంధన మేరకు ఎమ్మార్పీ ధరలకే మద్యం అమ్మబడును" అని ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం జరిగింది. అలాగే ఎమ్మార్పీ రేట్ల కే మద్యం అమ్మకాలు జరిగే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ఉదయం 10 గంట నుండి రాత్రి 10 గంటల వరకు మద్యం షాపు లు తెరచి అమ్మకాలు సాగించాలని, ప్రభుత్వ నియమ నిబంధనలు పాటించని మద్యం షాపు ల పై కేసులు నమోదు చేసి చర్యలు తీసుకోవడం జరుగుతుందని దర్శి ఎక్సైజ్ సీఐ కె శ్రీనివాసరావు తెలిపారు.

# దళిత గిరిజన సంక్షేమ సారథి ఎస్.ఆర్.శంకరన్

**పెన్ పవర్ స్టాప్ రిపోర్టర్ బాపట్ల అక్టోబర్ 22**
దళిత గిరిజన సంక్షేమ సారథి, నిరుపేదల ఐఏఎస్, బడుగుల సంక్షేమ సారథి ఎస్.ఆర్.శంకరన్ అని ఆంధ్రప్రదేశ్ దళిత మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నూక తోటి బాబురావు పేర్కొన్నారు.ఎస్.ఆర్.శంకరన్ 90 వ జయంతి సందర్భంగా; మంగళవారం; బాపట్ల కలెక్టరేట్ వద్ద ఉన్న శంకరన్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించిన సందర్భంలో శంకరన్ దళిత, ఆదివాసీల సంక్షేమం, అభ్యున్నతి, అభివృద్ధికి బాటలు వేసే అనేక కీలకమైన నిర్ణయాలు తీసుకున్నారన్నారు. 120కి పైగా జీవోలు జారీ చేసిన ఘనత ఆయనకి దక్కుతుందన్నారు. వాటిలో 100 కి పైగా ఉత్తర్వులు ఆయన సంతకం తోనే ఉంటాయని హరిజన సంక్షేమ మంత్రిత్వ శాఖను సాంఘిక సంక్షేమ శాఖగా మార్చారన్నారు. విద్యార్థులు చదువుతో పాటు ఆటలు, సాంస్కృతిక అంశాలలో రాణించడానికి తగిన విధానాలను రూపొందించారని తెలిపారు. 1976లో వచ్చిన వెట్టిచాకిరీ నిషేధ చట్టం అయన కృషి ఫలితమే త్రిపుర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా పని చేసినప్పుడు అక్కడ కేంద్ర పారా మిలటరీ దళాల అరాచకాలకు అడ్డుకట్ట వేసేందుకు తన శక్తి మేరకు ప్రయత్నం చేశారన్నారు.భారత ప్రభుత్వం శంకరన్ సేవలను గుర్తించి 2005లో పద్మభూషణ్ అవార్డును ప్రకటించగా సున్నితంగా తిరస్కరించి తన నిరాడంబరతను చాటుకున్నారు. ఖమ్మం ఆదిలాబాద్ జిల్లాల్లో పని చేస్తున్నప్పుడు ఆయనను బదిలీ చేయగా దానికి నిరసనగా ప్రజలు ఆందోళనకు దిగడం, వారికి



ఆయనపై ఉన్న అచంచల విశ్వాసానికి, నమ్మకానికి నిదర్శనం అన్నారు. ఏ రోజూ ఆయన తన స్వంత పనులకు ప్రభుత్వ వాహనాన్ని వాడు కోలేదని దానికి ఆయన వ్యతిరేకమని అంత సాధారణమైన జీవితాన్ని అయన గడిపేవారన్నారు. పని చేసిన ప్రతి చోట ప్రజలు ఆయనను ఐఏఎస్ గాంధీ అని పిలిచేవారు. పదవీ విరమణ అనంతరం తనకు వచ్చిన పెన్షన్ కూడా పేద ఎస్సి, ఎస్టీ విద్యార్థుల చదువుల కోసం ఖర్చు పెట్టేవారు. పదవీ విరమణ అనంతరం, ప్రభుత్వానికి నక్సలైట్లకు మధ్య జరిగిన పోరులో ప్రాణాలు కోల్పోతున్న ప్రజల కోసం మానవతా దృక్పథంతో మేధావులతో కూడిన పౌర స్పందన వేదికను ఏర్పాటు చేశారన్నారు. ప్రభుత్వానికి, నక్సలైట్లకు మధ్య చర్చలు జరగడంతో ముఖ్యమైన భూమిక పోషించారు. 2004లో ప్రభుత్వంతో మాట్లాడి నక్సలైట్ల ను శాంతి చర్చలకు ఆహ్వానింప చేయడంలో అనుసంధాన కర్తగా వ్యవహరించారన్నారు.దేశ చరిత్రలోనే దీనిని ఒక అరుదైన సంఘటనగా అభివర్ణించ వచ్చును అన్నారు. దళిత మానవహక్కుల కార్యకర్త బెజవాడ విల్సన్తో కలిసి సఫాయి కర్మచారి అందోళన్ అనే సంస్థను స్థాపించి పాకీ పనివారి విముక్తి కోసం దేశవ్యాప్త ఉద్యమాన్ని నిర్వహించి ప్రభుత్వం వారి సంక్షేమం మీద దృష్టి సారించేలాచేశారు. 1985లో కారంచేడు ఘటన అనంతరం బాధితులకు పునరావాసం కల్పించడంలో ఆయన చురుకైన పాత్ర పోషించారని ఆ సమయంలో ఆనాటి ప్రభుత్వానికి తన భిన్న అభిప్రాయాలు ను ఆయన స్పష్టంగా తెలిపారన్నారు. ఐఏఎస్ అధికారి గా, మహోన్నత మానవ తావాదిగా చరిత్రలో నిలచిన శంకరన్ జీవితం నేటి తరం అధికారులకు, సామాజిక ఆర్థిక న్యాయం కోసం కట్టుబడి ఉన్నవారందరికీ స్ఫూర్తిదాయకం అన్నారు. ప్రజా సంక్షేమానికే పూర్తికాలం అంకితమైన ఆయన 2010 అక్టోబర్ 7 న హైదరాబాద్ లో తుదిశ్వాస విడిచారు అని అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేసిన గొప్ప వ్యక్తి అన్నారు. ఈ కార్యక్రమంలో బహుజన కెరటాలు వ్యవస్థాపకుడు పల్నాటి శ్రీరాములు,పొందుగుల ప్రసాద్, ఇమ్మానియేలు తదితరులు పాల్గొన్నారు.

# ఆటల పోటీలలో ఏ.కే.యూ ప్రతిభను జాతీయ స్థాయిలో ఇనుమడింప జేయాలి

- క్రీడాకారులకు పిలుపు నిచ్చిన ఏ.కే.యూ.రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బి. హరిబాబు

- క్రీడాస్ఫూర్తిని ప్రతిబింబింప జేసిన ఏ.కే.యూ ఐ.సి.టి. ముగింపు పోటీలు









**బ్యూరో పెన్ పవర్, ప్రకాశం అక్టోబర్ 22**

వివిధ క్రీడాంశాలలో అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులకు పుట్టినిల్లు అయిన ఉమ్మడి ప్రకాశం జిల్లాలో నూతనంగా ఏర్పడిన ఆంధ్ర కేసరి యూనివర్శిటీ తరుపున ఈ నెల 26 వ తేదీ నుంచి చెన్నై లోని ఎస్.ఆర్.ఎం.యూనివర్శిటీ నందు జరుగనున్న ఇంటర్ యూనివర్శిటీ టోర్నమెంట్ పోటీలలో పాల్గొనే క్రీడాకారులు తమ ఆటల పోటీలలో క్రీడాస్ఫూర్తిని ప్రదర్శించి అత్యుత్తమ ప్రతిభా పాటవాలను కనబరచి ఆంధ్ర కేసరి యూనివర్శిటీకి జాతీయ స్థాయిలో మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకొని రావాలని ఆంధ్ర కేసరి యూనివర్శిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బి.హరిబాబు అన్నారు. ఉమ్మడి ప్రకాశం జిల్లా లోని వేటపాలెం లో గల బండ్ల బాపయ్య హిందూ డిగ్రీ కళాశాల ఇండోర్ స్టేడియం నందు రెండు రోజుల పాటు జరిగిన షటిల్ బ్యాడ్మింటన్ సింగిల్స్, డబుల్స్ (మెన్) పోటీల ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ హరిబాబు మాట్లాడుతూ ఏ.కే.యూ. స్పోర్ట్స్ బోర్డు ద్వారా 28 క్రీడలకు సంబంధించి యూనివర్శిటీ పూర్తి స్థాయిలో అనుమతి ఇవ్వడం జరిగిందని, ఈ 28 క్రీడాంశాలలో అభిరుచి,ఆసక్తి కలిగిన విద్యార్థులను అత్యుత్తమ ప్రతిభా పాటవాలు కలిగిన విద్యార్థులుగా తీర్చి దిద్దడానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని చెప్పారు. అంతేకాకుండా యూనివర్శిటీ తరుపున జాతీయ స్థాయిలో పాల్గొని అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారునికి వ్యక్తిగతంగా 20 వేల రూపాయలు, టీము ద్వారా పాల్గొని అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారుల్లో ఒక్కొక్కరికి 5000 రూపాయల చొప్పున పారితోషికం ఇస్తామని చెప్పారు.ఆటల్లో, ఆటల పోటీలలో బిజీ బిజీగా ఉండటం వల్ల చదువుల్లో వ్యక్తిగత ప్రతిభను కనపరచ లేక ఫలితాల పరంగా వెనుక బడిన క్రీడాకారులకు పబ్లిక్ పరీక్షల్లో 25 శాతం మేరకు బోనస్ మార్కులను ఇవ్వడం జరుగు తుందని ప్రొఫెసర్ హరిబాబు అన్నారు. ఆంధ్ర కేసరి యూనివర్శిటీ తరుపున తొలిసారిగా వేటపాలెం లో నిర్వహించిన ఇంటర్ కాలేజియేట్ టోర్నమెంట్ ను దిగ్విజయంగా పూర్తి చేసిన బండ్ల బాపయ్య హిందూ డిగ్రీ కళాశాల వైస్ ప్రెసిడెంట్ ఏకాంబరేశ్వర రావు, సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ వాసుదేవ రావు, కళాశాల ప్రిన్సిపాల్ జి.ఆది లక్ష్మి, ఆర్గనైజింగ్ సెక్రటరీ హేమ సుందర్ రావు లతో బాటు ఏ.కే.యూ ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగం డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ దేవీ వర ప్రసాద్, సెలక్షన్ కమిటీ సభ్యులు, ఉలవపాడు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఫిజికల్ డైరెక్టర్ గంటా సాయి సురేష్ తదితరులకు ఆయన హృదయ పూర్వక అభినందనలు తెలిపారు. అంతకు ముందు రిజిస్ట్రార్ ప్రొఫెసర్ హరిబాబుకు ఫైనల్ లో పాల్గొన్న సి.ఎస్.పురం కు చెందిన బెల్లంకొండ డిగ్రీ కళాశాల క్రీడాకారులను, ఒంగోలుకు చెందిన ఇందిరా ప్రియదర్శిని లా కళాశాల క్రీడాకారులను ఫిజికల్ డైరెక్టర్ గంటా సాయి సురేష్ పరిచయం చేసి, ఫైనల్ పోటీలను లాంఛనంగా ప్రారంభించారు. ఈ పోటీలలో ఇందిరా ప్రియదర్శిని లా కళాశాల క్రీడాకారుడు బి అరుణ్ మొదటి స్థానం సాధించగా, బెల్లంకొండ డిగ్రీ కళాశాలకు చెందిన బి.మధుబాబు ద్వితీయ స్థానంలో నిలిచారు.నేటి కాలంలో విద్యార్థినీ విద్యార్థులకు చదువు తోబాటు క్రీడలు కూడా ఎంతో అవసరమని ఆంధ్ర కేసరి యూనివర్శిటీ కళాశాల ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగం డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ ఐ.దేవీ వర ప్రసాద్ అన్నారు. క్రీడలు ప్రతి ఒక్కరి లోనూ మానసిక ఉల్లాసాన్ని, ఉత్సాహాన్ని కలిగిస్తాయని పేర్కొన్నారు. క్రీడలు శారీరక ఆరోగ్యం విషయంలో ఎంతగానో ఉపయోగ పడతాయని, దేహ దారుఢ్యమును కూడా పెంపొందిస్తాయని ఆటల పోటీలలో ద్వారా ఐకమత్యం, క్రీడా స్ఫూర్తిని ప్రతి ఒక్కరి లోనూ ఎంతగానో పెంపొందిస్తాయని , ఆటల పోటీలలో గెలుపోటములు సహజమని ఈ సందర్భంగా పలువురు వక్తలు తమ ప్రసంగాలలో తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రిజిస్ట్రార్ ప్రొఫెసర్ హరిబాబును బండ్ల బాపయ్య హిందూ డిగ్రీ కళాశాల యాజమాన్యం ఘనంగా సన్మానించడం జరిగింది.ఎంతో ఉల్లాసంగా, ఉత్సాహంగా జరిగిన ముగింపోత్సవ కార్యక్రమంలో బి.బి.హెచ్ విద్యా సంస్థల ఉపాధ్యక్షులు కే.ఏకాంబరేశ్వర బాబు, సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ సి.హెచ్.వాసు దేవ రావు, ఆంధ్ర కేసరి యూనివర్శిటీ ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగం డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ దేవీ వర ప్రసాద్, ఉలవపాడు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఫిజికల్ డైరెక్టర్ గంటా సాయి సురేష్, చీరాల లోని యార్లగడ్డ అన్న పూర్ణమ్మ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ఫిజికల్ డైరెక్టర్ జి.పి.నీలా కుమారి, బి.బి.హెచ్.డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఆదిలక్ష్మి, కార్యక్రమ నిర్వాహణ కార్యదర్శి ఎం. హేమ సుందర్ రావు, స్థానిక ఇండోర్ స్టేడియం నిర్వాహక కమిటీ సభ్యులు కబీర్ లతో బాటు పలు కళాశాలల విద్యార్థులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

సమావేశం అనంతరం రెండు రోజుల పాటు జరిగిన క్రీడల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన 6 మంది క్రీడాకారులను ఆంధ్ర కేసరి యూనివర్శిటీ తరుపున ఈ నెల 26వ తేదీన చెన్నై లోని ఎస్.ఆర్.ఎం యూనివర్శిటీలో జరిగే ఇంటర్ యూనివర్శిటీ టోర్నమెంట్ పోటీలలో పాల్గొనేందుకు వెళ్లనున్న ఆంధ్ర కేసరి యూనివర్శిటీ జట్టును ప్రభుత్వ నిబంధనల ప్రకారం సెలక్షన్ కమిటీ సభ్యులు జి.సాయి సురేష్, ఏ.కే.యూ. ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగం డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ దేవీ వర ప్రసాద్ తదితరులు సూచించిన ప్రతిభా వంతులైన క్రీడాకారులను ఏ.కే.యూ. రిజిస్ట్రార్ ప్రొఫెసర్ హరిబాబు క్రీడాకారుల హర్షధ్వానాల మధ్య సభావేదిక పైన నేరుగా ప్రకటించారు. ఈ జట్టులో బి.అరుణ్ (ఇందిరా ప్రియదర్శిని లా కళాశాల, ఒంగోలు), బి.మధు బాబు (బెల్లంకొండ డిగ్రీ కళాశాల, సి.ఎస్.పురం), ఎస్.సాయి తేజ ( ఆంధ్ర కేసరి యూనివర్శిటీ కళాశాల, ఒంగోలు), ఎం.సురేష్ అఖిల్(దగ్గుబాటి చెంచు రామానాయుడు మెమోరియల్ డిగ్రీ కళాశాల, ఇంకొల్లు), సి.హెచ్.సంతోష్ కుమార్ ( బండ్ల బాపయ్య హిందూ డిగ్రీ కళాశాల, వేటపాలెం), బి.తనుష్ (బండ్ల బాపయ్య హిందూ డిగ్రీ కళాశాల, వేటపాలెం) తదితరులు చోటు సంపాదించు కున్నారు. మొత్తం మీద ఆంధ్ర కేసరి యూనివర్శిటీ తరుపున తొలిసారిగా వేటపాలెంలో నిర్వహించిన ఇంటర్ కాలేజియేట్ టోర్నమెంట్ షటిల్ బ్యాడ్మింటన్ సింగిల్స్,డబుల్స్ (మెన్) పోటీలు విజయవంతంగా ముగిశాయి.

# ఏకగ్రీవంగా అర్చక పురోహిత సంఘ ఎన్నికలు



**కందుకూరు పెన్ పవర్, అక్టోబర్ 22**

కందుకూరు అర్చక పురోహిత సంఘ అధ్యక్ష ఎన్నిక మంచి రాజు మురళి, ఇప్పగుంట వెంకట నాగరాజు అధ్యక్షతన నిర్వహించారు. ప్రెసిడెంట్ గా వాకాని శేషాచార్యులు, వైస్ ప్రెసిడెంట్ సోలా రాజశేఖర్ (రాజా), సెక్రటరీ గణపతిరాజు నాగరాజు, జనరల్ సెక్రటరీగా వాకాని హేమంత్ కుమార్, ట్రెజరర్ పిన్నంరాజు వేణు గోపాల్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. పై కార్యక్రమానికి అర్చక, పురోహిత బ్రాహ్మణలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రభుత్వ వసతి గృహాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి ఎన్ నిఖిల్ రెడ్డి....





**సింగరాయకొండ పెన్ పవర్ అక్టోబర్ 22**

మండల లీగల్ సర్వీస్ అథారిటీ కందుకూరు కోర్టు వారి ఆధ్వర్యంలో ఈరోజు సింగరాయకొండ పరిధిలో ఉన్న వెనుకబడిన తరగతుల వసతి గృహాలను గౌరవ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి ఎన్ నిఖిల్ రెడ్డి గారు ఆకస్మికంగా తనిఖీ చేశారు. సింగరాయకొండ పరిధిలో ఉన్న వెనుకబడిన తరగతుల కళాశాల బాలికలు, బాలలు మరియు బి.సి.బాయ్స్ వసతి గృహాలను తనిఖీ చేసే క్రమంలో సిబ్బంది విద్యార్థులకు కల్పిస్తున్న వసతులను,రికార్డులను, వైద్య పరమైన పర్యవేక్షణ, విద్యార్థులకు కేటాయించిన ఆహార పట్టిక అమలు వంటి పలు అంశాలను నిశితంగా పరిశీలించి హాస్టల్ సిబ్బంది మరియు విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.అనంతరం పిల్లలకు వండిన ఆహారం తానే స్వయంగా తిని పరీక్షించారు. ప్రధానంగా బీసీ బాలికల వసతి గృహ పరిసర ప్రాంతాల్లో రాత్రి వేళలో చీకటమయంగా ఉండటం గమనించి సిబ్బందికి తగు సూచనలు చేశారు. కార్యక్రమంలో సింగరాయకొండ సబ్ ఇన్స్పెక్టర్ మహేంద్ర,ఏఎస్ఐ మహబూబ్ భాషా, న్యాయ సేవా సహాయకులు పంతగాని వెంకటేశ్వర్లు మరియు కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

# వేటపాలెం గ్రంథాలయాన్ని సందర్శించిన మాజీ ఎన్నికల కమిషనర్ నిమ్మగడ్డ

**వేటపాలెం, అక్టోబర్ 22,పెన్ పవర్**

వేటపాలెంలోని ప్రము ఖ గ్రంథాలయం సారస్వత నికే తనంను, మాజీ ఎన్నికల కమి షనర్, అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా డైరెక్టర్ జనరల్ డాక్టర్ నిమ్మగడ్డ రమే ష్ కుమార్ సందర్శించారు. గ్రంథాలయంలోని వివిధ పుస్త కాలను, వివిధ పత్రికలను నిశితముగా పరిశీలించారు. ఈ సందర్భంగా జాతిపిత మహాత్మా గాంధీ గ్రంథాలయం నందు వదిలి వెళ్లిన, వారి చేతి కర్రను స్పృశించి, ఎంతో సంతో షాన్ని వ్యక్త పరిచారు. లైబ్రరీ లో పుస్తకాల భద్రత గురించి అడిగి తెలుసుకున్నారు. సెక్రట రీ పల్లపోతు వెంకట్, లైబ్రేరియ న్ వల్లి గ్రంథాలయ చరిత్రను, విశిష్టతను వివరించారు. వారు సందర్శకుల పుస్తకంలో రాస్తూ, స్వాతంత్ర్య ఉద్యమాన్ని కళ్ళ కు కట్టినట్టు చూపుతున్నది ఈ గ్రంథాలయం.అదేవిధంగా మ హాత్మా గాంధీ లాంటి మహాను భావులు యొక్క రాత, వారు ఇచ్చిన చేతి కర్ర భద్రపరుచుట లో, గ్రంథాలయ నిర్వాహకులు చూపిన శ్రద్ధ చాలా గొప్ప విశేష మని, గ్రంథాలయ కమిటీని ప్రత్యేకంగా అభినందిస్తున్నాను అని, తన జీవితంలో ఈ గ్రంథా లయసందర్శన మరువలేని ఘ ట్టం అని వ్రాశారు.మొట్ట మొద టి సారిగా వేటపాలెం విచ్చేసిన సందర్భంగా, పట్టభద్రుల సం ఘం అధ్యక్షులు ప్రత్తి వెంకట సుబ్బారావు ఆధ్వర్యంలో, సం ఘం వారు రమేష్ ని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పట్టభద్రుల సంఘ అధ్యక్షులు ప్రత్తి వెంకట సుబ్బారావు, కా ర్యదర్శి సుంకర ప్రసాదు, సహా య కార్యదర్శి నాగాం జనేయు లు, రామసు బ్బారావు, నున్నా శివప్రసాద రావు, కాక రపర్తి చంద్రమోహన్, రావి మస్తాన్ రెడ్డి, రామకృష్ణ, మురళీ కృష్ణ, నాసిక వీరభద్రయ్య, కర్ణ శ్రీని వాసరావు, పోతురాజు, ఉమా రెడ్డి రామారావు తదితరులు పాల్గొన్నారు.





# నకిలీ కేటుగాళ్లపై మరింత నిఘా

**హ్యూమన్ రైట్స్ పేరుతో ఫేక్ వెబ్‌సైట్లు, ఫేక్ ఐడిలు**

**హ్యూమన్ రైట్స్ పేరుతో మోసాలకు పాల్పడితే చర్యలు తప్పవు**

**సైబర్ నేరాల పట్ల ప్రజలు జర జాగ్రత్త**

**ప్రకాశం జిల్లా ఎస్పీ ఏ.ఆర్ దామోదర్**




**ఒంగోలు పెన్ పవర్ అక్టోబర్ 22**

నేషనల్/స్టేట్ హ్యూమన్ రైట్స్ కమీషన్ యొక్క అసోసియేషన్, అనుబంధ సంస్థల అధికారులమని కాల్స్ చేసే వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ప్రజలు సైబర్ నేరాలకు గురికాకుండా ఉండొచ్చని జిల్లా ఎస్పీ తెలియచేసారు.కొందరు కేటుగాళ్లు హ్యూమన్ రైట్స్ పేరుతో ఫేక్ వెబ్‌సైట్లు,ఫేక్ ఐడి కార్డ్ లు,సోషల్ మీడియా గ్రూపులు సృష్టించి ఇక్కడ మన పర్సనల్ ఇన్ఫర్మేషన్, బ్యాంకు ఖాతా వివరాలు సేకరించి,ఆ సంస్థల అధికారులమని ఫోన్ చేసి ఏదైనా సేవల కోసం లేదా కేసును పరిష్కరించడానికి డబ్బులు చెల్లించాలని డిమాండ్ చేయటం లేదా మీరు ఫలానా తప్పు చేశారని బెదిరించడం,మీ మీద కేసు నమోదు అయిందని వాయిస్/వీడియో కాల్ చేసి ముందుగానే సేకరించిన మీ వివరాలన్నీ చెప్పి భయపెడతారని,ఈ కేసు నుండి బయటపడాలంటే కొంత అమౌంట్ ట్రాన్స్ఫర్ చేయాలని మీకు ఆర్థిక నష్టాన్ని కల్గిస్తారని తెలిపారు.హ్యూమన్ రైట్స్ సంభందించి అసోసియేషన్ కానీ,అనుబంధ సంస్థలు కానీ ఉండవని,ప్రజలు అలాంటి మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, డబ్బులు ట్రాన్స్ఫర్ చేయమన్నా లేక బ్యాంకు అకౌంట్ డీటెయిల్స్, ఓటిపి ఇతర పర్సనల్ వివరాలు అడిగితే ఇవ్వొద్దని జిల్లా ఎస్పీ సూచించారు. ఏదైనా సమాచారాన్ని నమ్మే ముందు,అది నిజమేనా కాదా నిర్ధారించుకోవాలని, అధికారిక వెబ్‌సైట్లు,విశ్వసనీయ మీడియాను మాత్రమే రిఫరెన్స్ చేయాలని, తెలియని వ్యక్తులకు,వెబ్‌సైట్లకు మీ పర్సనల్ ఇన్ఫర్మేషన్ ఇవ్వరాదని,మీ అన్ని అకౌంట్లకు విభిన్నమైన, స్ట్రాంగ్ పాస్‌వర్డ్స్ ఉపయోగించాలని, అనుమానితమైన ఏదైనా విషయం గమనిస్తే వెంటనే పోలీసులకు లేదా సంబంధిత అధికారులకు సమాచారం అందించాలి లేదా హెల్ప్ లైన్ నెంబర్ 1930 కు కాల్ చెయ్యాలని లేదా నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్‌లో ఫిర్యాదు చేయాలని జిల్లా ఎస్పీ తెలిపారు.హ్యూమన్ రైట్స్ అనే పవిత్రమైన పదాన్ని దుర్వినియోగం చేసే మోసపూరితమైన వ్యక్తులను గుర్తించి, వారి మోసాలు, కుట్రలను అడ్డుకోవడం మనందరి బాధ్యత. అవగాహన,అప్రమత్తతతో ఉండడం ద్వారా మనం సైబర్ నేరాల నుండి మనల్ని మనం రక్షించుకోవచ్చని జిల్లా ఎస్పీ తెలిపారు.

# బోర్డు అనుమతి మీరకే పంట పండించాలి







కందుకూరు పెన్ పవర్, అక్టోబర్ 22: పొగాకు బోర్డు అనుమతి మేరకే రైతులు పంట పండించాలని వేలం నిర్వహణ అధికారి చంద్రశేఖర్ పేర్కొన్నారు. వలేటి వారిపాలెం మండలంలోని అయ్యవారిపల్లి, కందుకూరు లలో రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. నారు మళ్ళ యాజమాన్యం పొగ నాట్లు విడుపులు, అంతర్ సేద్యం, నీటి యాజమాన్యం, సమగ్ర సస్యరక్షణ,ఎరువుల యాజమాన్యం ల పై రైతులకు శిక్షణా కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో వేలం నిర్వహణ అధికారి చంద్ర శేఖర్ మాట్లాడుతూ రైతు సోదరులు పొగాకు బోర్డు అనుమతి ఇచ్చిన మేరకే పంట పండిచాలని అనది కార బ్యారన్ లు నిర్మాణం చేపట్ట వద్దని తెలిపారు. అలా చేస్తే చట్ట ప్రకారం నేరం అని తెలిపారు. నారు మళ్ళ లో సమగ్ర సస్యరక్షణ చర్యలు చేపట్టాలని దీని ద్వారా నాణ్యమైన నారు వస్తుందని అన్నారు. అంతే కాకుండా ట్రే విధానం ద్వారా నారు సాగు చేయాలని కోరారు. దీని వలన పంట ఒకేసారి వస్తుందని తెలిపారు. రైతు సోదరులు విధిగా పొటాష్ ఎరువు వాడాలని కోరారు. దీని వలన నాణ్యమైన పొగాకు పండుతుందని తెలిపారు. నారు మల్లలో విపరీతంగా మందులు వాడకూడదని చెప్పారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు బోర్డు సిబ్బంది , రైతు సోదరులు పాల్గొన్నారు.

# అయోడిన్ లోపం విద్యార్థులకు అవగాహన

**ఒంగోలు పెన్ పవర్ అక్టోబర్ 22**



జిల్లా వైద్య, ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ సురేష్ కుమార్ ఆధ్వర్యములో రాష్ట్రీయ బాల్య స్వాస్థ్య జిల్లా అధికారిణి డాక్టర్ భగీరధి యన్.సి.డి నోడల్ అధికారి ఒంగోలు రాంనగర్ నందు స్థానిక పాఠశాలలో అయోడిన్ లోప వ్యాధుల నివారణ దినోత్సవం నిర్వహించారు.ఈ సందర్భంగా అయోడిన్ లోప వ్యాధుల విద్యార్థులకు అవగా హన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ భగీరధి మాట్లాడుతూ..అయోడిన్ లోపంతో వచ్చే రుగ్మతుల గురించి ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలన్నారు.అయోడిన్ లోపం వల్ల చిన్నా రులలో ఎదుగుదల లోపించడం,బుద్ధి మాంధ్యం,పెద్దల్లో థైరాయిడ్ సమస్యలు వస్తాయని పేర్కొన్నారు.మనుషుల శారీరక పెరుగుదలకు, అభివృద్ధి,మానసిక వృద్ధి, గర్భస్థ పిండం,చిన్న పిల్లల్లో మెదడు,ఎదుగుదలకు, తెలివితేటలకు దోహదపడుతు%ళి%దని వివరించారు.గర్భవతులు తీసుకునే ఆహారంలో అయోడిన్ లేకపోతే మంద బుద్ధి,వినికిడి లోపం, మూగతనం వంటి సమస్య లతో పిల్లలు పుట్టవచ్చని చెప్పారు.కొన్ని సార్లు గర్భస్రావం కలిగే ప్రమాదం ఉంటుందన్నారు.ముఖ్యంగా గర్భిణులు,చిన్న పిల్లలు అయోడిన్ కలిగిన ఉప్పునే వాడాలన్నారు.అయోడిన్ కల్గిన ఉప్పుకు త్వరగా ఆవిరయ్యే గుణం ఉంటుందన్నారు.ఎండ వేడిమి,గాలి తగలకుండా జాగ్రత్త తీసుకోవాలన్నారు,అయోడిన్ని గాలి చొరబడని మూత ఉన్న డబ్బాలో నిల్వ చేయాలని సూచించారు.అయోడిన్ లోపంతో అనర్థాలు అయోడిన్ లోపం వల్ల మనిషిలో అనేక మానసిక రుగ్మతలు తలెత్తుతాయని తెలిపారు. అయోడిన్ లోపంతో పిల్లలు అభ్యసన సామార్థ్యాన్ని కోల్పోవడంతో పాటు, మానసిక ఎదుగుదల లోపిస్తుందన్నారు.మెడలో వాపునకు కారణమై గాయిటర్ వ్యాధి వస్తుందన్నారు. గర్భిణులకు గర్భస్రావం, తక్కువ బరువున్నపిల్లలు పుడతారని చెప్పారు. నివారణకు ప్రతి ఒక్కరూ అయోడిన్ ఉప్పు వాడాలని సూచించారు.కార్యక్రమంలో డాక్టర్ అనిల్ సూపర్ వైజర్ హెడ్ మాస్టర్,పిల్లలు పాల్గొన్నారు.

# హెల్మెట్ పై అవగాహనా కార్యక్రమం

**పొన్నలూరు పెన్ పవర్ అక్టోబర్ 22**



మండలంలోని వాహనదారులకు ఎస్సై కె అనూక్ మంగళవారం నాడు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హెల్మెట్ పై అవగాహన కల్పించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని కోరారు. హెల్మెట్ ధరించడం వలన రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు ప్రాణాలకు ముప్పువాటిల్లదని సూచించారు. కావున ప్రతి ఒక్కరు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని కోరారు. వాహనాలకు సంబందించిన పత్రాలను కూడా తమ దగ్గర ఉంచుకోవాలని కోరారు. ఆలా పత్రాలు సక్రమంగా లేనియడలా వాహనాలను సిజ్ చేయడం జరుగుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, వాహనదారులు పాల్గొన్నారు.

## పంట పొలాల్లో రైతులు నీరు నిల్వ లేకుండా చూసుకోవాలి



**బేస్తవారిపేట, పెన్ పవర్ అక్టోబర్ 22**

బేస్తవారిపేట మండలంలోని పిటికాయగుళ్ళ మరియు మల్లాపురం గ్రామాలలో మండల వ్యవసాయాధికారిణి జక్కం మెర్సీ ఆధ్వర్యంలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమము నిర్వహించటం జరిగినది. ఈ కార్యక్రమంలో భాగంగా పొగాకు పంటను పరిశీలించడం జరిగినది. ఈ తుఫాన్ కారణంగా పొగాకు పైరులో నీరు నిలిచి ఉన్నట్లయితే మురుగు నీటిని బయటకి వెళ్లేలా చూసుకోవాలి అని తెలియపరిచారు. మండల ఉద్యానవన అధికారి శ్వేత గారు మాట్లాడుతూ ప్రభుత్వం సబ్సిడీపై రైతులకు స్ప్రింక్లర్స్ మరియు డ్రిప్ సబ్సిడీ పై అందిస్తున్నట్లు తెలిపారు. డ్రిప్పు, స్ప్రింక్లర్లు అవసరమైన రైతులు గ్రామ సచివాలయాలలో విఏల వద్ద దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు మరియు రైతులు పాల్గొనడం జరిగినది.

## పంట పొలాలలో నీటి నిలువపై రైతులు అప్రమత్తంగా ఉండండి

**ఏవో షేక్ .మహమ్మద్**





**పెన్ పవర్ ,కంభం అక్టోబర్ 22:**

పంట పొలాలలో రైతులు నీటి నిలువులపై అప్రమత్తంగా ఉండాలని అర్ధవీడు మండల వ్యవసాయ అధికారి మహమ్మద్ తెలిపారు. పిలుస్తుంది అనే కార్యక్రమము వెలగల పాయ గన్నేపల్లి గ్రామాల్లో నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ మిరప పంటలో వర్షాలకు తేమ అధికంగా ఉండడం వల్ల మొక్కలు భూముల నుండి పోషకాలను గ్రహించలేవు. కావున పిచికారి రూపంలో ఫార్ములా పోషకాలను వారం రోజుల వ్యవధిలో రెండుసార్లు పిచికారి చేసినట్లయితే మొక్కలు ఆరోగ్యవంతంగా కోలుకొని తిరిగి మామూలు స్థితికి వస్తాయని తెలిపారు. అలాగే రసం పీల్చు పురుగులైన తెల్ల దోమ నల్లనల్లి పేను బంక ఉంటే నివారించడానికి జిగురు కట్టలు పసుపు రంగు మరియు బ్లూ రంగు అట్టలను ఎకరానికి 20 చొప్పున పొలంలో పెట్టుకోవాలని రైతులకు సూచించారు .ప్రకృతి సిద్ధంలోని వివిధ కషాయాలు వాటి ఉపయోగాల గురించి ప్రకృతి వ్యవసాయ సిబ్బంది రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారి శివ మరియు గ్రామ వ్యవసాయ సిబ్బంది అజయ్ కవిత రైతులు పాల్గొన్నారు.

## ఆదివాసుల హక్కులకై పోరాడిన కొమరం భీమ్



**కావలి: పెన్ పవర్ అక్టోబర్ 22**

ఆదివాసుల హక్కుల దినోత్సవం సందర్భంగా మంగళవారం కావలి పట్టణంలోని వెంగళరావు నగర్ ఆంధ్ర ప్రదేశ్ గిరిజన గురుకుల బాలుర పాఠశాల లో గిరిజనుల ఆరాధ్య దైవం కొమరం భీమ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వక్తలు మాట్లాడుతూ, కొమరం భీమ్ తెలంగాణలోని అదిలాబాద్ జిల్లా ఆసిఫా మండలంలో అక్టోబర్ లో జన్మించారని వారు తెలిపారు. ప్రభుత్వంతో అనేక పోరాటాలు పోరాడి అసువులు బాసిన గిరిజన హక్కుల పోరాట యోధుడు కొమరం భీమని వారు తెలిపారు. గిరిజన జాతి కోసం ఆదివాసుల కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన కొమరం భీము లాంటి మహనీయులను నేటి తరం అవగాహన చేసుకుని గిరిజన హక్కుల వారి సంక్షేమం కోసం గిరిజన ప్రతినిధులు పోరాడాలని తెలిపారు. ప్రజల పక్షపాతి ఐఏఎస్ లకు ఆదర్శప్రాయుడు ఎస్ఆర్ శంకరన్న ను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ ఈశ్వరమ్మ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి బి. కిషోర్ ఎస్. సుగుణ పీజీ. కళ్యాణి జి. సురేఖ, జి. సురేష్, జి. రత్నకుమారి, మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# పొగాకు, మిరప పంటలో మెలుకువలు తప్పనిసరి







**వలేటివారిపాలెం పెన్ పవర్ అక్టోబర్ 22**

పొగాకు,మిరప పంటలో మెలుకువలు తప్పనిసరి పాటించాలని వ్యవసాయ శాఖాధికారి ఎం హేమంత్ భరత్ కుమార్ తెలిపారు. మంగళవారం స్థానిక మండల రైతు సేవ కేంద్రం నందు పొలం పిలుస్తుంది కార్యక్రమం ఏఓ హేమంత్ భరత్ కుమార్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వలేటివారిపాలెం, అంక భూపాలపురం గ్రామ పరిధిలోని పలువురు రైతులు పాల్గొన్నారు. కృషి విజ్ఞాన కేంద్రం, కందుకూరు సీనియర్ శాస్త్రవేత్త మరియు హెడ్ డా. జి. ప్రసాద్ బాబు మరియు శాస్త్రవేత్తలు డా. వెంకటేష్, వివేక్ వలేటివారిపాలెం మండలం రైతులకు పొగాకు మరియు, మిరపపంటలలో ఉత్తమ యాజమాన్య పద్ధతులపై శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మిరప పంట వేసేముందు ఎకరాకు జింక్ సెల్ఫేట్ ఎరువును 20 కిలోలు దుక్కిలో వేసుకోవాలన్నారు. అలాగే బోదెలు వేసుకునే టప్పుడు ఎకరాకు 150 కిలోల సింగిల్ సూపర్ ఫాస్పేట్ వేసుకోవాలని తెలిపారు. నారు నాటిన 15 రోజుల తర్వాత ఎకరాకు 30 కిలోల యూరియా, 20 కిలోల మ్యూరెట్ ఆఫ్ పోటాష్ ఎరువులను ప్రతి 15 రోజులకు ఒకసారి వేసుకోవాలని తెలిపారు. నారు నాటిన 10 రోజులకు ఎకరాకు 30 చొప్పున పసుపు, నీలం మరియు తెలుపు రంగు జిగురు అట్టలు పెట్టకోవాలని తెలిపారు. అజోస్పిరిల్లం, పి.ఎస్.బి., కె.ఎస్.బి., జీవన ఎరువులను, ట్రైకోడర్మా విరిడే,, సూడోమోనోస్ జీవ శిలీంద్ర నాశినులను ఎకరాకు కిలో చొప్పున 100 కిలోల మగ్గిన పేడ (ఎరువు) మరియు 200 కిలోల వేపచక్క తో కలిపి ఎకరా పొలంలో ఆఖరు దుక్కిలో చల్లుకోవాలని తెలిపారు. కలుపు నివారణకు నారు నాటే 2 రోజులముందు పెండిమెతాలిన్ 30 శాతం మందును ఎకరాకు 1.5 లీ 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారీ చేసుకోవాలి. అలాగే పోగాకులో మల్లె సమస్య వున్న పొలాల్లో ఎకరాకు200 కిలోల వేపచక్క వేసుకొని దున్నుకోవాలని తెలిపారు. ఎర్రనేలల్లో పోగాకు నారు నాటే 15 రోజుల ముందు ఎకరాకు 30 కిలోల డి.ఏ.పి., 20 కిలోల కాల్సియం నైట్రేట్, 75 కిలోల అమ్మోనియం సెల్ఫేట్, 50 కిలోల సెల్ఫేట్ ఆఫ్ పోటాష్ మొక్క వేసే చేలో నాగలి చాలు తోలి ఎరువులు వేసుకోవాలని సూచించారు. అదే నల్ల నెలల్లో పోగాకు నారు నాటే రైతులయితే ఎకరాకు 100 కిలోల అమ్మోనియం సెల్ఫేట్, 40 కిలోల డి.ఏ.పి., 40 కిలోల సెల్ఫేట్ ఆఫ్ పోటాష్ వేసుకోవాలని తెలిపారు. ప్రస్తుతం నారు కుళ్ళు నివారణకు కాపర్ ఆక్సి క్లోరైడ్ 2 గ్రాములు లేదా రిడోమిల్ గోల్డ్ 2 గ్రాములు లీటరు నీటికి కలిపి నారుమడి తడిచేలాగా మందులు మార్చి మార్చి వారం వ్యవధిలో 3 లేదా 4 సార్లు పిచికారి చేసుకోవాలని తెలిపారు. అనంతరం రైతులతో కలిసి మిరప, వరి పంట పొలాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ ఉద్యానవన సహాయకులు సిహెచ్ రవీంద్ర, పి.నాగరాజు, సురేష్ ,మైరాడ ఎన్ జి ఓ కన్వీనర్ సిహెచ్. మురళీమోహన్ మరియు రైతులు పాల్గొన్నారు.

## నూతన గృహప్రవేశ కార్యక్రమానికి హాజరైన కావ్య





**కావలి, పెన్ పవర్ అక్టోబర్ 22**

కావలి రూరల్ మండలం ఆముదాల దీన్నే గ్రామానికి చెందిన మోర్ల నారాయణ- తిరుపతమ్మ దంపతుల నూతన గృహ ప్రవేశ సందర్భంగా వారి ఆహ్వానం మేరకు మంగళవారం కావలి శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డి హాజరయ్యారు. అనంతరం సత్యనారాయణ స్వామి వ్రతం సందర్భంగా తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. తదుపరి ఎమ్మెల్యే మోర్ల నారాయణ- తిరుపతమ్మ దంపతులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమం లో కావలి రూరల్ మండలం టిడిపి అధ్యక్షులు ఏ. రామకృష్ణ ప్రధాన కార్య దర్శి ఉప్పల వెంకట్రావు ,జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గుడ్లూరులో పలుచోట్ల వ్యవసాయ మోటారు వైర్లు చోరీ

### ఆవేదన వ్యక్తం చేస్తున్న బాధిత రైతులు -ఆందోళన చెందుతున్న సమీప పొలాల రైతులు

### చర్యలు తీసుకోవాలని పోలీసులకు రైతుల వేడుకలు





**గుడ్లూరు, పెన్ పవర్, అక్టోబర్ 22**

పొలాల్లోని వ్యవసాయ మోటారు వైర్ల దొంగలను పట్టుకొని, మా మోటార్లను, వైర్లను, మాపంటలను, ఆర్థికంగా కుంగిపోకుండా మమ్మల్ని కాపాడాలని బాధిత రైతులు స్థానిక పోలీసులను వేడుకుంటున్నారు. వివరాలలోనికి వెళితే మండల కేంద్రమైన గుడ్లూరులో సచివాలయం-2 వెనుకవైపు ఉన్న తూర్పు చేలల్లో మామిడితోటలు మరియు పొలాల్లో గల వ్యవసాయ మోటార్లకు ఉన్న విద్యుత్ కేబుళ్లను దొంగలు అపహరించారు. సోమవారం సాయంత్రం వరకు ఉన్న కేబుళ్లు మంగళవారం ఉదయం వెళ్లి చూడగా కనిపించకపోవడంతో రైతులు లబోదిబోమంటున్నారు. పెయ్యల ప్రకాశరావు, కాపులూరి మాల్యాద్రి, వడియరాజుల తోట, మరియు రవికి చెందిన మోటార్ల కరెంటు రాగి కేబుళ్ల అపహరణకు గురైనాయి. దొంగలు కరెంటు మోటార్ వైరులో ఉన్న రాగి తీగను మాత్రమే దొంగిలించినప్పటికీ, ఇష్టానుసారం భలవంతంగా ఈ వైరు ను లాగడం వలన మోటార్ లోని వైండింగ్ కదిలి , నూతన కేబుల్ వేసి వినియోగించినప్పుడు కొన్ని మోటార్లు కాలిపోతున్నాయని రైతులు వాపోతున్నారు. ఒక్కోసారి వైరును మోటారు కేసింగ్ వరకు కట్ చేయడంతో , మిగిలిన వైరు మోటారు లోపల పడిపోవడంతో , మోటారు మొత్తాన్ని బయటకు తీయవలసి వస్తుందని రైతులు వాపోతున్నారు. ఐదు వందలు లేక వెయ్యి రూపాయల కోసం దొంగలు చేసే చోరీ వలన ఒక్కో రైతుకు ఐదు వేల వరకు ఖర్చు అవుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వాతావరణ పరిస్థితులను, తెగుళ్లను, అధిక ఖర్చులను తట్టుకొని పంటలను పండించుకుంటున్న మాపై ఇలా అదనపు భారం పడుతుండటంతో వారు కుంగిపోతున్నారు. ఇప్పటికైనా పోలీసులు గట్టి చర్యలు చేపట్టి మోటార్ వైర్ల దొంగలపై దృష్టి పెట్టి, పట్టుకొని మా పంటలను కాపాడాలని రైతులు వేడుకుంటున్నారు. ఒకేరోజు నాలుగైదు చోట్ల మోటార్ వైర్లు చోరీకి గురవడంతో సమీప పొలాలు, తోటలు గల రైతులు ఆందోళన చెందుతున్నారు. గతంలో ఇదేవిధంగా పలుమార్లు పొలాల్లో మోటారు వైర్లు చోరీకి గురైనాయి. ఈ మధ్య కాలంలో ఎందుకనో కొంత గ్యాప్ ఇచ్చిన మోటారు రాగి కేబుల్ దొంగలు మరలా చోరీలు చేస్తూ ఉండటంతో రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు.

### ఆంజనేయ స్వామి ఆలయనిర్మాణం కోసం

## 50 బస్తాల సిమెంటుకు 16 వేలు విరాళం



**గుడ్లూరు, పెన్ పవర్, అక్టోబర్ 22:**

మండలంలోని చెమిడిదపాడు గ్రామ బస్టాండు వద్ద నిర్మాణం లో ఉన్న శ్రీ రామ భక్త భవిష్యత్ బ్రహ్మ శ్రీ పంచముఖ ప్రసన్న అంజనేయ స్వామి వారి ఆలయం నిర్మాణం కోసం కందుకూరుకు చెందిన జి.ఎస్.ఎన్ కన్స్ట్రక్షన్స్ అదినేత గుండవరపు నరసింహారావు, ధర్మపత్ని శారదలు 50 బస్తాల సిమెంటుకు 16వేల రూపాయలు విరాళం ట్రస్ట్ అధ్యక్షులు ఆలూరి వెంకట హనుమంతరావుకు మంగళవారం చెక్కు ద్వారా అందజేశారు. వారికి ఆ సీతా రామ లక్ష్మణ భరత శతృఘ్న సమేత శ్రీ సువర్చలా పంచముఖ ఆంజనేయ స్వామి వారి ఆశీస్సులు ఎల్ల వేళలా ఉండాలని కోరుకుంటూ ట్రస్ట్ తరపున వారికీ కృతజ్ఞతలు తెలిపారు. ఆలయ నిర్మాణం కోసం భక్తులు శ్రీ రామ నామ జపం చేస్తూ ఇటుకల తో పాటు ఒక్కొక్కరు ఒక్కొక్క సిమెంటు బస్తా ఆలయ నిర్మాణం కోసం భక్తులు సమర్పిస్తున్నారని అలా ఇచ్చిన భక్తులు, దాతల గోత్ర నామాలతో పూజ చేయటంతో పాటు ఒక బస్తాకు ఒకసారి చాలీసా పారాయణము చేసి ఆలయ నిర్మాణం లో వినియోగిస్తున్నట్లు ట్రస్ట్ అధ్యక్షుడు ఆలూరి వెంకట హనుమంతరావు తెలిపారు. ఆలయం మండపం నిర్మాణం పూర్తి అయిందని 54 అడుగుల ఎత్తు విరాట్ ఆంజనేయ స్వామి వారి విగ్రహం నిర్మాణ పనులు త్వరలో ప్రారంభించనున్నట్లు తెలిపారు. ట్రస్ట్ ఆధ్వర్యంలో కోటి హనుమాన్ చాలీసా పారాయణ యజ్ఞం లో భాగంగా ఇంటింటికి వెళ్లి ఏకాదశ హనుమాన్ చాలీసా పారాయణము పూర్తి ఉచితముగా చేస్తున్నట్లు తెలిపారు. చాలీసా తో పాటు 108 కోట్ల శ్రీ రామ నామ తారక మహా మంత్ర జపం యజ్ఞంలో భాగస్వాములు అయిన భక్తులు ఇప్పటి వరకు 28,56,73,198 సార్లు శ్రీ రామ నామ మహా మంత్ర జపం చేశారని,చాలీసా పారాయణము 1,43,84, 823 సార్లు చేశారని ట్రస్ట్ అధ్యక్షుడు తెలిపారు. భవిష్యత్ బ్రహ్మ అవతారం లో శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి వారి ఆలయం నిర్మాణం పనులు చెమిడిదపాడులో జరుగుతున్నాయి.

## పోలీసు అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా రక్తదాన కార్యక్రమాన్ని నిర్వహించిన ప్రకాశం జిల్లా పోలీసులు







**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్ ఒంగోలు: అక్టోబర్ 22**

పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా జిల్లా ఎస్పీ శ్రీ ఏ ఆర్ దామోదర్ ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు దర్శి సబ్ సబ్-డివిజన్ పరిధిలో పోలీసులు దర్శి లోని కళ్యాణ మండపంలో రక్తదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పలు పోలీస్ స్టేషన్ పరిధిలో పనిచేసే పలువురు పోలీస్ అధికారులు, సిబ్బంది, విద్యార్థులు మరియు ప్రజలు, స్వచ్ఛందంగా ఉత్సాహంగా ముందుకు వచ్చి 169 మంది రక్తదానం చేసారు. ఈ సందర్భంగా పోలీస్ అధికారులు మాట్లాడుతూ దేశం కోసం ప్రాణాలు అర్పించిన పోలీసు అమర వీరుల త్యాగాలకు గుర్తుగా నేడు రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశామని, ఆరోగ్యంగా ఉండే ప్రతి ఒక్కరూ రక్తదానం చేయాలని, వారు చేసే ఈ రక్తదానం ఆపదలో ఉన్న ఎంతో మంది ప్రాణాలను రక్షించడానికి ఉపయోగపడుతుందని అన్నారు. రక్తదానం చేసిన పోలీసు సిబ్బంది, విద్యార్థులు మరియు ప్రజలకు పోలీస్ అధికారులు ఫ్రూట్ జ్యూస్ మరియు బిస్కెట్లను అందజేసారు. సమాజం కొరకు రక్తదానం చేసేందుకు ముందుకు వచ్చిన సిబ్బంది, విద్యార్థులు మరియు ప్రజలను జిల్లా అధికారులు అభినందించి, సర్టిఫికేట్ లను అందజేశారు. ఈ కార్యక్రమంలో దర్శి డిఎస్పి లక్ష్మీనారాయణ, దర్శి సర్కిల్ సర్కిల్ సీఐ రామారావు, ఎస్సై లు మురళి, నాగరాజు, మల్లికార్జున, బ్రహ్మనాయుడు, వేమన,శివ, శివ బసవరాజు మరియు తదితరులు పాల్గొన్నారు.

# పండ్ల తోటల పెంపకానికి ప్రభుత్వం యెక్కువ ప్రోత్సాహిస్తోంది

**90% శాతం రాయితీ తో బిందు సేద్యం పరికరాలు -బిందు , తుంపర సేద్యం నీటి ఎద్దడి ఉన్నప్పుడు ఎంతో ఉపయోగం**

**ఉద్యాన శాఖ అధికారి విష్ణు ప్రియ -బోర్ల లో నీటిమట్టం చూసుకొని మొక్కజొన్న సాగుచేయాలి**

**మొక్కజొన్న పంటకు 6-7 నీటి తడులు అవసరం -మొక్కజొన్న కంపెనీల నుండి రైతులు అగ్రిమెంట్ చేసుకోవాలి -మండలవ్యవసాయాధికారి విజయభాస్కరరెడ్డి**







**గిద్దలూరు పెన్ పవర్ ఆక్టోబర్ 22**

గిద్దలూరు మండలం లోని కృష్ణంశెట్టిపల్లి-1 , కృష్ణంశెట్టిపల్లి-2 రైతు సేవా కేంద్రాలు లో మంగళవారం మండల వ్యవసాయాధికారి విజయ భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో "పొలం పిలుస్తోంది" కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి మాట్లాడుతూ మొక్కజొన్న పంట వేసే రైతులు మొక్కజొన్న పంట సాగు కి 6-7 తడులు నీటి అవసరం ఉంటుందని రైతులు బోర్లలో నీటిమట్టం చూసుకుని సాగు చేయాలి అనితెలిపారు. మొక్కజొన్న వేసే సమయంలో రైతులు కంపెనీలు దగ్గర నుండి తప్పకుండా అగ్రిమెంట్లు తీసుకోవాలని సూచించారు. ఒంగోలు శైలజ రాణి, వ్యవసాయ అధికారి జిల్లా వనరుల కేంద్రం కంది, పత్తి, మొక్కజొన్న, శనగ, ఆముదం మొదలైన పంటల లో సాగు యాజమాన్య పద్ధతులు, చీడ పురుగులు, తెగుళ్లు, వాటి నివారణ చర్యలు గురించి వివరించారు. డా. కె. శ్రావన్, పశు వైద్య అధికారి పశువులు , గొర్రెలు లో వచ్చు వివిధ రకాల వ్యాధులు వాటి నివారణ చర్యలు, పశువుల భీమా, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన గోకులం పథకం మొదలైన వాటి గురించి వివరించారు. ఉద్యాన శాఖ అధికారి విష్ణు ప్రియ కూరగాయలు , పండ్ల తోటల పెంపకానికి ప్రభుత్వం నుంచి అధిక ప్రోత్సాహం ఉందని తెలిపారు రైతులు ఎక్కువగా వీటి మీద దృష్టి సారించాలని కోరారు. బిందు , తుంపర సేద్యం నీటి ఎద్దడి ఉన్నప్పుడు ఎంతో ఉపయోగపడుతుందని, ప్రస్తుతం ప్రభుత్వ ద్వారా 90% శాతం రాయితీ మీద బిందు సేద్యం పరికరాలు ఇస్తున్నామని తెలిపారు. గ్రామ సభ అనంతరం గ్రామంలోని కంది, పత్తి మొదలైన పంటలు క్షేత్ర స్థాయిలో పరిశీలన చేశారు ఆ పంటలలో వచ్చు చీడ పీడలు వాటి నివారణ చర్యలు రైతుల కు తెలిపారు. ఈ కార్యక్రమంలో విస్తరణ అధికారి శ్రీనివాస రెడ్డి, గ్రామ ఉద్యాన , పట్టు పరిశ్రమ సహాయకులు పాతిమ, సుబ్బారావు, వెటర్నరీ సహాయకులు మానస రైతులు పాల్గొన్నారు.

# పాఠశాలను తనిఖీ చేసిన ఎంఈఓ వెంకటసుబ్బయ్య



**కావలి పెన్ పవర్ అక్టోబర్ 22**

కావలి పట్టణంలోని ఓల్డ్ టౌన్ మున్సిపల్ హై స్కూల్ ను మంగళవారం మండల విద్యాశాఖ అధికారి సిహెచ్ వెంకటసుబ్బయ్య తనిఖీ చేయడం జరిగింది. అనంతరం పాఠశాలలోని విద్యార్థుల హాజరు, ఉపాధ్యాయుల హాజరు పరిశీలించారు. పాఠశాలలోని విద్యార్థుల తరగతి గదులు పాఠశాల పరిసర ప్రాంతాలను పరిశీలించారు. అనంతరం మధ్యాహ్నం భోజన పథకం పరిశీలించి విద్యార్థిలకు నాణ్యమైన భోజనం పెడుతున్నారా లేదా మెనూ ప్రకారం పెడుతున్నారా అని పరిశీలించారు. మధ్యాహ్నం భోజన పథకం, మరుగుదొడ్ల పరిశుభ్రత,డ్రాప్ అవుట్ విద్యార్థులు, మనబడి మన భవిష్యత్, తదితర విషయాలపై ఉపాధ్యాయులకు తగు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది. అనంతరం పాఠశాల ఆవరణంలో జరుగుతున్న నాడు – నేడు పనులను పరిశీలించి త్వరితగతిన పనులు పూర్తి చేయాలని సూచించారు.

# రైతులు ఆధునిక సస్యరక్షణ పద్ధతులు పాటించాలి

**మండల వ్యవసాయాధికారి జైనులాబ్దిన్**




**పొదిలి, పెన్ పవర్ అక్టోబర్ 22**

రైతులు ఆధునిక సస్యరక్షణ పద్ధతులు పాటించడం ద్వారా అధిక దిగుబడులను సాధించుకోవాలని మండల వ్యవసాయాధికారి షేక్ జైనులాబ్దిన్ కోరారు మంగళవారం నాడు మండలంలోని మల్లవరం, అక్కచెరువు గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం జరిగింది ఈ సందర్భంగా మండల వ్యవసాయాధికారి జైను లాబ్దిన్ ఆయా గ్రామాల్లోని రైతులతో సమావేశం జరిపి వ్యవసాయపరంగా పలు సూచనలు సలహాలు అందించారు అలాగే ఆయా గ్రామాల్లో రైతులు సాగు చేసిన పంటలను పరిశీలించి ఆయా పంటల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్త చర్యలను రైతులకు తెలియజేశారు ఈ కార్యక్రమంలో దర్శి వ్యవసాయ పరిశోధన క్షేత్రం శాస్త్రవేత్త లు వరప్రసాద్, రమేష్, గ్రామ వ్యవసాయ సహాయకులు మౌలాలి తదితరులు పాల్గొన్నారు

# భక్తులకు భక్తి భావంతో సేవ చేయాలి -ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి

**శ్రీకాళహస్తి - పెన్‌పవర్, అక్టోబర్ 22**

శ్రీకాళ హస్తిశ్వర స్వామి వారి దర్శనానికి విచ్చేసిన భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఆలయ సిబ్బంది భక్తి భావంతో సేవలు అందించాలని ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి కోరారు. శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి ఆలయ సమీపంలోని సన్నిధి వీధి తిరుమంజర గోపురం మూడో నెంబర్ గేట్ వద్ద సుమారు 37 లక్షల రూపాయలు ఖర్చుతో ఉచిత మరుగుదొడ్లు, స్నాన ఘట్టాలను నిర్మించారు. ఆలయ వెనుక భాగం టూరిస్ట్ బస్టాండ్ వద్ద 18 లక్షల ఖర్చుతో ఉచిత స్నాన ఘట్టాలు, మరుగుదొడ్లను భక్తుల సౌకర్యార్థం నిర్మించారు. మంగళవారం ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, తిరుమల తరహాలో ఆలయ చుట్టుపక్కల ప్రాంతాల్లో ఉచిత సులబ్ కాంప్లెక్స్ లు, సానకట్టలు భక్తులకు అందుబాటులో ఉండాలని. మాస్టర్ ప్లాన్ ద్వారా మరింత అభివృద్ధి జరుగుతుందని. నాణ్యత ప్రమాణాలు పాటించకుండా గత పాలకులు బిల్లుల కోసం కాంట్రాక్టర్ కోసం పనులు చేశారే తప్ప చేసిన పనులు పూర్తిస్థాయిలో ప్రారంభించలేదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి



శ్రేణులు మాజీ మార్కెటింగ్ కమిటీ చైర్మన్ చెంచయ్యనాయుడు, దేవస్థానం ఈ ఈ మురళీధర్, ఏఈఓ లోకేష్ రెడ్డి, సూపర్డెంట్ అండ్ సి ఎస్ ఓ నాగభూషణం యాదవ్, ఇంజనీరింగ్ సెక్షన్ ఏ ఈ కిషోర్, వర్క్ ఇన్స్పెక్టర్ ప్రతాప్, ఆలయ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# దప్పళంపాడు, పూరేటిపల్లి గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం






**గుడ్లూరు, పెన్ పవర్, అక్టోబర్ 22**

వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు వ్యవసాయ విస్తరణ కార్యక్రమం పొలం పిలుస్తోంది మండలంలోని దప్పళంపాడు, పూరేటిపల్లి గ్రామాల్లో మండల వ్యవసాయ అధికారి బి.రవికుమార్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ఈకార్యక్రమంలో రైతు ఎంతో ఉపయోగకరమైన పాడి పంటలు యొక్క ప్రాముఖ్యతను రైతులకు వివరిస్తూ చదువగలిగిన ప్రతి రైతు సంవత్సరపు చందా రూ.300/- చెల్లించి సబ్స్క్రిప్షన్ తీసుకున్నయెడల ప్రతి నెలా పాడిపంటలు మాసపత్రిక నేరుగా రైతు అడ్రస్ కు లేదా రైతు సేవా కేంద్రానికి వచ్చునని రైతులకు తెలిపారు. దీని యందు వ్యవసాయ మరియు అనుభంద శాఖల యొక్క అవసరమైన పూర్తి సమాచారం అందించబడునన్నారు. కావున ఔత్సాహికులు ఈ సదవకాశాన్ని సద్వినియోగించుకోవలసినదిగా వివరించారు. ఈకార్యక్రమములో గ్రామ సర్పంచులు, నాయకులు గ్రామ వ్యవసాయ సహాయకులు అనిల్, ప్రకాష్ మరియు రైతులు పాల్గొన్నారు.

# శాంతిభద్రతలకు భంగం కలిగిస్తే సహించను

**మట్కా, గంజాయి, లాటరీలు నిర్వహించే వారిపై కేసులు నమోదు చేయండి**

**ప్రజా దర్బార్ కార్యక్రమంలో ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి**





**శ్రీకాళహస్తి - పెన్‌పవర్, అక్టోబర్ 22**

శ్రీ కాళహస్తి నియోజకవర్గ ప్రజలు తెదేపా, బొజ్జల పాలన పై నమ్మకంతో అత్యధిక మెజార్టీ అందించారని. వారికి తాను తమ కుటుంబం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని. ప్రజలు నేరుగా వారి సమస్యలపై మా కుటుంబాన్ని ఎల్లప్పుడూ సంప్రదించవచ్చని ప్రజాదర్బార్ వేదికగా తెలిపారు. పట్టణంలో జరుగుతున్న సమస్యలు తన దృష్టికి రావడం ఇలాంటి పై అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలోని పంచాయతీరాజ్ గెస్ట్ హౌస్ నందు గంజాయి, డ్రగ్స్ నిర్మూలనపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. సామాన్య ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా అధికారులు విధులు నిర్వహించాలన్నారు. అధికారులు అలసత్వం వహిస్తే చర్యలు తప్పవన్నారు. ఎవరైనా శాంతి భద్రతలకు ఆటంకం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. సమస్యలపై వచ్చిన పట్టణ గ్రామీణ ప్రజలు అర్జీల రూపంలో ఎమ్మెల్యేలను కలిసి సమస్యలు వివరించారు. దీనిపై సంబంధిత అధికారులతో నిర్ణయిత గడువులోపు సమస్యలు పరిష్కరించాలని కోరారు. అనంతరం శాంతిభద్రతలపై పోలీసు అధికారులతో చర్చలు జరిపారు. ఎవరైనా బెదిరింపులకు పాల్పడినా, మాదిగ ద్రవ్యాలు, లాటరీలు నిర్వహిస్తుంటే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. రాబోవు వర్షాకాలం ను దృష్టిలో ఉంచుకొని గ్రామీణ ప్రాంతాల్లో అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి శ్రేణులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టాలి




**పీసీపల్లి పెన్ పవర్ అక్టోబర్ 22**

గ్రామాలలో అంటువ్యాధులు ప్రబలకుండా పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టాలని ఎంపీడీఓ ప్రభాకర్ శర్మ అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అన్ని ప్రభుత్వ శాఖల సమన్వయంతో స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంటువ్యాధులు ప్రబలకుండా మంచినీరు కలుషితం కాకుండా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. ప్రతి గ్రామంలో శానిటేషన్ తప్పని సరిగా చేయించాలని తెలిపారు. ఈ సమావేశంలో మండల విద్యాశాఖ అధికారి ఆర్డబ్ల్యూఎస్ ఏఈ, ఆరోగ్య శాఖ , ఏఎన్ఎం లు , అంగన్వాడీ సూపర్వైజర్స్, అంగన్వాడి కార్యకర్తలు, మరియు పంచాయతీ కార్యదర్శులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

# మండవ వెంకట్రావు కోరిక మేరకు రోటరీ క్లబ్ సహాయం




**కావలి: పెన్ పవర్ అక్టోబర్ 22**


కావలి పట్టణంలోని దివ్యాంగులకు కాలనీలో ఇటీవల కురిసిన బారి వర్షాలకు దివ్యాంగులు ఇళ్లల్లోకి నీరు వచ్చి ఇబ్బందులు పడుతున్న విషయం తెలుసుకున్న దివ్యాంగుల నాయకుడు మండవ వెంకట్రావు రోటరీ క్లబ్ ని సహాయం చేయమని అడగగా వారు వెంటనే స్పందించి 1000 రూపాయలు విలువ కలిగిన ఒక రగ్గు, నిత్యవసర సరుకులు 30 మందికి సహాయం అందించినట్లు మండవ వెంకటరావు తెలిపారు. ఎప్పుడైనా విపత్కర పరిస్థితుల్లో మేము మీకు సహాయంగా ఉంటామని భరోసా కల్పించారు. అనంతరం దివ్యాంగులు రోటరీ క్లబ్ వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ స్వర్ణలత, డాక్టర్ మాధవరెడ్డి కే. గోపికృష్ణ, ఎన్. రవికుమార్, ప్రసాద్, నారపరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# శివయ్య కార్తీక దీపాలపై కసరత్తు ఏదీ ...?

**వ్యాపారుల మోసాలపై ముందు జాగ్రత్తలు ఎక్కడ... కల్తీ నెయ్యి అధిక ధరలు...**

**శ్రీకాళహస్తి - పెన్‌పవర్, అక్టోబర్ 22**

త్వరలో కార్తీకమాసం సందడి ప్రారంభం కానుంది. ఈ సందర్భంగా శివాలయాల వద్ద భక్తులు సందడి చేస్తారు. నేతి దీపాలు, పిండి దీపాలు, ఉసిరికాయ దీపాలను భక్తులు పెడుతుంటారు. శ్రీకాళహస్తీశ్వరాలయం వద్ద నేతి దీపాలను అత్యధికంగా భక్తులు వెలిగిస్తూ ఉంటారు. దీనిపై ప్రతి ఏటా వివాదాలు జరుగుతూనే ఉన్నాయి. అధికారులు, సిబ్బంది తాత్కాలిక చర్యలు తీసుకోవడం తప్ప శాశ్వత పరిష్కారం చూపడం లేదు. ఇన్చార్జి ఇఓ చంద్రశేఖర్ ఆజాద్ కార్తీక మాసం పై సమీక్ష సమావేశం నిర్వహించారు. అధికారులకు, సిబ్బందికి, పూజారులకు దిశా నిర్దేశం చేశారు. అయితే దీపాలు వెలిగించే భక్తుల సమస్యలపై చర్చ జరగలేదు. భిక్షాల గాలిగోపురం, శివయ్య గోపురాల వద్ద భక్తులు మోసపోతుంటారు. తెల్లవారుజామున నాలుగు గంటల నుంచి కొందరు వ్యాపారులు భక్తులను మోసం చేయడం ... నేతి దీపాల పేరుతో కల్తీ దీపాలను ఇవ్వడం... అధిక ధరలకు విక్రయించడం.... భక్తుల చేత బలవంతంగా కొనిపించడం జరుగుతోంది. దీనిపై అనేక ఫిర్యాదులు కూడా వచ్చాయి. భక్తులు నేతి దీపాలను ఆలయ ఆవరణలో వెలిగించడానికి ప్రత్యేక స్థలాన్ని కేటాయించాలి. అంతేకాకుండా వర్షాకాలం కాబట్టి వర్షం వచ్చినా ఇబ్బంది లేకుండా భక్తులు నేతి దీపాలను వెలిగించుకునే అవకాశం కల్పించాలి. వెలిగించిన దీపాలను ఎప్పటికప్పుడు శుభ్రం చేసే సిబ్బందిని నియమించాలి. దీపాలు వెలిగించే ప్రాంతంలో భక్తులకు ఎటువంటి ప్రమాదాలు జరగకుండా నివారణ చర్యలు కూడా తీసుకోవాలి. డాల్డాలో పసుపు కలిపి నేతి దీపాల పేరుతో విక్రయిస్తూ ఉంటారు. అటువంటి వారిపై దేవస్థానం అధికారులు నిఘా పెట్టి వాటిని అరికట్టాల్సి;ఉంది. దీపాలతో పాటు పసుపు దారాలు... పూలు... ఆకులు... అలుములు భక్తులకు బలవంతంగా అంట గడుతూ





ఉంటారు. భక్తులు మోసపోకుండా... వ్యాపారులు మోసం చేయకుండా అధికారులు తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సి;ఉంది.

# పారిశుధ్యపనులు త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు

**ఎంపీడీఓ: వై.వెంకటేశ్వరరరావు**



**గుడ్లూరు, పెన్ పవర్, అక్టోబర్ 22:**

అల్పపీడనం ప్రభావంతో ఈ మధ్య కురిసిన భారీ వర్షాలకు మండల కేంద్రమైన గుడ్లూరులో పలుప్రాంతాలలో రోడ్లపై నీరు నిల్వ ఉండిపోయింది. దీనితో ఆయా ప్రాంతాలకు చెందిన ప్రజలు ఈ విషయాన్ని ఎంపీడీఓ కు తెలియజేయడంతో ఎంపీడీఓ వై.వెంకటేశ్వరరావు స్థానిక సర్పంచ్ పాలకీర్తి శంకర్ తో కలసి ఆయా ప్రాంతాలను పరిశీలించారు. పారిశుధ్యపనులు త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలని సర్పంచ్ కు, పంచాయితీ అధికారులకు సూచించారు. ఈ సంధర్భంగా ఎంపీడీఓ వై.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ గుడ్లూరు గ్రామంలోని శానిటేషన్, సైడ్ కాలువలు, పారిశుద్ధ్యంకు సంబంధించి చేపట్టవలసిన పనుల గురించి గ్రామస్తుల అభ్యర్దన మేరకు పరిశీలించడం జరిగినదని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి, ఉపసర్పంచి మరియు స్థానిక నాయకులు, స్థానిక గృహాల వారు తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణీ స్త్రీలకు సీమంతాలు నిర్వహించిన వైద్యులు శ్రీనివాసులు



**పలమనేరు అక్టోబరు 22,(పెన్ పవర్)**

నియోజకవర్గ పరిధి గంగవరం మండల కేంద్రం ప్రధానవైద్యులు డాక్టర్ శ్రీనివాసులు ఆధ్వర్యంలో మంగళవారం మన్నారునాయుని పల్లెనందు 9నెలలు నిండిన గర్భవతులకు సీమంతాలను ఆయన

తమ సొంత ఖర్చులతో నిర్వహించారు. కాగా ఇప్పటిదాకా ఆయన తన వైద్యసిబ్బందికి మాత్రమే ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించేవారు.ఇకపై ఆయన పేదలకు ఇలాంటి కార్యక్రమాలు కూడా నిర్వహించడానికి శ్రీకారం చుట్టారు. ఇందులో ఆయన వెంట వైద్యులు లహరి,హెల్త్ సూపర్ వైజర్ జ్యోతీశ్వర్,వైద్య సిబ్బంది మరియు గ్రామస్తులు పాల్గొన్నారు. ఇలాంటి కార్యక్రమం నిర్వహిస్తున్నందుకు వైద్యులను చాలా మంది గ్రామస్తులు అభినందించారు.

## విశ్వోదయ బాలురు, బాలికల, హైస్కూలను తనిఖీ చేసిన ఎంఈఓ



**కావలి :పెన్ పవర్ అక్టోబర్ 22**

కావలి పట్టణంలోని విశ్వోదయ బాలురు,బాలికల, ఎయిత్ వార్డ్ హై స్కూళ్లను మంగళవారం మండల విద్యాశాఖ అధికారి బండి గోవిందయ్య (1) తనిఖీ చేశారు. అనంతరం పాఠశాలలోని ఉపాధ్యాయులతో డ్రాప్ అవుట్, అపార్ అదేవిధంగా కిచెన్ గార్డెన్, టీచ్ టూల్, ఎన్.ఎమ్.ఎమ్.ఎస్ అనేటటువంటి అంశాల మీద హెడ్మాస్టర్లతో ముఖాముఖిగా మాట్లాడి త్వరితగతిన పైన తెలుపబడిన అంశాలలో ఉన్నటువంటి లోటుపాట్లను త్వరగా పూర్తిచేయాలని వారిని ఆదేశించడం జరిగింది.

## గుడ్లూరు హైస్కూలులో మిడ్ డే మీల్స్ తనిఖీ చేసిన ఎంఇఓ గోవర్ధన్



**గుడ్లూరు, పెన్ పవర్, అక్టోబర్ 22**

మండల కేంద్రమైన గుడ్లూరులో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను మంగళవారం మండల విద్యాశాఖ అధికారి ఎం.గోవర్ధన్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన పాఠశాలలో గల పలు రికార్డులను, రిజిస్ట్రర్ లను పరిశీలించారు. అనంతరం ఎంఇఓ మిడ్ డే మీల్స్ ను పరిశీలించి, తిని రుచిచూసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సంధర్భంగా ఎంఇఓ గోవర్ధన్ మాట్లాడుతూ మెనూ ప్రకారం పిల్లలకు పులిహోర, చట్నీ, కోడిగుడ్డు వేడిగానూ, రుచిగాను వండి పిల్లలకు అందజేశారని, పిల్లలు కూడా సంతృప్తి వ్యక్తం చేశారని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఇఓ తో పాటు పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జనసేన నాయకుడు కోటా చంద్రబాబు పై పెట్టిన అక్రమ కేసు కొట్టివేత

**శ్రీ కాళహస్తి - పెన్‌పవర్, అక్టోబర్ 22**

గత వైసీపీ ప్రభుత్వంలో శ్రీకాళహస్తి నియోజకవర్గ జన సేన పార్టీ ఇంఛార్జి వినుత కోటా భర్త కోటా చంద్రబాబు పైన స్థానిక మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూధన్ రెడ్డి ప్రోద్భలంతో పోలీసులు పెట్టిన 17 అక్రమ కేసుల్లో ఒక కేసు తప్పుడు కేసుగా (58/2022 - రేణిగుంట అర్బన్ పోలీస్ స్టేషన్) నిరూపన అయినందున, చిత్తూరు జిల్లా జడ్జి మంగళ వారం నాడు కేసు కొట్టేయడం జరిగింది. గత ప్రభుత్వంలో శ్రీ కాళహస్తి మాజీ ఎమ్మెల్యే రాజకీయంగా మమ్మల్ని ధైర్యంగా ఎదుర్కోలేక మా పైన అక్రమంగా కేసులు పెట్టి, కోర్టుల చుట్టూ తిప్పి , మా సమయాన్ని వృధా చేయించి, ఆర్థిక మూలాలను దెబ్బ కొట్టి రాక్షస ఆనందం పొందిన ప్రతి ఒక్కరికీ చట్టపరంగా శిక్ష పడేలా చేస్తామని తెలిపారు. మహిళ అని కూడా చూడకుండా నన్ను ఇబ్బందులు పెట్టిన ప్రతి ఒక్కరిని దేవుడు కూడా శిక్షిస్తాడు అనడానికి ఒక ఉదాహరణ ఈ తప్పుడు కేసు పెట్టిన అప్పటికి దేవుడు 2 రోజుల ముందే శిక్ష వేశాడు. ఆయన వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి, సంతాపం తెలియజేశారు.



# సీజనల్ వ్యాధుల వ్యాప్తి నిరోధానికి సమిష్టిగా కృషి చేయాలి

**సీజనల్ వ్యాధులు, అంటు వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలి -మలేరియా డెంగు వ్యాధుల నుంచి కాపాడుకునేందుకు దోమల నివారణ చేపట్టాలి.**

**మురుగునీరు గుంటలలో ఆయిల్ బాల్స్ వదలాలి -ఫాగింగ్ మిషన్లను వాడుక లోనికి తెచ్చి వినియోగించాలి.**

**పారిశుధ్యం పనులు సక్రమంగా జరిగే విధంగా పంచాయతీ కార్యదర్శులు పర్యవేక్షణ చేయాలి -కొమరోలు ఎంపీడీవో సయ్యద్ మస్తాన్ వలి.**

**అంటు వ్యాధులు ,సీజనల్ వ్యాధుల నుంచి ప్రజలను రక్షించేందుకు వైద్య ఆరోగ్య శాఖకు అన్ని శాఖల అధికారులు, సిబ్బంది సహకరించాలి.**

**ప్రభుత్వ వైద్యశాలల్లో చికిత్సలు చేయించుకునే విధంగా ప్రజలను ప్రోత్సహించాలి -కొమరోలు, రాజుపాలెం మెడికల్ ఆఫీసర్లు చైతన్య దీపక్, రజిత్ భాను.**

**కొమరోలు పెన్ పవర్ అక్టోబర్ 22**

సీజనల్ వ్యాధులు ,అంటు వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించవలసిన బాధ్యత అన్ని శాఖల అధికారులు, సిబ్బందిపై ఉన్నదని కొమరోలు ఎంపీడీవో సయ్యద్ మస్తాన్ వలి పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా ఆదేశాల మేరకు మంగళవారం కొమరోలు లోని మండల పరిషత్ సమావేశ హాలులో సీజనల్ వ్యాధులు ,అంటు వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించేందుకు వివిధ శాఖల అధికారులు సిబ్బందితో ప్రత్యేక సమావేశం నిర్వహించారు .ఆ సమావేశానికి ఎంపీడీవో మస్తాన్ వలి అధ్యక్షత వహించగా, కొమరోలు రాజుపాలెం మెడికల్ ఆఫీసర్లు చైతన్య దీపక్ ,ఎండి రజిత్ భాను ఈ ఓ ఆర్ డి డి బ్రహ్మయ్య అతిథులుగా హాజరయ్యారు. ఆ సందర్భంగా ఎంపీడీవో మస్తాన్ వలి మాట్లాడుతూ, వర్షాలు కురుస్తున్నందువల్ల వాతావరణం చల్లగా ఉంటుందని ,దీనితో దోమల వ్యాప్తి అధికమయ్యే అవకాశాలు ఉన్నాయన్నారు .ఆ కారణంగా సీజనల్ వ్యాధులు, అంటు వ్యాధులు వ్యాపించే ప్రమాదం ఉన్నదని ఆయన పేర్కొన్నారు. అంటు వ్యాధులు సీజనల్ వ్యాసుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించి వ్యాధుల నుంచి ప్రజలను కాపాడేందుకు అన్ని శాఖల అధికారులు సిబ్బంది సమన్వయంగా కృషి చేయాల న్నారు. గ్రామాలలో నీటి గుంటలు మురుగునీరు కాలువలలో ఆయిల్ బాల్స్ వదలాలని దోమల వ్యాప్తిని నివారించేందుకు ప్రజలు దోమతెరలు వినియోగించుకునే విధంగా ప్రజలకు వివరించి అవగాహన కల్పించాలన్నారు. గ్రామాలలో ఫాగింగ్ చేయించాలని, అందుకు వీలుగా ప్రతి గ్రామ సచివాలయ కార్యాలయంలో నిరుపయోగంగా ఉన్న ఫాగింగ్ మిషన్లను రిపేర్ చేయించి వాడుకలోనికి తెచ్చుకోవాలని, అంతేకాక మూలనబడి ఉన్న ట్రై సైకిల్ల కూడా వాడుకలోకి తెచ్చుకోవాలని ఆయన సూచించారు. తాగునీటి సరఫరా పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని, నీరు కలుషితం కాకుండా తగు చర్యలు తీసుకోవాలని గ్రామాలలో అధిక శాతం పైప్లైన్ల ద్వారానే నేరుగా నీరు





సరఫరా జరుగుతున్నదని అందువల్ల పైప్ లైన్లలో లీకేజీలను నివారించాలన్నారు .ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించవలసిన బాధ్యత గ్రామపంచాయతీలపై ఉన్నదని ఆయన తెలిపారు. కొమరోలు ప్రభుత్వ వైద్యాధికారి చల్లగాలి చైతన్య దీపక్ మాట్లాడుతూ, వర్షాకాలంలో, చలికాలంలో ఎక్కువగా మలేరియా ,డెంగ్యూ వ్యాధులు వ్యాపిస్తాయన్నారు. వాటి నుంచి కాపాడుకునేందుకు దోమల వ్యాప్తిని నివారించవలసి ఉన్నదని ఆయన చెప్పారు. గ్రామాలలో పారిశుద్ధ పనులు సక్రమంగా జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని, ఆరు బయట గల పగిలిపోయిన మట్టి కుండలు ,పూల కుండీలు, నిరుపయోగంగా ఉన్న టైర్లు ,తాగి విసిరేసిన కొబ్బరి బొండాలలో నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఇండ్లలో కూడా ప్రతిరోజు డ్రై డే గా పాటిస్తూ నీటి పాత్రలను శుభ్రం చేస్తూ ఉండాలని ఎక్కువ రోజులు నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన కోరారు .నీరు నిలువ ఉన్న పాత్రల్లో దోమలు గుడ్లు పెట్టి వ్యాపిస్తాయని అందువల్ల ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. అనారోగ్యానికి గురైన రోగులను ప్రైవేట్ ఆస్పత్రులలో కాకుండా ప్రభుత్వ ఆసుపత్రులలో చేర్పించి వారికి చికిత్సలు చేయించుకునే విధంగా ప్రజలను ప్రోత్సహించాలని ఆయన కోరారు 104 ,108 వాహనాల సేవలను వినియోగించుకోవాలని ఆయన సూచించారు .మన రాష్ట్రంలో తిరుపతి, గుంటూరు, కర్నూలు లోని ప్రభుత్వ ఆసుపత్రులలో మాత్రమే డెంగ్యూ వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేసే సౌకర్యం ఉన్నదని, అయితే కొన్ని ప్రైవేట్ ఆస్పత్రులు రోగికి డెంగ్యూ వ్యాధి వ్యాపించినట్లుగా తప్పుడు సమాచారం ఇచ్చి భయపెడుతూ, వారిపై ఆర్థిక భారం అవుతున్నారని, అందువల్ల ప్రజలు ప్రైవేట్ ఆస్పత్రిలోకి వెళ్లి నష్టపోవద్దని ఆయన సూచించారు. అందుకు ఉదాహరణ ఇటీవల చింతల పల్లె జరిగిన సంఘటనలే నిదర్శనమని వివరించారు. రాజుపాలెం పిహెచ్సి వైద్యాధికారిని రజిత్ భాను మాట్లాడుతూ అన్ని గ్రామాలలో సబ్ సెంటర్లు పనిచేస్తున్నాయని, ఆశా కార్యకర్తలు కూడా సేవలు అందిస్తున్నారని ,కావున ప్రజలు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉంటూ సబ్ సెంటర్ లను, ఆరోగ్య కేంద్రాలను వినియోగించుకోవాలన్నారు. . ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో అన్ని రకాల వ్యాధులకు సంబంధించిన మందులు ఉన్నాయని ,వైద్యులు, సిబ్బంది కూడా మెరుగైన సేవలు అందిస్తున్నారని ఆమె వివరించారు .ఆ కార్యక్రమంలో ఆర్డబ్ల్యుసిఏఈ శ్రీనివాసరావు, మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ రంగనాయకులు, కొమరోలు అల్లినగరం బిసి ఎస్సి హాస్టల్ వార్డెన్లు హరి ప్రసాద్, రామచంద్రారెడ్డి, మరియమ్మ ,గ్రామ సచివాలయాల కార్యదర్శులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు ,సర్వేయర్లు, వీఆర్వోలు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు ,ఏఎన్ఎంలు ,వైద్య ఆరోగ్య శాఖ సూపర్వైజర్లు , ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నీరు నిల్వ ఉన్నమిరప తోటల్లో రైతులు జాగ్రత్తలు తీసుకోవాలి

### ఉద్యానవన శాఖ అధికారిణి శ్వేత

**బెస్తవారిపేట,పెన్ పవర్ అక్టోబర్ 22**

పొలం పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా మండలంలోని పలు గ్రామాలలో మంగళవారం ఉద్యాన శాఖ అధికారి డి శ్వేత మరియు వ్యవసాయ అధికారి మెర్సీ పాల్గొన్నారు. మిరప పంటలో అధిక వర్షాలకు తీసుకోవలసిన జాగ్రత్తలు తెలిపారు. ఉరకెత్తిన పొలాల్లో మొక్కలు వెంటనే మొక్కలు తేరుకోవడానికి లీటర్ నీటికి 10 గ్రాముల యూరియా మరియు 10 గ్రాముల పంచదార కలిపి న ద్రావణాన్ని వారం రోజుల వ్యవధిలో రెండుసార్లు పిచికారి చేయాలి. వడబడిన మొక్కలు తలలు వాల్చినట్లయితే లీటర్ నీటికి ఐదు గ్రాముల మెగ్నీషియం సల్ఫేట్ కల్పిన ద్రావణాన్ని పిచికారి చేయాలి. కాపుతో ఉండి వాలిపోయిన మొక్కలను జాగ్రత్తగా నిలబెట్టి మొదల చుట్టూ మట్టిని ఎగదోయాలని రైతు తెలిపారు పై పాటుగా ఎకరానికి అదనంగా 30 కిలోల యూరియా, 15 కిలోల పొటాష్, 25 కిలోల వ్యాపిండి వేయాలని తెలిపారు. వేరుకుళ్ళు కనిపించినట్లయితే కాపర్ ఆక్సి క్లోరైడ్ మరియు ఒక గ్రామం మందును కలిపిన ద్రావణాన్ని పిచికారి చేయాలని తెలిపారు. పంటను బ్యాక్టీరియా ఆకుమచ్చ, వంటి తెగులు ఆశించే అవకాశం ఉంది కాబట్టి ముందు జాగ్రత్త చర్యగా 10 లీటర్ల నీటికి 30 గ్రాముల కాపర్ ఆక్సి క్లోరైడ్ మరియు1 గ్రాము స్ట్రెప్టోసైక్లిన్ మందులను కలిపిన ద్రావణాన్ని పిచికారి



చేసి వ్యాధి వ్యాప్తిని అరికట్టాలి.ప్రస్తుతం కురుస్తున్న వర్షాల వలన పంట నష్టపోకుండా వర్షం తగ్గిన వెంటనే పంట పొలం నందు నీరు తీసివేసి 20 గ్రాముల యూరియా లీటర్ నీటికీ కలిపి పిచికారి చేయాలి. 25-30 కేజీల యూరియా 10 కేజీల పొటాష్ ఎరువును ఎకరం పొలం నందు మొదలు దగ్గర వేయటం వలన మిరప మొక్కలు ఉరకెత్తి నష్టపోకుండా కాపాడుకోవచ్చును అని రైతులకు తెలియజేశారు.

## నేడు మండల సర్వసభ్య సమావేశం

**కొనకనమిట్ల పెన్ పవర్ అక్టోబర్ 22**

కొనకనమిట్ల మండల సర్వ సభ్య సమావేశం నేడు ఉదయం 11 గంటలకు మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి మొరబోయిన మురళీ అధ్యక్షతన నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఓ ఈశ్వరమ్మ తెలియచేశారు.ఈ సమావేశంలో గ్రామాల అభివృద్ధికి చేపట్టాల్సిన అంశాలపై అన్ని శాఖల అధికారులతో సమీక్షించనున్నట్లు ఎంపిడిఓ పేర్కొన్నారు.ఈ సమావేశానికి మండల స్థాయి అధికారులు, ప్రజా ప్రతినిధులు సకాలంలో తప్పనిసరిగా హాజరు కావాలని సూచించారు.సర్వ సభ్య సమావేశానికి అన్ని శాఖల అధికారులు సమగ్ర సమాచారంతో హాజరు కావాలని తెలిపారు.

## ఆధార్ అప్డేట్ స్పెషల్ క్యాంపులో 26 మందికి సేవలు

***కొమరోలు లోని గ్రామ సచివాలయం***

***1లో నిర్వహించిన ఆధార్ స్పెషల్ క్యాంపు.***

***కొత్త ఆధార్ కార్డులు మంజూరు***

***చేయాలంటూ 6 దరఖాస్తులు.***

***ఆధార్ కార్డులలోని తప్పులను***

***సవరించాలంటూ మరో 20 దరఖాస్తులు.***

***ఆధార్ స్పెషల్ క్యాంపును సందర్శించి పరిశీలించిన***

***ఎంపీడీవో మస్తాన్ వలి, పంచాయతీ కార్యదర్శి బ్రహ్మయ్య.***



**కొమరోలు పెన్ పవర్ అక్టోబర్ 22**

కొమరోలు లోని గ్రామ సచివాలయంలో మంగళవారం నిర్వహించిన ఆధార్ స్పెషల్ క్యాంపు లో 26 మందికి సేవలు అందించామని గ్రామ సచివాలయం1 డిజిటల్ అసిస్టెంట్ ప్రవీణ్ కుమార్ తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు మంగళవారం కొమరోలు లోని గ్రామ సచివాలయం 1 లో ఆధార్ స్పెషల్ క్యాంపును నిర్వహించారు. ఆ సందర్భంగా ఆరు మంది తమకు కొత్త ఆధార్ కార్డులు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తులు అందజేయగా ,మరో 20 మంది గతంలో తమకు మంజూరైన ఆధార్ కార్డులలో తప్పులు దొర్లాయని వాటిని సవరించి తాజా కార్డులు మంజూరు చేయాలని దరఖాస్తులు చేసుకున్నారు. దరఖాస్తు చేసుకున్న ఆరు మందికి కొత్త ఆధార్ కార్డులు, మిగిలిన 20 మందికి సవరించిన ఆధార్ కార్డులను మంజూరుకు సేవలు అందించామని ప్రవీణ్ కుమార్ తెలిపారు .కాగా ఆధార్ స్పెషల్ క్యాంపు ను కొమరోలు ఎంపీడీవో సయ్యద్ మస్తాన్ వలి, కొమరోలు పంచాయతీ కార్యదర్శి డి బ్రహ్మయ్య ,కొమరోలు గ్రామ సచివాలయాల కార్యదర్శులు శ్రీనివాసులు, జనార్దన్ రెడ్డి సందర్శించి పర్యవేక్షించారు. ఆ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ, ప్రజలు ఆధార్ అప్డేట్ స్పెషల్ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## గ్రామ సచివాలయాల సిబ్బంది సమయపాలన పాటించాలి

**ప్రజలకు మెరుగైన సేవలు అందించే లక్ష్యంతో పనిచేయాలి**

**పనివేళల్లో బయటకు వెళ్లే సమయంలో మూమెంట్ రిజిస్టర్ లో నమోదు చేసి వెళ్ళాలి**

**పంచాయతీ కార్యదర్శులు కూడా సిబ్బంది పనితీరును పర్యవేక్షిస్తూ ఉండాలి**

**గ్రామ సచివాలయాల సిబ్బంది సమావేశంలో ఎంపీడీవో సయ్యద్ మస్తాన్ వలి**



**కొమరోలు పెన్ పవర్ అక్టోబర్ 22**

గ్రామ సచివాలయాల సిబ్బంది సమయపాలన పాటిస్తూ, ప్రజలకు మెరుగైన సేవలు అందించే లక్ష్యంతో పనిచేయాలని కొమరోలు ఎంపీడీవో సయ్యద్ మస్తాన్ వలి కోరారు .మంగళవారం కొమరోలు లోని మూడు సచివాలయాలను ఆయన ఆకస్మికంగా సందర్శించి, రిజిస్టర్లను పరిశీలించారు. అనంతరం ఆయన మూడు సచివాలయాల కార్యదర్శులు, సిబ్బందితో సమావేశం నిర్వహించారు.ఆ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజలకు మెరుగైన సేవలు అందించే లక్ష్యంతో ప్రభుత్వం గ్రామ సచి వాలయ వ్యవస్థను ఏర్పాటు చేసి అమలు చేస్తున్నదని, అందువల్ల గ్రామ సచివాలయాల సిబ్బంది సమయపాలన పాటిస్తూ ప్రభుత్వ ఆశయాన్ని నెరవేర్చే లక్ష్యంతో పని చేయాలన్నారు .గ్రామ సచివాలయాలకు వివిధ అవసరాల కోసం వచ్చే ప్రజలతో సఖ్యతతో స్నేహపూర్వకంగా ఓర్పు, సహనంతో వ్యవహరిస్తూ వారు చెప్పే విషయాలను ఓపికగా విని , సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు .సచివాలయాల పని వేళల్లో వివిధ అవసరాల కోసం బయటికి వెళ్లే సిబ్బంది తప్పనిసరిగా మూమెంట్ రిజిస్టర్‌లో వివరాలు నమోదు చేసి వెళ్లాలన్నారు .సమయపాలన పాటించని సిబ్బందిపై, నిబంధనలను అతిక్రమించే సిబ్బందిపై శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. గ్రామ సచివాలయాల కార్యదర్శులు కూడా అనుక్షణం సిబ్బంది పనితీరును పర్యవేక్షిస్తూ ఉండాలన్నారు .ఆ కార్యక్రమంలో కొమరోలు పంచాయతీ కార్యదర్శి డి బ్రహ్మయ్య, కొమరోలు రెండు, మూడు సచివాలయాల కార్యదర్శులు జనార్దన్ రెడ్డి శ్రీనివాసులు ,సచివాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

# సనాతన ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు పంపిణి

**గుడ్లూరు, పెన్ పవర్, అక్టోబర్ 22**

మండలం పరిధిలోని ఏలూరుపాడు గ్రామ ఎంపీపీ స్కూలులో సనాతన ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థిని, విద్యార్థులకు విద్యాసామగ్రిని ఎస్సై వీ.వెంకటరావు మంగళవారం తన చేతులు మీదుగా అందజేశారు. ఈ సంధర్భంగా విద్యార్థులకు పెన్నులు, పుస్తకాలు, వాటర్ బాటిల్స్ మరియు చెప్పులను కూడా పంపిణీ చేశారు. ఈ సంధర్భంగా ఎస్సై వెంకట్రావు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఇటువంటి విలువైన పోత్సహకాలు అందజేయడం అభినందనీయమని, విద్యార్థులు కూడా బాగా చదువుకొని ఉన్నత శిఖరాలు చేరాలన్నారు. సనాతన ఫౌండేషన్ సభ్యులకు అభినందనలు ఎస్సై తెలిపారు. సనాతన ఫౌండేషన్ కు , దాతలైన కీ.శే. రాధాకృష్ణమూర్తి కుటుంబ సభ్యులకు పాఠశాల



ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం ఎస్సై ను ఫౌండేషన్ సభ్యులు, ఉపాధ్యాయులు శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ అధ్యక్షులు బి.



నారాయణరావు, ఉపాధ్యాయులు వై. మాల్యాద్రి, సీ.హెచ్.కోటేశ్వరరావు , పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com

# పాలకుడు ఎలా ఉండాలో చంద్రబాబును చూసి నేర్చుకోవాలి : ప్రత్తిపాటి

*కట్టుబడివారిపాలెం, గంగన్నపాలెంలో అభివృద్ధి పనులకు ప్రత్తిపాటి శంకుస్థాపన*







**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి అక్టోబర్ 22 :**
పాలకుడు ఎలా ఉండాలో, సంక్షోభంలో కూడా సంక్షేమం, అభివృద్ధి మేళవింపుగా పరిపాలన ఎలా సాగించాలో జగన్ ఇప్పుడైనా ముఖ్యమంత్రి చంద్రబాబును చూసిన నేర్చుకోవాలన్నారు మాజీమంత్రి, చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు. ఎన్ని అడ్డంకులున్నా ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ ఒక్కొక్కటిగా అమలు చేస్తున్న కూటమి ప్రభుత్వం గురించి కారుకూతలు మానేయాలని హితవు పలికారు. నిద్రలేచినప్పుడల్లా ప్రభుత్వంపై విమర్శలు చేయడం, తర్వాత బెంగళూరుకు పోయి విశ్రాంతి తీసుకోవడం కాకుండా రాష్ట్రంలో జరుగుతున్న సంక్షేమం, అభి వృద్ధిని రెండు కళ్లతో ఒకసారి గమనించాలన్నారాయన. చిలకలూరిపేట గ్రామీణ మండలం కట్టుబడివారిపాలెం, గంగన్నపాలెంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు శంకుస్థాపన చేశారు. రూ.21 లక్షలతో సీసీ రహదారులు, డ్రైన్ల నిర్మాణ పనులకు భూమిపూజ చేసి శిలాఫలకాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మట్లాడిన ఆయన రానున్న సంక్రాంతి నాటికి పల్లెలన్నీ కొత్త రోడ్లతో, పక్కా డ్రైన్లతో కొత్త కళతో దర్శనమిస్తాయన్నారు. 2014-19 మధ్య గ్రామాల్లో చేపట్టిన సీసీ రోడ్లు, డ్రెయిన్ల నిర్మాణం తర్వాత మళ్లీ ఇదే పనులు చేయడమంటే, జగన్ అయిదేళ్ల పాలన ఎంత అధ్వాన్నంగా సాగిందో అర్థం చేసుకోవచ్చన్నారు. తను చేసిన అభివృద్ధి ఏమిటో చెప్పుకోలేక, కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని జీర్ణించుకో లేకనే వైకాపా అధినేత కూటమి ప్రభుత్వంపై, అధికార ప్రజాప్రతినిధులపై బురద గుమ్మరించడం పనిగా పెట్టుకున్నారని, ఇకనైనా తీరు మార్చుకోవాలన్నారు.

## రి సర్వే కార్యక్రమం దొనకొండ మండలంలో ప్రారంభించారు





**దొనకొండ అక్టోబర్ 22 పెన్ పవర్**
మండలంలోని అనంతవరం గ్రామంలో ఈరోజు రి సర్వే గ్రామాలపై గ్రామసభలు నిర్వహించడం మైనది. ప్రకాశం జిల్లా దొనకొండ మండలం అనంతరం గ్రామంలో నిర్వహించారు. ఈ గ్రామంలో రీ సర్వే లో భాగంగా మొత్తం అర్జీలు 32 అర్జీలు రాగా తాహశీల్దార్ బి రమాదేవి త్వరగా సమస్యలు సాలు చేస్తామని తెలిపారు.

## గ్యాస్ సిలిండర్ల వినియోగదారులు భద్రతా చర్యలను పాటించాలి

**డివిజినల్ సేల్స్ హెడ్ భాస్కరరావు**

**పొదిలి, వెన్ పవర్ అక్టోబర్ 22**
గ్యాస్ సిలిండర్ ల వినియోగదారులు అవసరమైన భద్రత చర్యలను పాటించాలని ఇండేన్ గ్యాస్ డివిజనల్ హెడ్ టి భాస్కరరావు చెప్పారు మంగళవారం నాడు పొదిలి పట్టణంలోని వివేకానంద కళాశాలలో విద్యార్థులకు కరుణ ఇండియన్ గ్యాస్ ఏజెన్సీ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన భాస్కరరావు మాట్లాడుతూ గ్యాస్ సిలిండర్ల వినియోగం, వాటి పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్త చర్యలను విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో వివరించారు ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా ఇండియన్ గ్యాస్ సేల్స్ మేనేజర్ భాస్కర్ రావు, వివేకానంద జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కుమార్, జిల్లాలోని గ్యాస్ ఏజెన్సీ డీలర్లు తదితరులు పాల్గొన్నారు.



## బిఆర్ఐజే హైస్కూల్ ఆధార్ కేంద్రాన్ని సందర్శించిన కమిషనర్ పతి శ్రీహరి బాబు

*పాఠశాల విద్యార్థులతో కమిషనర్ మాటామంతి... -పాఠశాల పరిసరాలను పరిశీలన*





**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి అక్టోబర్ 22**
రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఆధార్ ఎన్రోలేమేంట్ కొరకు మరియు ఆధార్ నందు మార్పు లు చేర్పులు చేసుకొనుటకు ప్రజల సోకరార్థ్యం చిలకలూరిపేట పురపాలక సంఘం పరిధిలో మొత్తం 4 ప్రత్యేక ఆదార్ క్యాంపులు ఏర్పాటు చేయడం జరిగింది, అందులో భాగముగా స్థానిక బి ఆర్ ఐ జె హై స్కూల్ నందు ఏర్పాటు చేసిన ఆధార్ కేంద్రాన్ని మున్సిపల్ కమిషనర్ పతి శ్రీహరి బాబు మంగళవారం నాడు సందర్శించి అక్కడ జరుగుతున్న ఆధార్ ఎన్రోలేమేంట్ మరియు ఆధార్ నందు మార్పు లు చేర్పులు పనితీరును పరిశీలించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆధార్ లో తప్పు ఒప్పులు ఏమైనా ఉన్న అడ్రాసు మార్పులు చేర్పులు చేసుకొనుటకు అవకాశము కల్పించి యున్నారు కావున పట్టణ ప్రజలు అందరు ఈ దిగువ తెలిపిన సేవలు ,అనగా 1)కొత్త ఆధార్ ఎన్రోలేమేంట్(0-18)సంవత్సరముల లోపు వారికీ 2)డాక్యుమెంట్స్ అప్డేషన్ 3) బయో మెట్రిక్ అప్డేషన్ 4) అడ్రస్ మరియు జిల్లా ల మార్పులు వంటి ఆధార్ సంబంధిత సేవలను ప్రభుత్వం వారు నిర్దేశించిన రుసుము చెల్లించి పై తెలిపిన సేవలు వినియోగించు కోనవలసినదిగా మున్సిపల్ కమీషనర్ పతి శ్రీహరి బాబు తెలిపారు. పాఠశాల విద్యార్థులతో కమిషనర్ మాట మంతి... తదనంతరం పాఠశాల విద్యార్థులతో ముఖాముఖి మాట మంతి జరిపారు అనంతరం పాఠశాల ఆవరణలోని మురుగు దొడ్లు,వంటగది, త్రాగు నీటి వసతిని పర్యవేక్షించారు. పరిసరాలను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉండేటట్టు పాఠశాల కమిటీ చొరవ చూపాలని ఉపాధ్యాయ ,ఉపాధ్యాయునీలు పిల్లలకు ఆహ్లాదకరమైన వాతావరణంలో పాఠ్యాంశాలు బోధించాలని, నాణ్యమైన భోజనం నాణ్యమైన భోజనం అందించాలని సూచనలు చేశారు.

## డ్వాక్రా సంఘాల ఆర్పిలతో సమీక్ష సమావేశం నిర్వహించిన : చైర్మన్ రఫాని

**త్వరలో ప్రత్తిపాటి ఆధ్వర్యంలో పట్టబద్రుల ఓటర్ నమోదు పై స్పెషల్ డ్రైవ్**





**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి అక్టోబర్ 22**
స్థానిక పురపాలక సంఘం కార్యాలయంలోని కౌన్సిల్ సమావేశ మందిరంలో పట్టణంలోని డ్వాక్రా సంఘాల రిసోర్స్ పర్సన్ లతో మున్సిపల్ చైర్మన్ షేక్ రఫానీ సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన మాజీమంత్రి వర్యులు స్థానిక శాసన సభ్యులు పత్తిపాటి పుల్లారావు ఆదేశాల మేరకు డ్వాక్రా సంఘాల రిసోర్స్ పర్సన్ లు ప్రభుత్వ లక్షలకు అనుగుణంగా విధులు నిర్వర్తించాలని అన్నారు, గతంలో డ్వాక్రా రుణాల మంజూరు పై రిసోర్స్ పర్సన్ ల పై వచ్చిన ఆరోపణలపై మాజీ మంత్రి వర్యులు ఆగ్రహం వ్యక్తం చేసిన మాట మీకు విదితమే,అటువంటి ఆరోపణలు రాకుండా డ్వాక్రా సంఘాల రిసోర్స్ పర్సన్ లు తమ విధులను సక్రమంగా నిర్వర్తించాలని సూచించారు. అదేవిధంగా పట్ట బద్రుల ఎన్నికలు వస్తున్నాయి కాబట్టి 2021 నాటికి డిగ్రీ పూర్తి అయిన వారు ఎవరైనా వారి ఓటు నమోదు చేసుకునే విధంగా రిసోర్స్ పర్సన్ ల పరిధిలోని డ్వాక్రా గ్రూపుల ఉన్న విద్యావంతులకు తమ ఓటు నమోదు చేసుకునే విధంగా అవగాహన కల్పించాలని తెలిపారు. త్వరలో పట్టణంలో మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు ఆధ్వర్యంలో పట్టబద్రుల ఓటర్ నమోదు పై స్పెషల్ డ్రైవ్ కార్యక్రమం చేపట్టనున్నట్లు మున్సిపల్ చైర్మన్ షేక్ రఫానీ తెలిపారు ఈ కార్యక్రమంలో మెప్మా సి ఓ లు మద్దూరి మల్లికార్జున రావు, శ్రీనివాసరావు, వనజ ,భూలక్ష్మి ,అషాలత తదితరులు పాల్గొన్నారు.

## సచివాలయాన్ని తనిఖీ చేసిన కమిషనర్ పతి శ్రీహరి బాబు



**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి అక్టోబర్ 22**
సచివాలయ సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని మున్సిపల్ కమిషనర్ శ్రీహరి బాబు సూచించారు. పట్టణంలోని కుమ్మరి కాలనీ రెండవ సచివాలయాన్ని మంగళవారం ఉదయం మున్సిపల్ కమిషనర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రిజిస్టర్ ను పరిశీలించి సచివాలయ సిబ్బందికి పలు సూచనలు చేశారు. ప్రతి ఒక్కరు తప్పనిసరిగా సమయపాలన పాటించాలని, పెండింగ్ సమస్యలు వెంటనే పరిష్కరించాలని అన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేసిన : ప్రత్తిపాటి



**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి అక్టోబర్ 22**
నియోజకవర్గంలోని పలువురు ముఖ్యమంత్రి సహాయ నిధి లబ్ధిదారులకు మంజూరైన చెక్కులను మాజీ మంత్రి వర్యులు, రాష్ట్ర పార్టీ ఉపాధ్యక్షులు ప్రత్తిపాటి పుల్లారావు అందించడం జరిగింది. చిలకలూరిపేట పట్టణానికి చెందిన పొన్నూరు శ్రీనివాసరావుకు 1,22,799,చిలకలూరిపేట మండలం పసుమర్తి గ్రామానికి చెందిన షేక్ గౌసు కు 67,000,కోమటినేనివారిపాలెం గ్రామానికి చెందిన మద్దాల సాంబశివరావు1,09,258, నాదెండ్ల మండలం చిరుమామిళ్ళ గ్రామానికి చెందిన షేక్ మస్తాన్ బీకి 20,000, నాదెండ్ల గ్రామానికి చెందిన కే. కిరణ్ కుమార్ కు 20,675, కొరివి రాజమ్మకు 2,17,200 తుబాడు గ్రామానికి చెందిన షేక్ ముబీనా కుమార్తె కు 1,20,000, సాతులూరు గ్రామానికి చెందిన బండారు వెంకట రమణకు 35,000, పాస్టం కళావతి కు 23,920, తూబాడు గ్రామానికి చెందిన షేక్ నజీర్ కు 20, 000అదే విధంగా నందిగం సుజన బాబు కు 45,000, చెన్ను వెంకట రమణకు 23,920 కి చెందిన చెక్కులను మంగళవారం నాడు అందించడం జరిగింది.

## దళిత కార్డు ఉంది కదా అని నోటికి హద్దు అదుపు లేకపోతే ఎలా.. మాదాసు భాను ప్రసాద్..

**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి అక్టోబర్ 22 :**



దళితులలో పుట్టినంత మాత్రాన చట్టాలకు ఎవరూ అతీతులు కారు అని, చట్టం ముందు ఎంతటి వారైనా సమానులే.. పరిధి దాటితే శిక్ష అరుహ్లే అని లోక్ సత్తా పార్టీ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్ మాదాసు భాను ప్రసాద్ అన్నారు. గత ప్రభుత్వంలో బోరుగడ్డ అనిల్ మీడియా ముందు ప్రతిపక్ష నాయకులను, వారి కుటుంబ సభ్యులను, మరి ముఖ్యంగా మహిళలను ఉద్దేశించి వాడిన పదజాలం ఏ రకంగానూ సమర్ధనీయం, క్షమారహం కాదని అని అన్నారు. గత ప్రభుత్వం, పోలీస్ అధికారులు తనని నియంత్రణ చేయలేకపోవడం, దేశంలో, రాష్ట్రంలో చట్టబద్ధ పాలన ఏ మేరకు ఉంది అనేది తెలియజేస్తుంది అని అన్నారు. అధికారం అండ చూసుకొని ఎమ్మెల్యేలను సైతం బెదిరించడమే కాకుండా నానా దుర్భాషలాడగలుగుతున్నారు అంటే వ్యవస్థ పట్ల వారికున్న నిర్లక్ష్యం ఏ పాటితో తెలియజేస్తుందని అన్నారు. మీడియాలోనూ, సోషల్ మీడియాలోనూ పరిదీ దాటి వ్యవహరించే వారికి ఇప్పటికైనా కనువిప్పు కలగాలని, అధికారం ఎవరికి శాశ్వతం కాదు అనే సత్యాన్ని గుర్తుతెరగాలని అన్నారు. పదేపదే పరిధి దాటి వ్యవహరించి బోరుగడ్డ అనిల్ అరెస్ట్ అనంతరం ఆయన భార్య కులం కార్డు వాడుకోవాలని చూడటం విచారకరమని అన్నారు.

## బ్యాడ్మింటన్ క్రీడాకారిణిని అభినందించిన ఎమ్మెల్యే బొజ

**శ్రీ కాళహస్తి - పెన్‌పవర్, అక్టోబర్ 22**
మంగళవారం రోజున శ్రీ కాళహస్తి పట్టణం లోని 16వ వార్డుకి చెందిన ఎంజీఎం స్కూల్ విద్యార్థి "షేక్ సనా ఫిర్దోస్" అండర్ 14 బ్యాడ్మింటన్ పోటీలలో మొదటి స్థానంలో గెలిచిన సందర్భంగా శ్రీ కాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి వారిని అభినందించి దుస్సాలువతో సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 28న మల్కీపురంలో జరుగు రాష్ట్ర స్థాయి పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి శ్రీకాళహస్తికి మంచి పేరు తీసుకురావాలని, అలాగే ఏ అవసరం ఉన్నా నేను సహాయం చేస్తానని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ కాళహస్తి ఐ టిడిపి ఇంచార్జ షేక్ ఖాధర్,మిర్జా, జయప్రకాశ్ పాల్గొన్నారు.



# గురువింద సామేత తీరులో రోజా విమర్శలు....

### నాడు మహిళలదాడులపై నోరు మెదపని రోజా

### జనసేన పార్టీ సెంట్రెల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి

### పవన్‌కళ్యాణ్‌పై రోజా విమర్శలను ఖండించిన బాలాజి

**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి అక్టోబర్ 22**
జగన్ ఐదేళ్ల పాలనలో మహిళలపై 2 లక్షల నేరాలు జరిగితే మహిళా మంత్రిగా ఉండి కూడా నోరు మెదపని వైసీపీ నాయకులు ఆర్‌కే రోజా జనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పై విమర్శలకు దిగడం సిగ్గుచేటని జనసేన పార్టీ సెంట్రెల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి మండి పడ్డారు. మంగళవారం ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో బాలాజి జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌పై మాజీ మంత్రి ఆర్‌కే రోజా చేసిన విమర్శలను ఖండించారు. ఐదేళ్ల జగన్ పాలనలో వైసీపీ కీచకుల కబంధ హస్తాల్లో మహిళలు, బాలికలు అనుభవించిన నరకం మరిచిపోలేదని, రోజా వ్యవహారం గురివిందసామేతను గుర్తు చేస్తుందని వెల్లడించారు.నిత్యం ప్రజాసేవలో ఉండి, రాష్ట్ర ప్రజల భవిష్యత్తు కోసం అహర్నిశలు పాటుపడుతున్న పవన్ కళ్యాణ్‌ను విమర్శిస్తే జనసైనికులు సహించరన్నారు.



**గత ఐదు సంవత్సరాల్లో రోజా చేసిందేమిటి ?**
వైసీపీ పాలనలో ఎమ్మెల్యేగా, మంత్రిగా రోజా ప్రజా సమస్యల విషయంలో ఎప్పుడూ స్పందించిన దాఖలాలు లేవని గుర్తు చేశారు. నాడు మహిళలపై నిత్యం దాడులు జరుగుతున్నా జబర్ దస్త్ కామెడీ షోకు జడ్జిగా ఆమె నిత్యం యమాబిజీగా ఉండేవారని గుర్తు చేశారు.తాను అధికారంలో ఉన్నసమయంలో ఏం చేశారో మరచిపోయి ఇప్పుడు చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ల షూట్ ల గురించి మాట్లాడటంతోనే రోజా తీరు తప్పులెన్నటమే తెలిసిన వారికి తమ తప్పులు కనిపించవని వేమన ఎప్పుడో చెప్పారని వెల్లడించారు. చంద్రబాబు అన్ స్టాపబుల్ టాక్ షో కోసం షూటింగ్ లో పాల్గొనడం, పవన్ కళ్యాణ్ సినిమాలలో నటించడం తప్పని ఆమె విమర్శిస్తున్నారని, . షూటింగ్ లలో పాల్గొనే వారికి రాజకీయాలెందుకని ప్రశ్నించారని, మరి గత ఐదేళ్లుగా రోజా చేసిందేమిటని బాలాజి ప్రశ్నించారు. . జగన్ ఐదేళ్ల పాలనలో మహిళలపై 2 లక్షల నేరాలు జరిగితే నోరు మెదపకుండా, ఇప్పుడు పవన్ కళ్యాణ్‌పై వేలెత్తి చూపుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.జగన్ తన పాలనలో రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో వెనకపడేసి గంజాయి, డ్రగ్స్, విషపూరిత మద్యంతో యువతను సైకోలుగా మార్చారని విమర్శించారు.రాష్ట్రంలో ఆడబిడ్డలపై అత్యాచారాలు, దాడులకు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డినే కారణమన్నారు.

**మహిళల భద్రతకు కూటమి ప్రభుత్వం చర్యలు...**
కూటమి ప్రభుత్వం మహిళా రక్షణకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని చెప్పారు. అనకాపల్లి జిల్లాలో బాలిక హత్య ఘటనలో నిందితుడిని పట్టుకోవడానికి 20 ప్రత్యేక బృందాలను ఏర్పాటుచేసిందని వెల్లడించారు. రాష్ట్రంలో ఇటీవల జరిగిన ఘటనలపై ముఖ్యమంత్రి ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ ఫాస్ట్‌ట్రాక్ కోర్టుల ఏర్పాటు ద్వారా దోషులకు కఠిన శిక్షలు పడేలా చర్యలు తీసుకునేందుకు చర్యలు తీసుకుంటున్నారని చెప్పారు. మహిళల భద్రత గురించి జగన్ ఏనాడైనా డిజిపితో మాట్లాడారా? అని ప్రశ్నించారు.

## హౌసింగ్ ఏ.ఈ.గా బాధ్యతలు చేపట్టిన శ్రీనివాసరావు



**కావలి పెన్ పవర్ అక్టోబర్ 22**

కావలి రూరల్ మండలం హౌసింగ్ ఏఈగా సిహెచ్ శ్రీనివాసరావు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన గతంలో కందుకూరు హౌసింగ్ ఏ.ఈ.గా విధులు నిర్వహిస్తూ ఇటీవల జరిగిన సాధారణ బదిలీలల్లో భాగంగా కందుకూరు నుండి కావలి రూరల్ మండలం హౌసింగ్ ఏ.ఈ.గా బాధ్యతలు చేపట్టారు.

## ప్రజలు సీజనల్ వ్యాధులు పట్ల అప్రమత్తంగా ఉండాలి

### మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్



**కనిగిరి ఆర్సీఇంచార్జ్, పెన్ పవర్ అక్టోబర్ 22**

కనిగిరి మున్సిపాలిటీలో ప్రస్తుతం వర్షాలు కురుస్తున్నందువల్ల వాతావరణ మార్పులతో సీజనల్ వ్యాధులు ప్రభలే అవకాశం ఉందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ అన్నారు. పట్టణంలోని ఇందిరాకాలనీలో మంగళవారం డ్రైడే కార్యక్రమంలో భాగంగా సచివాలయ సిబ్బందితో కలిసి మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ పర్యటించి వ్యాధుల పట్ల తీసుకోవలసిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఇళ్ళల్లో, పరిసర ప్రాంతాలలో ఎక్కువ రోజులు నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, నీరు నిల్వ ఉండడం వల్ల దోమల లార్వా వృద్ధి చెంది దోమలు వ్యాప్తి చెందుతాయి అన్నారు. డ్రైనేజీ కాలువల్లో మురుగునీరు నిల్వ ఉండకుండా ఎప్పటికప్పుడు శుభ్రపరిచి శానిటేషన్ కార్యక్రమాలు చేపట్టాలని సచివాలయ సిబ్బందిని ఆయన ఆదేశించారు. కార్యక్రమంలో అరుణోదర్, డా. నాయబ్ రసూల్, సానిటరీ కార్యదర్శి రహంతుల్లా, మేస్త్రి సుధాకర్, మున్సిపల్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## సీఐ భీమా నాయక్, ఎస్సై కిషోర్ బాబును మర్యాదపూర్వకంగా కలిసిన శ్రీ నారాయణస్వామి దేవస్థానం మాజీ చైర్మన్ పాములపాటి మాధవ ప్రసాద్

### బొల్లా నరసింహారావు, ఇర్రి కోటిరెడ్డి, డోలా శేషాద్రి




**పెన్ పవర్ పామూరు అక్టోబర్ 22**

స్థానిక సీఐ కార్యాలయం వద్ద సోమవారం సీఐ భీమా నాయక్ , ఎస్సై కిషోర్ బాబు, ను మర్యాదపూర్వకంగా కలిసిన శ్రీ నారాయణస్వామి మాజీ చైర్మన్ పాములపాటి మాధవ ప్రసాద్ , బొల్లా నరసింహారావు , ఇర్రి కోటిరెడ్డి . అనంతరం వారు సీఐ బీమా నాయక్ , ఎస్సై కిషోర్ బాబు కు శ్రీ నారాయణ స్వామి దేవస్థానం కు ఆహ్వానించిన . అనంతరం పాములపాటి మాధవ ప్రసాద్, బొల్లా నరసింహారావు శ్రీ నారాయణస్వామి చిత్రపటాన్ని శేషవస్త్రం ప్రసాదం అందజేశారు. ఈ సందర్భంగా వారు సీఐ మరియు ఎస్ఐ తో మాట్లాడుతూ కార్తీకమాసం లో శ్రీ నారాయణస్వామి నీ దర్శించు కోమని కోరడం జరిగినది. ఈ కార్యక్రమంలో లక్ష్మీ నరసాపురం ఎంపీటీసీ సభ్యులు బొల్లా నరసింహారావు, మాజీ ఎంపీటీసీ ఇర్రి కోటిరెడ్డి, పివి కృష్ణమోహన్, డోలా శేషాద్రి తదితరులు పాల్గొన్నారు.

## హెల్మెట్ ధారణతో ప్రాణ రక్షణ

### ఎస్సై శివ బసవరాజు

**త్రిపురాంతకం పెన్ పవర్ అక్టోబర్ 22**

త్రిపురాంతకం మండలంలో ఎస్సై శివ బసవరాజు ఆధ్వర్యంలో ఆంజనేయ స్వామి టెంపుల్ నందు వాహనదారులకి హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల్లో ప్రాణప్రాయం నుండి బయట పడేందుకు హెల్మెట్ ఏ విధంగా ఉపయోగపడుతుందో వాహనదారులకు వివరించారు. హెల్మెట్ ధరించి వాహనాలు నడపడం ద్వారా ప్రాణాలను కాపాడుకోవచ్చని ఆయన అన్నారు. ఎంతో మంది హెల్మెట్ లేక ద్విచక్ర వాహనాలు నడుపుతున్న వాహనదారులు తన ప్రాణాలను కోల్పోయిన వారు ఎంతో మంది ఉన్నారు న్నారు . అలాగే ద్విచక్ర వాహనాలు నడుపుతున్న వాహనదారులకు హెల్మెట్ తప్పనిసరి అని గుర్తు చేశారు. రోడ్డు నియమాలు తప్పనిసరిగా పాటించాలని కోరారు. ప్రతిరోజు ఏదో ఒక స్థలంలో ద్విచక్ర వాహనంపై పడి తమ విలువైన ప్రాణాలు పోగొట్టుకుంటున్నారన్నారు. వాహనదారులు మీ భద్ర కు మీరే కాపాడుకోవాలి .ఇంట్లో ఉన్న ప్రతి ఒక్కరు ముఖ్యమని మీ ప్రాణాలను కాపాడుకునేందుకు హెల్మెట్ అనేది కేవలం తక్కువ ధరకే వస్తుంది అన్నారు. ఈ విషయాలన్నీ వాహనదారుల భద్రత కోసం చెప్తున్నాను తెలుసుకోవాలన్నారు .ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# దొనకొండ ప్రాంత పారిశ్రామిక అభివృద్ధి దిశగా డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ అడుగులు

**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్ ఒంగోలు అక్టోబర్ 22**

కేంద్ర పౌర విమానాయనశాఖ మంత్రివర్యులు రామ్మోహన్ నాయుడు తో జరిపిన చర్చల్లో సానుకూలత మంగళగిరి సికే కన్వెన్షన్ లో మంగళవారం జరిగిన డ్రోన్ సమ్మిట్ లో దర్శి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సమ్మిట్ లో ముఖ్యఅతిథిగా హాజరైన గౌరవ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు మరియు మంత్రివర్యులు రామ్మోహన్ నాయుడు తో డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి దొనకొండ విమానాశ్రయం అభివృద్ధిపై చర్చించారు. విమానాశ్రయ నిర్మాణం సాధ్యా సాధ్యాలను వివరించారు. ఈ సందర్భంగా దొనకొండ వెనుకబడిన ప్రాంతమని, వలసలను నివారించే లక్ష్యంతో విమానాశ్రయానికి కేటాయించిన 354 ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని పారిశ్రామిక వాడగా అభివృద్ధి చేసేందుకు కృషి చేయాలని డాక్టర్ లక్ష్మి మంత్రి కి వివరించారు. ముఖ్యంగా పౌర విమానయాన అనుబంధ కేంద్రంగా వెనుకబడిన ఈ ప్రాంతాన్ని వినియోగించుకోవాలని ఈ విధంగా పారిశ్రామిక అభివృద్ధికి తోడ్పాటు అందించి యువతకు ఉపాధి కల్పించాలని ఆమె కోరారు. దర్శి ప్రాంత ప్రజల చిరకాల వాంచగా ఉన్న దొనకొండ ప్రాంత పారిశ్రామిక అభివృద్ధికి మన కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీని అమలు చేసేందుకు కృషి చేయాల్సిన అవసరాన్ని ఆమె వివరించారు. ప్రియతమ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు , ఉప ముఖ్యమంత్రి వర్యులు పవన్ కళ్యాణ్ , ఐటీ శాఖ మాత్యులు లోకేష్ బాబు ఈ మేరకు దర్శి ప్రాంత ప్రజల ఆకాంక్షలకనుగుణంగా దొనకొండ పారిశ్రామిక వాడ అభివృద్ధికి మాట ఇచ్చామని ఆమె వివరించారు. ఇప్పటికే ఈ ప్రాంతాన్ని అధికారులతో సమీక్షించి, ఒంగోలు పార్లమెంటు సభ్యులు పెద్దలు మాగుంట శ్రీనివాస రెడ్డి గారితో పరిశీలించి ఈ ప్రాంతా అభివృద్ధికి ప్రభుత్వపరంగా



తీసుకోవాల్సిన చర్యలపై చర్చించడం జరిగిందన్నారు. అనుకూలమైన ప్రభుత్వ భూమి 354 ఎకరాలు ఉందని యువ నాయకులు వెనకబడిన ప్రాంతాల బాధలు తెలిసిన డైనమిక్ మంత్రివర్యులు రామ్మోహన్ గారి తోనే సాధ్యమని డాక్టర్ లక్ష్మి అభిప్రాయపడ్డారు. అందుకే మన ప్రాంత పరిస్థితులపై గౌరవ మంత్రి గారికి తెలియజేయడం జరిగిందన్నారు. వెనుకబడిన దొనకొండ ప్రాంతం నుండి ప్రతి ఏడాది వందలాది మంది హైదరాబాద్, బెంగళూరు చెన్నై వలసలు వెళ్లి ఉపాధి పొందుతున్నారని వారికి జీవనోపాధి కల్పించే లక్ష్యంగా పారిశ్రామిక అభివృద్ధి అవసరమని అందుకు మీ వంతు సహకారం అందించాలని కోరారు. దొనకొండలో విమానాశ్రయ ప్రాంతానికి కేటాయించిన స్థలాన్ని అనుబంధ వర్క్ షాప్ గా వినియోగించుకొని పారిశ్రామిక అభివృద్ధికి తోడ్పాటు ఇవ్వాలని కోరారు. దీనిపై సానుకూలంగా స్పందించిన రామ్మోహన్ నాయుడు గారు దీనికి సంబంధించిన సంపూర్ణ నివేదికతో అధికారులతో కలిసి రావాలని కోరారు. మన కూటమి ప్రజా ప్రభుత్వంలో ప్రజల అవసరాలు తీర్చే లక్ష్యంగా ప్రభుత్వం అడుగులు వేస్తుందని ఆయన వివరించారు. ఆంధ్ర రాష్ట్రంలో వెనుకబడిన ప్రకాశం వంటి జిల్లాల అభివృద్ధికి ప్రధానమంత్రి వర్యులు నరేంద్ర మోడీ నిధులను కూడా కేటాయించిన విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. దొనకొండ ప్రాంత అభివృద్ధికి పౌర విమానయాన శాఖ మంత్రిగా ఎలా చేస్తే బాగుంటుంది, ఆ ప్రాంతానికి ఆ ప్రాంత ప్రజలకు మేలు జరుగుతుందో అధికారులతో చర్చించి నిర్ణయం తీసుకుందామని, త్వరలో ఇందుకు సంబంధించిన సమావేశాన్ని నిర్వహిద్దామని డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి కి మంత్రి రామ్మోహన్ నాయుడు హామీ ఇచ్చారు. దీనిపై డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ మాట్లాడుతూ దొనకొండ ప్రాంత పారిశ్రామిక అభివృద్ధికి వలసలు నివారించే లక్ష్యంగా యువతకు ఉపాధి అవకాశాలు పెంచే విధంగా మంత్రి సానుకూలంగా మాట్లాడడం దర్శి ప్రాంత ప్రజల తరఫున ఆయనకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఇది ఒక తొలి ప్రయత్నంగా ఆమె పేర్కొన్నారు, త్వరలో ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి తో కలిసి గౌరవ మంత్రివర్యులు రామ్మోహన్ నాయుడు గారితో దొనకొండ ప్రాంత పారిశ్రామిక వాడను ముందుకు తీసుకువెళ్లేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి స్పష్టం చేశారు. అవసరమైతే గౌరవ ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు తో విద్యాశాఖమాత్యులు లోకేష్ బాబు తో కూడా దొనకొండను పారిశ్రామిక కేంద్రంగా తీర్చిదిద్దే అందుకు కృషి చేస్తానని డాక్టర్ లక్ష్మి హామీ ఇచ్చారు.

# క్రీడాకారులకు రోటరీ క్లబ్ చేయూత

### సౌత్ జోన్లో బ్రాంజ్ మెడల్స్ సాధించిన చీరాల విద్యార్థులు

### జాతీయస్థాయి పోటీల్లో పాల్గొనేందుకు రూ.10 వేల ఆర్థిక సాయం



**చీరాల, అక్టోబర్ 22, పెన్ పవర్**

సామాజిక సేవా కార్య క్రమాలలో, రోటరీ క్లబ్ ముం దుంటుందని రోటరీ క్లబ్ అధ్య క్షులు అన్నారు.ఇటీవల నాగా ర్జున యూనివర్సిటీలో జరిగిన, సౌత్ జోన్ జాతీయస్థాయి క్రీడ లలో, చీరాల ప్రాంతానికి చెంది న యశ్వంత్ రాజు, మహాలక్ష్మి లు ఇద్దరు విద్యార్థులు పాల్గొ ని, బ్రాంజ్ మెడల్స్ సాధించిన సందర్భంగా, విజయం సాధిం చిన ఆ క్రీడాకారులను, మంగ ళవారం రోటరీ క్లబ్ సభ్యులు అభినందించారు.ఈ నేపథ్యం లో ఒడిస్సా రాష్ట్రంలోని భువ నేశ్వర్ లో,ఈ నెల 25 నుండి 29 వరకు, జరుగునున్న 39వ జాతీయ స్థాయి జూనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్ పోటీ లకు ఎంపికైన ఆ క్రీడాకారుల ను ప్రోత్సహిస్తూ, రోటరీ క్లబ్ సేవా కార్యక్రమాలలో భాగం గా, వారికి రూ.10 వేలు ఆర్థిక సాయం అందజేశారు. విద్యా ర్థుల పేదరికం రీత్యా, రోటరీ క్లబ్, వారి అవసరాలను గుర్తిం చి, వారికి చేయూతను అందిం చడం జరిగిందని క్లబ్ ప్రతినిధు లు తెలిపారు. విద్యార్థులలో నైపుణ్యాన్ని వెలికితీస్తూ, పత కాలు సాధించేలా, శిక్షణ ఇస్తు న్న, కోచ్ పులుగు ధనుంజయ శ్రీనివాసరెడ్డి ని అభినందించా రు.ఒడిస్సాలో జరిగే జాతీయ స్థాయి పోటీలలో కూడా, విజ యం సాధించి, చీరాల ప్రాంతా నికి మరింత పేరు ప్రతిష్టలు తీసుకురావాలని వారు ఆకాం క్షించారు. కార్యక్రమంలో రోటరీ క్లబ్ ప్రతినిధులు చందలూరి బాల వెంకటేశ్వరరావు, పోలు దాసు రామకృష్ణ, డా. ఇస్తర్ల బాబూరావు, బి.హేమంత్ కు మార్, దోగుపర్తి వెంకట సురే ష్, మామిడాల శ్రీనివాసరావు, చీరాల కృష్ణమూర్తి, జి.వై.ప్ర సాద్, శ్రీనివాసరావు తదితరు లు పాల్గొన్నారు.

# ప్రయాణికుల భద్రతే ఆర్టీసీ లక్ష్యం

### - డిపో మేనేజర్ సయనా బేగం



**కనిగిరి ఆర్సీఇంచార్జ్, పెన్ పవర్, అక్టోబర్ 22**

ప్రయాణికుల భద్రతే ఆర్టీసీ లక్ష్మణ్ కనిగిరి ఆర్టీసీ డిపోలో నూతనంగా బాధ్యతలు చేపట్టిన డిపో మేనేజర్ మహమ్మద్ సయనా బేగం (ఎఫ్ఎసీ ) అన్నారు. మంగళవారం జరిగిన విలేకరుల సమావేశంలో డిపో మేనేజర్ సయనా బేగం మాట్లాడుతూ సంస్థలో తిరుగుతున్న బస్సు సర్వీస్ ల గురించి, ప్రయాణికులకు అందించే సౌకర్యాల గురించి వివరించారు. ప్రయాణికులకు మంచి సౌకర్యాలు అందించడానికి విలేకరుల నుండి సలహాలు తీసుకున్నారు. ప్రయాణికులకు కనిగిరి నుండి ఒంగోలుకు అదనపు సర్వీసు లు తిప్పాలని, మంచి నీటి సౌకర్యం, మౌలిక సదుపాయాలు మెరుగుపరచాలని సూచించారు. ఉన్నత అధికారులకు విషయాలు తెలియపరచి డిపో అభివృద్ధి కి కృషి చేస్తామన్నారు. ప్రమాదల నివారణకు తీసుకుంటున్న చర్యల గురించి అడుగగా ప్రమాదాల నివారణకు, ప్రయాణికులకు ఉద్యోగుల భద్రతకు సంస్థ చేపట్టిన చర్యలు గురించి ఆమె వివరించారు. అలాగే స్పెషల్ హైయర్ సర్వీసుల గురించి వివరిస్తూ కార్తీక మాసంలో భక్తుల సౌకర్యార్థం కనిగిరి డిపో నుండి పంచారామాలు అమరావతి,పాలకొల్లు, భీమవరం,ద్రాక్షారామం, సామర్లకోటకు సర్వీస్ లు కల్పించామని ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నవంబర్ నెలలో ప్రతి ఆదివారం పంచారామాలకు,అరుణాచలం కు కనిగిరి నుండి ప్రత్యేకంగా బస్సులు నడుపుతున్నట్లు తెలియజేశారు. అలాగే శుభకార్యాలకు పెళ్లిళ్లకు తక్కువ ఖర్చుతో మెరుగైన సౌకర్యాలతో బస్సులు అద్దె ప్రాతిపదిక పై ఇవ్వబడునని తెలిపారు. కార్యక్రమంలో ఆర్టీసీ ఆఫీస్ సూపర్డెంట్ రాణి తదితరులు పాల్గొన్నారు.

# భూ ఆక్రమణలపై ఉక్కు పాదం మోపుతాం

### పొదిలి పోలీసు సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు

**పొదిలి, పెన్ పవర్ అక్టోబర్ 22**

పొదిలి ప్రాంతంలో ఎటువంటి భూఆక్రమణలు జరిగిన అటువంటి వారిపై ఉక్కు పాదం మోపుతామని పొదిలి పోలీసు సర్కిల్ ఇన్స్పెక్టర్ టి వెంకటేశ్వర్లు హెచ్చరించారు మంగళవారం సాయంత్రం ఆయన పొదిలి పోలీస్ స్టేషన్ లో విలేకరుల సమావేశంలో మాట్లాడారు ఈ సందర్భంగా సీఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ భూ ఆక్రమణల సందర్భంగా ఇటీవల మాదిరెడ్డిపాలెం మాజీ సర్పంచ్ ఓంకార్ పై జరిగిన హత్యాయత్నం సంఘటనపై ప్రత్యేక దృష్టి సారించి దర్యాప్తు జరుపుతున్నామన్నారు ఓంకార్ పై భూ వివాదం కారణంగా హత్యాయత్నానికి పాల్పడిన పోల రమేష్ కోసం ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టామని సీఐ వెంకటేశ్వర్లు చెప్పారు ఓంకార్ హత్యాయత్నం కేసులో నిందితుడైన రమేష్ ఆచూకీ ఎవరికైనా తెలిస్తే, తమకు సమాచారం అందించాలని ఆయన కోరారు ప్రజలు కూడా సరైన పత్రాలు లేకుండా స్థలాలు పొలాలు కొనుగోలు చేయవద్దని సీఐ వెంకటేశ్వర్లు సూచించారు అలాగే భూ దందాలకు పాల్పడే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని, అధిక వడ్డీలు వసూలు చేసే వారిపై కూడా చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ వెంకటేశ్వర్లు హెచ్చరించారు సమావేశంలో పొదిలి పోలీసు సబ్ ఇన్స్పెక్టర్ వివేమన కూడా పాల్గొన్నారు.




## టీడీపీ సభ్యత్వంతో ప్రతి ఒక్కరికి భరోసా 5 లక్షల ప్రమాదభీమా

**గిద్దలూరు పెన్ పవర్ అక్టోబర్ 22**



తెలుగుదేశం పార్టీ సభ్యత్వం ప్రతి ఒక్కరికి భరోసా కల్పిస్తుందని గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోకరెడ్డి పేర్కొన్నారు మంగళవారం నాడు ఆయన మాట్లాడుతూ రూ 100 ల సభ్యత్వం తీసుకుంటే 5 లక్షల ప్రమాద భీమా వర్తిస్తుందని కాకుండా 10 వేల రూపాయలు మట్టి ఖర్చుల క్రింద తెలుగుదేశం పార్టీ అందిస్తుందన్నారు.ప్రతి తెలుగుదేశం పార్టీ కార్యకర్త తమ కుటుంబసభ్యులకు ఈ సభ్యత్వం తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రతి టిడిపి నాయ కులు ,కార్యకర్తలు, అభి మానులు, అనుబంధ సంఘాల, సభ్యత్వ నమోదు కు విశేషకృషి చేయాలన్నారు.

## బదిలీపై వెళ్లిన పశువైద్యాధికారి సుధానిది దంపతులకు ఘనసన్మానం



**పలమనేరు అక్టోబరు 22, (పెన్ పవర్)**

నియోజకవర్గ పరిధిలో గత ఏడేళ్లకు పైగా పలమనేరు ఏవిహెచ్ పరిధిలోని కీలపట్ల, గంగవరం,పెద్దపంజాని మండలాల్లో ప్రధాన పశు వైద్యాధికారిగా సుధానిది తమ విధి నిర్వహణలో మంచిసేవలు అందించి పలువురు అధికారులు మరియు ప్రజల నుండీ ఎన్నోమన్ననలు పొందారు.అంతే కాకుండా ఆయన చేసిన సేవలను గుర్తించిన ప్రభుత్వం ఉత్తమ వైద్యాధికారిగా గుర్తించి పలుసార్లు అవార్డులు ఇచ్చి సత్కరించింది. కాగా ఆయన గత నెలలో అసిస్టెంట్ డైరెక్టర్ గా ప్రమోషన్ పై పుట్టపర్తి వెళ్ళిన సందర్భంగా మంగళవారం గంగవరం నందు ఓ ప్రైవేటుఫంక్షన్ హాల్లో ఆయనకు అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమంలో సుధానిది దంపతులకు దుశ్శాలువలు కప్పి పూలమాలలు వేసి ఘనంగా సత్కరించారు. అనంతరం ఆయన విధినిర్వహణలో పలువురు రైతులకు మరియు వ్యక్తులకు చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమానికి వచ్చిన ప్రముఖుల నుద్దేశించి వైద్యాధికారి సుధానిది మాట్లాడుతూ.. ఈ పలమనేరు ప్రాంతంలో అతి కొద్ది సంవత్సరాలు మాత్రమేవిధులు నిర్వహించినా కానీ ఎంతో మంది ఆత్మీయులను సంపాదించామన్న సంతృప్తి కలిగిందని, అలాగే ఇక్కడి వాతావరణాన్ని కూడా మరచిపోలేనని అన్నారు. తప్పనిసరి పరిస్థితుల్లో బదిలీపై పుట్టపర్తికి వెళ్లాలసిఉన్నా ఇక్కడి వ్యక్తుల అభిమాన, ఆత్మీయతను మరచిపోలేనని అన్నారు.

## పెన్ పవర్ వార్తకు స్పందించిన నగర పంచాయతీ అధికారులు

**గిద్దలూరు పెన్ పవర్ అక్టోబర్ 22**

గిద్దలూరు పట్టణంలోని నల్లబండ బజార్ లో ఇటీవల కాలంలో సగిలేరు పంట కాలువలో పూడిక చెత్తాచెదారం ను తొలగించి రోడ్లపై అలానే వేశారు. దీనిపై పెన్ పవర్ లో వార్తా కథనం ప్రచురితం అయింది దీనిపై నగర పంచాయతీ కమిషనర్ వెంకట దాస్ స్పందించి వెంటనే సంబంధించిన కాంట్రాక్టర్ తో మాట్లాడి రోడ్డుపై పడేసిన పూడిక చెత్తాచెదారం జెసిబిలు సహాయంతో తొలగించేందుకు చర్యలు చేపట్టారు.



# విద్యలోనే కాదు.. క్రీడల్లోనూ సెయింట్ ఆన్స్ యే మేటి

## జేఎన్టీయూ కాకినాడ యూ నివర్సిటీ ఫిజికల్ డైరెక్టర్, ఇంటర్ కాలేజ్ టోర్నమెంట్ సెక్ర టరీ డాక్టర్ జి.పి.రాజు

### అద్యంతం ఉత్కంఠ భరితం గా సాగిన తైక్వాండో పోటీలు







**వేటపాలెం, అక్టోబర్ 22, పెన్ పవర్**

విద్యలోనే కాదు.., క్రీడ ల్లోనూ సెయింట్ ఆన్స్ కాలేజీ యే మేటి అని,సెయింట్ ఆన్స్ కళాశాల నుండి ప్రతి సంవత్స రం, ప్రతిభగల ఉత్తమ క్రీడాకా రులు, యూనివర్సిటీ స్థాయి లో సెలెక్ట్ అవుతూనే ఉంటార ని, గత సంవత్సరం వాలీబాల్ క్రీడల్లో 58 కళాశాలలు పాల్గొం టే, మొదటి స్థానంలో సెయిం ట్ ఆన్స్ కళాశాల నిలిచిందని, కళాశాల యాజమాన్య ప్రతిని ధుల ప్రోత్సాహం ప్రశంసనీయ మని, జేఎన్టీయూ కాకినాడ యూనివర్సిటీ ఫిజికల్ డైరెక్టర్, ఇంటర్ కాలేజ్ టోర్నమెంట్ సెక్ర టరీ డాక్టర్ జి.పి.రాజు, కళాశా ల యాజమాన్య ప్రతినిధులను అభినందించారు. యూనివర్సి టీ ఉత్తర్వుల మేరకు, కళాశా ల సెక్రటరీ వనమా రామకృష్ణా రావు, కరస్పాండెంట్ శ్రీమంతు ల లక్ష్మణరావు ఆదేశాలతో, ప్రిన్సిపాల్ డాక్టర్ కె. జగదీష్ బాబు పర్యవేక్షణలో, కళాశాల వ్యాయామ ఉపాధ్యాయుడు అన్నం శ్రీనివాసరావు ఆధ్వర్యం లో, నిర్వహించిన తైక్వాండో పోటీలకు, ముఖ్యఅతిథిగా జేఎన్టీయూ కాకినాడ యూని వర్సిటీ ఫిజికల్ డైరెక్టర్, ఇంట ర్ కాలేజ్ టోర్నమెంట్ సెక్రటరీ డాక్టర్ జి.పి.రాజు పాల్గొన్నా రు. ఈ సందర్భంగా డాక్టర్ జి. పి.రాజు మాట్లాడుతూ, జెఎ న్టియు యూనివర్సిటీ, క్రీడలకు ప్రాధాన్యత ఇస్తుందన్నారు. గతంలో స్పోర్ట్స్ అండ్ వెల్ నె స్ కింద, విద్యార్థులకు 0.5 క్రెడిట్స్ ఇవ్వడం జరిగిందని, ఈ సంవత్సరం నుండి 1.5 క్రెడిట్స్ గా పెంచబోతున్నార న్నారు. సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నా లజీ లో, జె.ఎన్.టి.యూ.కె. ఆధ్వర్యంలో, అంతర్ కళాశాల ల పోటీలతో పాటు, యూనివ ర్సిటీ టీమ్ సెలక్షన్స్ నిర్వహిస్తు న్నట్లు, కళాశాల ప్రిన్సిపాల్ డా క్టర్ కె.జగదీష్ బాబు తెలిపా రు. తమ కళాశాలలో విద్యతో పాటు, క్రీడల్లో విద్యార్థులకు ప్రోత్సాహం, లభిస్తుందని తెలి పారు. ఇటీవల జరిగిన క్రీడల్లో తమ విద్యార్థులు, యూనివర్సి టీస్థాయిలో సెలెక్ట్ అవటమే కా కుండా, తమ కళాశాల ఎం.బీ. ఏ. విద్యార్థి ఖాజావలి, కామన్ వెల్త్ క్రీడల్లో గోల్డ్ మెడల్ సాధిం చడం జరిగిందన్నారు. విశిష్ట అతిధి గా చీరాల రూరల్ సిఐ శేషగిరిరావు, గౌరవ అతిధిగా వేటపాలెం ఎస్ఐ.వెంకటేశ్వర్లు హాజరయ్యారు. విశిష్ట అతిధి చీరాల రూరల్ సి.ఐ. శేషగిరి రావు మాట్లాడుతూ, స్పోర్ట్స్ లో పాల్గొనే విద్యార్థులు, శారీ రక దృఢత్వాన్ని కలిగి, మనోధై ర్యంతో ఉంటారన్నారు.స్పోర్ట్స్ సర్టిఫికెట్స్ పొందిన వాళ్లకు, ప్రభుత్వ ఉద్యోగ అవకాశాలు ఎక్కువగా ఉంటాయని తెలి పారు. అనంతరం తైక్వాండో పోటీలను ప్రారంభించారు. క్రీడ ల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి, దేశ స్థాయిలో పాల్గొనే సామ ర్థ్యాన్ని పెంచుకోవాలన్నారు. కార్యక్రమంలో అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్ ఆర్.వి.రమణమూర్తి, వివిధ విభాగాధికారులు, జేఎ న్టీయూ యూనివర్సిటీ కోచ్ బి.ధనేశ్వరరావు, తైక్వాండో ఇన్ స్ట్రక్టర్ ఎన్.తులసి, ప్రకా శం జిల్లా తైక్వాండో అసోసియే షన్ ప్రతినిధి సయ్యద్ సలావు ద్దీన్, షేక్ అబ్దుల్ సలాం, ము ఖేష్, ఏ.అఖిల్ లు పరిశీలకు లుగా పాల్గొన్నారు.

## ఉచిత వినికిడి యంత్రాలతో మేలు



**ఒంగోలు పెన్ పవర్ అక్టోబర్ 22**

రాష్ట్రీయ బాల స్వాస్త కార్యక్రమం (ఆర్.బి.ఎస్.కె)దీనదయాళ్, శ్రవణ ఫౌండేషన్ ద్వారా జిల్లాలో వినికిడి సమస్యలతో బాధపడుచున్నవారికి ఉచిత వినికిడి యంత్రాలు ఇస్తున్నామని,జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ సురేష్ కుమార్,డాక్టర్ భగీరధి యన్.సి.డి నోడల్ అధికారి తెలిపారు.జిల్లా వైద్య ఆరోగ్యశాఖవారి ఆధ్వర్యములో,స్వచ్ఛంద సంస్థల ద్వారా ప్రకాశం జిల్లా ఒంగోలు ప్రభుత్వ ఆసుపత్రి (క్యాజువాలిటీ మిద్దిమీద )శుక్రవారం నిర్వహిస్థామన్నారుఈ కార్యక్రములో ఉచిత వినికిడి యంత్రాలు అవసరమైన వారికీ ఉచితముగా ఇవ్వబడునని ఈ కార్యక్రమునకు హాజరుఅగువారు తప్పనిసరిగా రేషన్ కార్డు జీరాక్స కాపి.ఆధార్ కార్డు జీరాక్స్ కాపి,రెండు పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు,గతములో వినికిడి పరీక్ష చేయుంచుకున్న వారు వారి రిపోర్ట్స్ తీసుకొని రావలని తెలిపారు.పైన తెలిపిన 4 రకముల పత్రములు తప్పనిసరిగా ఉండవలెనన్నారు.ఈ ఉచిత వినికిడి యంత్రాలు కావాల్సిన వారు ముందుగా ఉదయం 9 గం నుంచి సాయంత్రం 4 గం మధ్యలో డి.ఇ.ఐ.సి,ఒంగోలు :08592 223355.

రాము : 9959286963 – చాంద్ బేగం: 9490266602 ఫోన్ చేసి పేరు నమోదు. చేసుకోవాలన్నారు.

# ఎస్సీ ఎస్టీ కేసుల రిలీఫ్ ఫండ్ ఎక్కడ

## డిమాండ్ 50 కోట్లు - ప్రభుత్వం ఇచ్చింది 5 కోట్లు -హత్య, అత్యాచారం, బలవన్మరణం,మంత్లీ పెన్షన్ కేసులకు కూడా చాలదీ రిలీఫ్

### ప్రకాశం జిల్లాకు 55.60 లక్షలు 2022లో కేసులకు కూడా చాలని రిలీఫ్ -దళిత నేత నీలం నాగేంద్ర రావు

**ఒంగోలు పెన్ పవర్ అక్టోబర్ 22**

రాష్ట్రంలో ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ కింద నమోదైన కేసుల్లో బాధితులకు 50 కోట్ల రూపయలు చెల్లించాల్సి ఉండగా, కూటమి ప్రభుత్వం కేవలం 5 కోట్ల రూపాయలు విడుదల చేసి చేతులు దులుపుకుందని,దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు నీలం నాగేంద్రరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం ఒంగోలులోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నాగేంద్ర మాట్లాడుతూ . ఎన్నికల కారణంగా ఎస్సీ ఎస్టీ కేసుల్లో 9 నెలలుగా రిలీఫ్ గ్రాంటు రాలేదన్నారు.నిజానికి ఎస్సీ ఎస్టీ కేసుల్లో బాధితులకు ఏడు రోజుల్లో రిలీఫ్ ఇవ్వాల్సి ఉందన్నారు.అయితే మోడీ, చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ప్రభుత్వం ఏర్పడి 5 నెలలవుతున్నా,ఎస్సీ ఎస్టీల రిలీఫ్ బిల్లుల మంజూరు చేయలేదన్నారు.తాను, మరికొందరు దళిత నాయకులు ఫైనాన్స్ సెక్రటరీ పీయూష్ కుమార్ ని,చీఫ్ మినిస్టర్ ప్రిన్సిపల్ సెక్రటరీ కన్నబాబుని సెక్రటేరియట్లో కలిసి,ఎస్సీ ఎస్టీ కేసుల రిలీఫ్ బిల్లుల క్లియరెన్స్ కు నిధులు మంజూరు చేయాలని కోరామన్నారు.రాష్ట్రంలో 50 కోట్ల రూపాయలు అవసరత ఉందని,మొదటగా 50 శాతం నిధులు అంటే 25 కోట్లు విడుదల చేస్తామని ఫైనాన్సు సెక్రటరీ పియుష్ కుమార్ హామీ ఇచ్చారన్నారన్నారు. కానీ కేవలం 10 శాతం నిధుల్ని మంజూరు



చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారని నాగేంద్ర ఆవేదన వ్యక్తం చేశారు.ఎస్సీ ఎస్టీలు హత్య,అత్యాచారం, బలవన్మరణంకు గురైతే హతుల/మృతుల కుటుంబ సభ్యులకు, బాధితులకు ఒక్కొక్కరికి 8 లక్షల 25 వేల రూపాయల రిలీఫ్ ఇవ్వాల్సి ఉందన్నారు.పల్నాడు జిల్లాకు కేవలం 5.41 లక్షల రూపాయలు మాత్రమే కేటాయించారని,ఈ మొత్తంతో ఏ ఒక్క (హత్య, అత్యాచారం, బలవన్మరణం) కేసులో కూడా రిలీఫ్ ఇచ్చే పరిస్థితి లేదన్నారు.రాష్ట్రంలో సత్యసాయి జిల్లాకు అత్యధికంగా 75.30 లక్షలు, అత్యల్పంగా పల్నాడు జిల్లాకు 5.41 లక్షలు మంజూరు చేశారన్నారు.సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి సొంత జిల్లా ప్రకాశంకు ఐదు కోట్ల రూపాయలు ఇవ్వాల్సి ఉండగా, కేవలం 55.60 లక్షలు మాత్రమే మంజూరు చేశారన్నారు.బాపట్ల జిల్లాకు 26 లక్షలు శాంక్షన్ అయిందన్నారు.ప్రభుత్వం ఏర్పడి 5 నెలలు గడిచినా, ముఖ్యమంత్రి అధ్యక్షతన ఎస్సీ ఎస్టీ స్టేట్ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సమావేశం జరగలేదన్నారు. ఒక ప్రకాశం జిల్లాకే ఇవ్వాల్సిన అయిదు కోట్ల రూపాయలను రాష్ట్రం మొత్తానికి సర్దుబాటు చేశారన్నారు. ప్రకాశం జిల్లాకు ఇచ్చిన డబ్బులతో 2022 లో నమోదైన మొత్తం కేసులకు కూడా రిలీఫ్ సర్దుబాటు చేసే పరిస్థితి లేదన్నారు. ఎస్సీ ఎస్టీ కేసుల్లో బాధితులకు ఇచ్చే రిలీఫ్లో 50 శాతం నిధుల్ని కేంద్ర ప్రభుత్వం సమకూరుస్తుందని,రాష్ట్ర ప్రభుత్వం మిగిలిన 50 శాతం నిధులు ఇస్తే సరిపోతుందన్నారు.కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే రిలీఫ్ నిధులు మంజూరు చేసినా, ఎస్సీ ఎస్టీలకు సంబంధించిన నిధులు కావడంతో కూటమి ప్రభుత్వం మ్యాచింగ్ గ్రాంట్ ఇవ్వకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించిందన్నారు. కూటమి ప్రభుత్వం ఎస్సీ ఎస్టీ కేసుల్లో బాధితులకు ఇవ్వాల్సిన 45 కోట్ల రూపాయల నిధుల్ని వెంటనే విడుదల చేయాలని నీలం నాగేంద్రరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## బాల కార్మికులను బడికి పంపిస్తాం

**ఒంగోలు పెన్ పవర్ అక్టోబర్ 22**

బడికి వెళ్లాల్సిన బాలలను పనిలో పెట్టుకున్న యజమానులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఉప కార్మిక కమిషనర్ గాయత్రి దేవి అన్నారు.పాన్ ఇండియా చైల్డ్ లేబర్ స్పెషల్ డైవ్ లో భాగంగా జిల్లా కలెక్టర్ ఎ.తమిమ్ అన్సారియా ఆదేశాల మేరకు ప్రకాశం జిల్లా ఉప కార్మిక కమిషన్ ఏ గాయత్రీ దేవి ఆధ్వర్యంలో బాల కార్మికుల నిర్మూలన కొరకు ఒంగోలు టాస్క్ ఫోర్స్ వారి ఆధ్వర్యంలో విస్తృత తనిఖీలు చేపట్టారు. సహాయ కార్మిక అధికారి ఎలిచిబెత్తెమ్మ ఆధ్వర్యంలో విఐపి రోడ్ గాంధీ రోడ్ సౌత్ బైపాస్ నందు నలుగురు బాల కార్మికులను గుర్తించి వారిని పని నుండి విముక్తి కలిగించి వాటితో పని చేయిస్తున్న యజమానులపై కేసులు నమోదు చేస్తామని ఆమె తెలిపారు.16 సంవత్సరాల లోపు పిల్లలతో పని చేయిస్తే వారిని బాల కార్మికులుగా గుర్తించి,వారితో పనిచేస్తున్న వారిపై కేసులు పెడతామని,చట్టపరమా చర్యలు తీసుకుంటామని, 16 సంవత్సరాల లోపు పిల్లలు బడిలో ఉండాలని జిల్లా ఉప కార్మిక కమిషనర్ ఏ గాయత్రి దేవి తెలిపారు.ఈ కార్యక్రమంలో కార్మిక శాఖ అధికారులు పోలీస్ శాఖ సోషల్ వెల్ఫేర్ శాఖ డి ఎల్ ఎస్ ఏ శిశు సంక్షేమ శాఖ ఇతర లైన్ డిపార్ట్మెంట్ అధికారులు పాల్గొన్నారు.






## అక్కాయిపాలెం జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలకు పబ్లిక్ అడ్రె సింగ్ సిస్టమ్ అందజేత



**వేటపాలెం, అక్టోబర్ 22,పెన్ పవర్**

వేటపాలెం మండలం, అక్కాయపాలెం జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలకు, బత్తుల స ర్వీస్ ట్రస్ట్ చీరాల వ్యవస్థాపకు లు, విశ్రాంత ప్రిన్సిపాల్ బత్తు ల బ్రహ్మ రెడ్డి రు. 8వేలు, పాఠ శాల ఉపాధ్యాయులు బిట్రా అనురాధ రు.5300/–, గాదె శ్రీనివాసరెడ్డి రు.5300/– లు ఆర్థిక చేయూతను అందించి, ముగ్గురు కలసి, పాఠశాల విని యోగార్థం, అహుజా కంపెనీ వారి అప్డేటెడ్ టెక్నాలజీ సౌక ర్యం కలిగిన, ఒక "పబ్లిక్ అడ్రె స్సింగ్ సిస్టమ్"ను అందజేశా రు. కార్యక్రమంలో ప్రధానోపా ధ్యాయులు భవనం బద్రిరెడ్డి మాట్లాడుతూ, దాతల దాతృ త్వాన్ని అభినందిస్తూ, దాతలు ఇచ్చిన ప్రతి వస్తువును, భవి ష్యత్ లో జాగ్రత్తగా వినియోగి స్తామని, ఈ సిస్టమ్ పాఠశాల జరిగే రోజు, ప్రార్థన నిర్వహణ, చిన్న చిన్న కల్చరల్ యాక్టివి టీలు, సభలు, సమావేశాల నిర్వహణలో, ఎంతో ఉపయు క్తంగా ఉంటుందని, విద్యార్థి లకు, ఉపాధ్యాయులకు సూ చించారు. బత్తుల బ్రహ్మ రెడ్డి మాట్లాడుతూ, మా వియ్యంకు లు బద్రిరెడ్డితో ఉన్న చనువు తో, పాఠశాలకు పబ్లిక్ అడ్రె స్సింగ్ సిస్టమ్ కు, చేయూత ను ఇవ్వడం చాలా ఆనందం గా ఉందన్నారు. ఉపాధ్యాయు లు అనురాధ, శ్రీనివాసరెడ్డి లు మాట్లాడుతూ, తాము ఈ సిస్ట మ్ ఇవ్వడంలో భాగస్వాము లం కావడం, చాలా సంతోషం గా ఉందన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు జయరావు అంజమ్మ, బాలసుబ్రమణ్యం, ఖమరున్నిసా బేగం, విద్యార్థు లు తదితరులు పాల్గొన్నారు.

## పేకాట ఆడుతున్న ఐదుగురు అరెస్ట్



**బేస్తవారిపేట,పెన్ పవర్ అక్టోబర్ 22**

బేస్తవారిపేట మండలంలోని చేట్టిచెర్ల గ్రామం పంట పొలాల్లో పేకాట ఆడుతున్న స్థావరంపై బేస్తవారిపేట ఎస్ఐ రవీంద్రారెడ్డి మరియు పోలీసులు మంగళవారం దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో పేకాట ఆడుతున్న ఐదుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్దనున్న 2020 రూపాయల నగదును స్వాధీనం చేసుకున్నారు. వారిని బుధవారం కోర్టులో హాజరు పరచన్నట్లు ఎస్సై రవీంద్రారెడ్డి తెలిపారు. మండలంలో ఎక్కడైనా కోడిపందాలు, పేకాట, గంజాయి, అక్రమమద్యం, నాటు సారా లాంటి అసాంఘిక కార్యక్రమాలకు ఎవరు పాల్పడిన వారిని ఉపేక్షించేది లేదని, చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు ఎవరైనా పాల్పడితే ఆయా గ్రామస్తులు తమకు సమాచారం అందించాలని, తమకు సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామని ఎస్సై రవీంద్రారెడ్డి తెలిపారు.

## ప్రకాశం జిల్లా జడ్పీ సర్వసభ్య సమావేశంలో ముత్తుముల గళం

**గిద్దలూరు పెన్ పవర్ ఆక్టోబర్ 22**

మంగళవారం నాడు ఒంగోలులోని జిల్లా జడ్పీ సర్వసభ్య సమావేశంలో గిద్దలూరు పజావాణిని విపించి పరిస్కారం కోరారు . ఏ అధికార సమావేశం జరిగి న ఎమ్మెల్యే అశోకరెడ్డి తన ప్రజా గళాన్నీ విపించి సమస్యల ఏకరువు పెట్టి ఆసమస్యల పరిస్కారం కోరుతున్నారు ఇందులోభాగంగా మంగళవారం జడ్పీ సర్వసభ్య సమావేశంలో ప్రసంగిస్తూ చిన్నపాటి వర్షానికి నూతనంగా నిర్మించిన గిద్దలూరు ప్రభుత్వ వైద్య శాల ఏపాటి వర్షం కురిసినా లీక్ అవుతుందని పలితంగా పేషట్లు ,డాక్టర్లు ఇబ్బందులు పడుతున్నారని– నాణ్యత లోపంతో గత ప్రభుత్వంలో కాంట్రాక్టర్ ఆసుపత్రి నిర్మాణం చేపట్టారని కాంట్రాకర్ పై అధికారులు చర్యలు తీసుకోవాలని... అదే కాంట్రాక్టర్ తో ఆసుపత్రి మరమ్మతులు చేపట్టేలా చర్యలు తీసుకోలాన్నారు. –కలెక్టర్ కుడా ఆసుపత్రిని విజిట్ చేశారు... ఎటువంటి మార్పు లేదని గిద్దలూరు ప్రభుత్వ ఆసుపత్రిలో అంబులెన్సుకి కొత్త గా డ్రైవర్ కేటాయించాలని కోరారు. ఇక కొద్ది ప్రస్తుత అంబులెన్సు డ్రైవర్ రెండు నెలలో రిటర్డ్ అవుతున్నారన్నారు– ప్రభుత్వ ఆసుపత్రిలో బ్లెడ్ కొరత ఉందని అధికారులు దృష్టి సారించి ఆసుపత్రిలో బ్లెడ్ నిల్వలు పెంచాలన్నారు– మరో మత్తు డాక్టర్ ని గిద్దలూరు ఆసుపత్రికి కేటాయించాలని విన్నవించారు– ఆసుపత్రిలో డాక్టర్స్ కొరత ఉందని డిప్యుటేషన్ వెళ్లిన డాక్టర్స్ ను మళ్ళీ గిద్దలూరు లో విధులు నిర్వహించే విదంగా అధికారులు చూడాలన్నారు.



## భూములు సర్వే జరిగిన గ్రామాల్లో 24వ తేదీ నుండి గ్రామసభలు

### బెస్తవారిపేట తాసిల్దార్ జితేంద్ర కుమార్

**బెస్తవారిపేట, పెన్ పవర్ అక్టోబర్ 22**

మండలంలోని గతంలో భూములు రీ సర్వే చేసిన టువంటి గ్రామాలలో ఈనెల 24వ తేదీ నుండి వచ్చే నెల మూడో తేదీ వరకు గ్రామ సభలో నిర్వహించబడుతుందని బేస్తవారిపేట తాసిల్దార్ జితేంద్ర కుమార్ తెలిపారు. 24వ తేదీ నేకునంబాదు ,26వ తేదీ పి వీ పురం, 29వ తేదీ చింతలపాలెం, నవంబర్ 5 తేదీ సలకలవీడు రెవిన్యూ పరిధిలోని దాతర్ల కిష్టాపురం, నవంబర్ 7 తేదీన పాపాయిపల్లి గ్రామ సచివాలయాల పరిధిలో గ్రామ సభ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ గ్రామ సభలో గతంలో భూ సర్వేలో భూ యజమానులకు సంబంధించిన భూముల కొలతల లో ఏమైనా పొరపాట్లు జరిగి ఉంటే ఈ గ్రామ సభ ద్వారా రైతులు తెలియజేయాలన్నారు.

# ఏపీలో కిక్కే కిక్కు



**నెల్లూరు, అక్టోబరు 22, పెన్ పవర్:** కొత్త సీసా..కొత్త మందు..తగ్గిన రేటు. ఇక కిక్కే కిక్కు. ఏపీలో కొత్త మద్యం పాలసీ మందు బాబులకే కాదు..లిక్కర్ వ్యాపారులకు, ప్రభుత్వానికి కూడా మంచిరోజులు తీసుకొచ్చింది. గత ఐదేళ్లలో టేస్ట్ లేని మందు..నోటితో పలకలేని బ్రాండ్లు చూసి చిర్రెత్తిపోయిన మందుబాబులు..ఇప్పుడు లో కాస్ట్‌కే ప్రీమియం లిక్కర్‌ను తాగి ఎంజాయ్ చేస్తున్నారు. టెండర్లలో షాపులు దక్కించుకున్న వ్యాపారులకు కూడా మంచిగానే బిజినెస్ అవుతోంది. ఇక ప్రభుత్వానికి టెండర్ ఫీజ్ నుంచి సేల్స్ వరకు ఖజానాలో కాసులు వచ్చి పడుతూనే ఉన్నాయి.కొత్త లిక్కర్ షాపులు తెరుచుకుని వారం రోజులే అయింది. ఇప్పటికే రికార్డు స్థాయి సేల్స్ జరుగుతున్నాయి. ఏకంగా ఆరు వందల కోట్ల లిక్కర్ అమ్మకాలు జరిగినట్లు అంచనా. ఇలా తెరుచుకున్నాయో లేదో.. కొత్త మద్యం షాపులు సందడిగా మారాయి. పాత బ్రాండ్ల రావడంతో పాటు..రూ.99కే క్వార్టర్ మందు దొరుకుతుండటంతో ఫుల్ ఖుష్ అవుతున్నారు మందుబాబులు.అయితే కొన్ని షాపుల్లో ఇప్పటికీ కూడా రూ.99కే క్వార్టర్ మద్యం అందుబాటులో లేదు. రూ.145కు క్వార్టర్ మద్యం అంటూ షాపుల నిర్వహకులు అమ్మకాలు చేస్తున్నారు. ఈ విషయంలో కొంత అసంతృప్తి వ్యక్తమవుతున్నా వైన్ షాపుల దగ్గర రద్దీ మాత్రం తగ్గడం లేదు.ఏపీ ఆబ్కారీ శాఖకు కాసుల మత్తు కిక్కెస్తోంది. కొత్త మద్యం పాలసీ స్టార్టింగ్‌లోనే రికార్డు స్థాయి ఆదాయం రాబడుతోంది ఆబ్కారీ శాఖ. మద్యం అమ్మకాల్లో సరికొత్త రికార్డు సృష్టిస్తోంది. కొత్త లిక్కర్ షాపులు మొదలైన వారం రోజుల్లోనే రూ.6వందల కోట్లకు పైగా విలువ చేసే సరుకు గౌడన్ల నుంచి బయటకు వెళ్లింది.రాష్ట్రంలోని మద్యం డిపోల నుంచి 6లక్షల 77వేల 511 కేసుల మద్యం, లక్షా 94వేల 261 బీర్ల కేసులు అమ్మారు. బార్ల కంటే మందు బాబులు మద్యం షాపుల వైపే వెళ్తున్నారు. ఆబ్కారీ శాఖ ప్రకటించినట్లు రూ.99లకే క్వార్టర్ పూర్తిస్థాయిలో అందుబాటులో లేకపోయినా..ఇంకా కొన్ని షాపులు ప్రారంభించనప్పటికీ..అమ్మకాలు మాత్రం భారీగానే జరుగుతున్నాయి.గతంలో ప్రభుత్వ మద్యం షాపుల్లో కొన్ని బ్రాండ్లు మాత్రమే దొరికేవి. పైగా రేట్లు కూడా ఎక్కువే. దీంతో మద్యం ప్రియులు వైన్ షాపుల కంటే బార్లకే వెళ్లేవారు. వివిధ పన్నుల పేరుతో బార్లలో క్వార్టర్ బాటిల్‌కు రూ.80 వరకు వసూలు చేసేవారు బార్ల నిర్వహకులు. గత ప్రభుత్వంలో మద్యం షాపుల కంటే బార్లకే ఎక్కువ ఆదాయం వచ్చిందని చెప్పొచ్చు.కొత్త మద్యం పాలసీలో పాత బ్రాండ్లు వచ్చేశాయ్. ప్రీమియం బ్రాండ్లు కొన్ని అందుబాటులో ఉన్నాయ్. పైగా రేట్లు కూడా తక్కువే. దీంతో బార్ల కంటే వైన్‌షాపులకే వెళ్తున్నారు పబ్లిక్. ఇలాగే కొద్ది రోజులు కొనసాగితే మందుబాబులు షాపులకు అలవాటు పడతారనే టెన్షన్ బార్ల నిర్వహకుల్లో కనిపిస్తోంది. దీంతో క్వార్టర్ బాటిల్‌పై రూ.30 వరకు తగ్గిస్తే ఎలా ఉంటుందనే ఆలోచన చేస్తున్నారు.కొత్త మద్యం పాలసీతో ప్రభుత్వానికి అయితే ఆదాయం భారీగా పెరిగింది. టెండర్ ఫీజు రూపంలోనే ప్రభుత్వానికి దాదాపు రూ.18 వందల కోట్ల ఆదాయం వచ్చింది. ఇప్పుడు రికార్డు స్థాయి లిక్కర్ సేల్స్‌తోనూ ఆబ్కారీ శాఖ ఇన్‌కమ్ పెరిగిపోయింది. ఇలా కొత్త లిక్కర్ స్కీమ్ ఇటు జనాలకు..అటు వ్యాపారులకు..ప్రభుత్వానికి అందరికీ ఉపయోగకరంగా మారింది.

**కొత్త నిబంధనలతో చిక్కులు**

ధ్రప్రదేశ్ లో కొత్త ఎక్సైజ్ పాలసీ మద్యం దుకాణదారులకు లాభాల పంట తెచ్చిపెడుతుంది. అదే సమయలో ప్రజల ఆరోగ్యాలను చెడగొడుతుంది. వైన్ షాపులు నిబంధనలకు విరుద్ధంగా పనిచేస్తున్నప్పటికీ ఎక్సైజ్ శాఖ అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదు. చూసీ చూడనట్లు కొందరు వదలిస్తున్నారు. మరికొందరు ఎక్సైజ్ సిబ్బంది చేతివాటం ప్రదర్శిస్తున్నారు. వైన్ షాపుల్లోనే బహిరంగంగా మద్యాన్ని సేవిస్తుండటం, అనుమతి లేకుండా పర్మిట్ రూమ్‌లను ఏర్పాటు చేసుకోవడం, అక్కడే బార్ తరహా వాతావరణం నెలకొల్పడంతో తాగుబోతులను ఆకట్టుకునేందుకు ఎక్కువగా మద్యం దుకాణాలు ప్రయత్నిస్తున్నాయి. దీంతో కొన్ని చోట్ల ప్రజలు తిరగబడుతున్నారు. మద్యం దుకాణాల వద్దనే మంచింగ్ కోసం ఫుడ్ స్టాల్స్ ను కూడా ఏర్పాటు చేసుకుని బహిరంగంగా మద్యాన్ని సేవిస్తున్నప్పటికీ ఎక్సైజ్ అధికారులు పట్టించుకోవడం లేదు. మద్యం దుకాణల్లోనే వాటర్ బాటిల్స్ తో పాటు సోడాలు కూడా విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. నిబంధనల ప్రకారం వైన్ షాపుల వద్ద మద్యాన్ని సేవించకూడదు. పర్మిట్ రూంలకు ప్రభుత్వం నుంచి లైసెన్స్ పొందిన తర్వాతనే వాటిని నడుపుకోవాల్సి ఉంది. అయితే కొత్తగా ప్రారంభించిన మద్యం దుకాణాల్లో ఎక్కువ శాతం అంటే విజయవాడ, విశాఖపట్నం, తిరుపతి వంటి నగరాల్లో మాత్రమే కాకుండా రూరల్ ఏరియాల్లోనూ పర్మిట్ రూంలను ఏర్పాటు చేసుకున్నారుమద్యం అక్కడే సేవిస్తూ అక్కడే కొందరు ఉంటున్నారు. ఈ సందర్భంగా కొన్ని చోట్ల ఘర్షణలు కూడా తలెత్తుతున్నాయి. సొంత వాహనాలను తీసుకు వచ్చి అక్కడే గంటల పాటు కూర్చుని మద్యం తాగుతుండటంతో ట్రాఫిక్ సమస్యలు కూడా తలెత్తుతున్నాయి. సిట్టింగ్ ల కోసం ప్రత్యేకంగా వైన్ షాపుల పక్కనే షెడ్లను ఏర్పాటు చేసుకున్నారు. అయినా ఎక్సైజ్ శాఖ అధికారులు పట్టించుకోవడం లేదన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం ఆదాయం కోసం ప్రవేశపెట్టిన కొత్త పాలసీతో సర్కార్ కు ఏమో కాని వైన్ షాపుల యజమానులకు మాత్రం కాసుల పంట పండుతోంది. లక్షలు వెచ్చించి షాపులు దక్కించుకున్న వారు వెంటనే దానిని తిరిగి సంపాదించుకునే ప్రయత్నంలో అడ్డదారులు తొక్కుతున్నారు. ఇప్పటికైనా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# శివారు గ్రామాల్లో తగ్గిన మద్యం అమ్మకాలు



**విజయవాడ, అక్టోబరు 22, పెన్ పవర్:** ఏపీలో కొత్త మద్యం పాలసీ అమల్లోకి వచ్చిన సంగతి తెలిసిందే. ఇటీవలె ప్రైవేట్ మద్యం షాపులు ఓపెన్ అయ్యాయి. కస్టమర్లకు నచ్చిన మద్యం విక్రయిస్తున్నారు. ఏపీలో నాణ్యమైన మద్యం దొరుకుతుండడంతో సరిహద్దు గ్రామాల్లోని తెలంగాణ వైన్ షాపుల్లో మద్యం విక్రయాలు తగ్గినట్లు తెలుస్తోంది.ఏపీలో మందుబాబులు... ఎన్నాళ్లో వేచిన ఉదయం, ఈనాడే ఎదురవుతుంటే అంటూ ఫుల్ ఖుషీ అవుతున్నారు. కళ్ల ముందు క్వాలిటీ మద్యం కనిపిస్తుంటే ఆ ఆనందం చెప్పలేనంత అంటున్నారు. అయితే ధరల విషయం మాత్రం మందుబాబులు కాస్త అసంతృప్తితో ఉన్నారు. క్వాలిటీ మద్యం అయితే దొరుకుతుంది కానీ ధరలు మాత్రం తగ్గలేదంటున్నారు. మరికొన్ని రోజుల్లో మద్యం ధరలు తగ్గుతాయని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. ఏపీలో ఇటీవల కొత్త మద్యం పాలసీ ప్రారంభం అయ్యింది. వైసీపీ హయాంలోని ప్రభుత్వ మద్యం దుకాణాలను రద్దు చేసి, ప్రైవేట్ వారికి లాటరీ విధానంలో అందించింది కూటమి ప్రభుత్వం. ప్రైవేట్ మద్యం షాపుల నుంచి ప్రభుత్వానికి భారీగానే ఆదాయం వస్తుంది.రెండేళ్ల పాటు కొత్త మద్యం పాలసీ అమల్లో ఉంటుంది. ఇక మద్యం షాపులు దక్కించుకున్న వారికి సిండికేట్ల బాధ తప్పడంలేదు. ఎమ్మెల్యేలు, వారి అనుచరులకు వాటాలు ఇవ్వాలన్సి పరిస్థితులు ఉన్నాయని అంటున్నారు. మద్యం లాభసాటి వ్యాపారం కాబట్టి షాపులు దక్కించుకున్న వారు...వాటాలు ఇచ్చేందుకు సిద్ధమయ్యారు. ఇన్నాళ్లు నాసిరకం మద్యం తాగలేక పక్క రాష్ట్రాల వైపు చూసేవాళ్లమని, ఇక ఏపీలోనే నాణ్యమైన మందు దొరుకుతుందంటున్నారు. గత ప్రభుత్వ హయాంలో ఎవరైనా తెలంగాణ నుంచి ఏపీకి వస్తుంటే...ఫలానా మద్యం తీసుకురా అని చెప్పేవారమని, ఇప్పుడు ఆ పరిస్థితి మారిందంటున్నారు. తెలంగాణ సరిహద్దు గ్రామాల వారు... బోర్డర్ దాటి వెళ్లి బ్రాండెడ్ మద్యం తాగివచ్చే వారు. దీంతో తెలంగాణలో బ్రాండెడ్ బ్రాండ్ల మద్యం అమ్మకాలు జోరుగా సాగేవి. గత వారం రోజులుగా తెలంగాణ సరిహద్దు గ్రామాల్లో మద్యం అమ్మకాలు మునుపటి కంటే కాస్త తగ్గాయని వ్యాపారులు అంటున్నారు.ఏపీ సరిహద్దు గ్రామాల్లోని తెలంగాణ మద్యం షాపుల్లో నిత్యం రూ.1.50 లక్షల నుంచి రూ.2 లక్షల వరకు అదనపు లిక్కర్ విక్రయాలు జరిగేవి. ఏపీలో కొత్త మద్యం పాలసీ అందుబాటులోకి రావడం, బ్రాండెడ్ మద్యం దొరుకుతుండడంతో బోర్డర్ సమీపంలోని తెలంగాణ మద్యం షాపుల్లో విక్రయాలు కాస్త తగ్గాయని సమాచారం. తెలంగాణ సరిహద్దు ప్రాంతంలోని సత్తుపల్లి, అశ్వారావుపేట, భద్రాచలం, మధిర, కోదాడ, హుజుర్‌నగర్, మిర్యాలగూడ, నాగార్జునసాగర్ నియోజకవర్గాలలో మద్యం విక్రయాలు మందగించాని తెలుస్తోంది. కోదాడ, హుజుర్‌నగర్ నియోజకవర్గాల్లో సరిహద్దు ప్రాంతంలో 12 మద్యం దుకాణాలు ఉండగా... ఒక్కో షాపులో రోజుకు రూ1.50 లక్షల నుంచి రూ.2 లక్షల వరకు ఏపీ మందుబాబు బ్రాండెడ్ మద్యాన్ని విక్రయించేవారు. ఈ లెక్కన అన్ని షాపుల్లో రోజుకు రూ.24 లక్షలు, నెలకు రూ.7 కోట్ల పైగా ఏపీ మందుబాబులు మద్యం కొనుగోలు చేసేవారు. ఇప్పుడు ఈ విక్రయాలు తగ్గాయని అక్కడి వ్యాపారులు అంటున్నారు.ఏపీ, తెలంగాణలో మద్యం ధరలు పోలిస్తే... ప్రస్తుతం ఏపీలోనే మద్యం ధరలు అధికంగా ఉన్నాయి. క్వార్టర్ లో రూ.10 నుంచి 20, ఫుల్ రూ.50 నుంచి రూ.100 ఏపీలో అధికంగా ఉన్నాయి. అయితే ఇన్నాళ్లు మద్యం నాణ్యత బాగోలేక, తెలంగాణ సరిహద్దు గ్రామాలకు వెళ్లి అక్కడ మద్యం కొనుగోలు చేసేవారు. ఇప్పుడు ఏపీలో నాణ్యమైన మద్యం దొరుకుతుండడంతో... ఖర్చును లెక్కచేయడంలేదు మద్యం ప్రియులు. ఇదిలా ఉంటే త్వరలోనే తెలంగాణ కూడా మద్యం ధరలు పెరిగే అవకాశం ఉందని వార్తలు వస్తున్నారు. క్వార్టర్ రూ.20, బీరుపై రూ.10 పెంచే యోచనలో తెలంగాణ ఎక్సైజ్ శాఖ ఉందని తెలుస్తోంది. ఏపీలో ఈనెల 26వ తేదీ తర్వాత మద్యం ధరల్లో మార్పులు వచ్చే అవకాశం ఉందని సమాచారం.

# వచ్చేసిన టెంపుల్ టూర్ ప్యాకేజీ

**కాకినాడ, అక్టోబరు 22, పెన్ పవర్:** అక్టోబర్ 26 నుంచి ఏపీ టూరిజం టెంపుల్ టూర్ ప్యాకేజీ అందుబాటులోకి తీసుకొస్తుంది. ఈ టూర్ ప్యాకేజీలో ఒక రోజులో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో 6 ఆధ్యాత్మిక ఆలయాలను కవర్ చేయవచ్చు.ఏపీ టూరిజం అక్టోబర్ 26 నుంచి ఆధ్యాత్మిక యాత్రకు శ్రీకారం చుట్టనుంది. ఈ మేరకు రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కుందల దుర్గేష్ ఓ ప్రకటన చేశారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని ప్రముఖ దేవాలయాలు, పంచారామ క్షేత్రాలను కవర్ చేస్తూ ఒక రోజు వీకెండ్ టూర్ ప్యాకేజీకి అందుబాటులోకి తెస్తున్నామని మంత్రి తెలిపారు. 6 పుణ్య క్షేత్రాలతో ఆధ్యాత్మిక టూర్ ప్యాకేజీ ప్రవేశపెట్టాలని నిర్ణయించామన్నారు. తూర్పుగోదావరి జిల్లాలోని కోరుకొండ, అన్నవరం, పిఠాపురం, సామర్లకోట, ద్రాక్షారామం, వాడపల్లి ఆలయాలను కలుపుతూ ప్రతి శనివారం ఈ టూర్ ప్యాకేజీ అందుబాటులో ఉంటుందన్నారు. ఇందుకోసం ఏపీ టూరిజం ప్రత్యేక బస్సులు నడుపుతుందన్నారు.భక్తులు, పర్యాటకుల రద్దీ, డిమాండ్ దృష్ట్యా ఆదివారం కూడా బస్సులు ఏర్పాటు చేస్తామని మంత్రి దుర్గేష్ తెలిపారు. రాజమండ్రిలోని సరస్వతీ ఘాట్ వద్ద టూరిజం శాఖ ఆఫీస్ నుంచి ఉదయం 6 గంటలకు బస్సులు బయలుదేరి, తిరిగి రాత్రి 7.30గంటలకు ప్రయాణం ముగుస్తుందన్నారు. అతి త్వరలోనే ఈ బస్సులను ప్రారంభిస్తామన్నారు. ఈ టూర్ ప్యాకేజీలో పెద్దలకు రూ.1,000, 3 నుంచి 10 ఏళ్ల వయస్సు గల పిల్లలకు రూ. 800 టికెట్ ధరగా నిర్ణయించామన్నారు. ఆధ్యాత్మిక ప్రదేశాలు, ప్రకృతి



అందాలను వీక్షిస్తూ సాగే ఈ టూర్ ప్యాకేజీ పర్యాటకులను ఆకట్టుకుంటుందన్నారు.ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో ప్రసిద్ధి చెందిన, పురాతన క్షేత్రమైన కోరుకొండ స్వయం భూ శ్రీ లక్ష్మి నర్సింహాస్వామిని ముందుగా దర్శించుకుంటారు. అనంతరం రత్నగిరి కొండపై వెలసిన అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి దేవాలయాన్ని దర్శనించారు. ఆ తర్వాత పాదగయ తీర్థంగా పేరొందిన పిఠాపురం శ్రీ కుక్కుటేశ్వరస్వామి ఆలయం, పంచారామ క్షేత్రాల్లో ఒకటైన సామర్లకోట శ్రీ చాళుక్య కుమారరామ భీమేశ్వరస్వామి ఆలయాన్ని పర్యాటకులు దర్శించుకుంటారు. సామర్లకోట ఆలయంలో మధ్యాహ్నం అన్న ప్రసాదాలు స్వీకరిస్తారు.అనంతరం శైవ క్షేత్రం ద్రాక్షారామంలోని భీమేశ్వరస్వామి ఆలయాన్ని సందర్శిస్తారు. ఆ తర్వాత కోనసీమ తిరుపతి, ఏడు శనివారాల వెంకన్న వాడపల్లి వెంకటేశ్వరస్వామి దేవాలయాన్ని సందర్శించుకుంటారు. అక్టోబర్ 26 నుంచి ఈ టూర్ బస్సులు పర్యాటకులకు అందుబాటులోకి తీసుకురానున్నాయని మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు.ప్రతి శనివారం రాజమండ్రి సరస్వతీ ఘాట్ వద్ద పర్యాటక శాఖ ఆఫీసు వద్ద నుంచి ఉదయం 6 గంటలకు బస్సులు బయలుదేరి కోరుకొండ, అన్నవరం, పిఠాపురం, సామర్లకోట, ద్రాక్షారామం, వాడపల్లి ఆలయాలను సందర్శించి, రాత్రి 7.00 గంటలకు రాజమండ్రి హేవలాక్ బ్రిడ్జి దగ్గర పుష్కర్ ఘాట్‌కు చేరుకుంటాయి. పర్యాటకులు గోదావరి నది హారతి తిలకించేలా ఏర్పాట్లు చేస్తారు. రాత్రి 7.30 గంటలకు రాజమండ్రి ఇన్‌ఫర్మేషన్ అండ్ రిజర్వేషన్ కౌంటర్ కార్యాలయం వద్దకు పర్యాటకులను తీసుకొస్తారు. దీంతో టూర్ పూర్తవుతుంది. 18 మంది సీటింగ్ సామర్థ్యంతో బస్సులు అందుబాటులో ఉంటాయని మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. ప్రకృతి అందాలను వీక్షిస్తూ సాగే ఆధ్యాత్మిక యాత్ర భక్తులకు మాసిక ఆనందాన్ని కలిగిస్తాయన్నారు. సమూహాలుగా భక్తులు సంప్రదిస్తే ప్రత్యేక బస్సులు ఏర్పాటుచేస్తామన్నారు.ఈ టూర్ ప్యాకేజీ కోసం పర్యాటకులు ఏపీ టూరిజం వెబ్ సైట్ ష్ట్రబిబిజూబ://బినీబీతీతిబఎ.జీజూ.ఱనీల.తిని/బినీబీతీబ లేదా ఫోన్ నెంబర్ ను 180042545454 సంప్రదించవచ్చు

# రైతులకు 90శాతం సబ్సిడీపై డ్రిప్ పరికరాలు



**పలమనేరు అక్టోబరు 22,(పెన్ పవర్)**

గంగవరం మండలం లోని గుండుగళ్ళు రైతు సేవాకేంద్రం నందు రైతులకు పొలంబడి కార్యక్రమం నిర్వహించారు.ఈసందర్భంగా ఎడిఏ శివకుమార్ మాట్లాడుతూ..రాష్ట్రప్రభుత్వం రైతులకు అందించే డ్రిప్ పరికరాలు 90 శాతం సబ్సిడీపై అందిస్తామని,అలాగే సేంద్రియ వ్యవసాయంపై అవగాహన కల్పించారు.వరిలో ఎక్కువగా యూరియా వేయడం వలన చీడపీడలు ఎక్కువగా ఉంటాయని,కావున యూరియాను 90కేజీలు ఎకరాకు పిచికారీ చేయాలని ఆయన అన్నారు. ఇందులో సర్పంచ్ వెంకటరమణ,ముప్పవెంకట రమణ,ఎంపీపీ వెంకటరమణ నాయకులు జయసింహ, వ్యవసాయ శాఖా అధికారిని హేమలత తదితరులు పాల్గొన్నారు.

# పారిశుధ్య పనులు సక్రమంగా జరిగే విధంగా చూడాలి

**అంటు వ్యాధులు పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలి**

**ఎంపీడీవో జి రాజకుమార్**



**త్రిపురాంతకం పెన్ పవర్ అక్టోబర్ 22**

త్రిపురాంతకం మండలంలో మండల పరిషత్ కార్యాలయం నందు జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా తెలిపిన ఆదేశముల మేరకు త్రిపురాంతకం మండలం ఎంపిడిఓ జి రాజ్ కుమార్ అధ్యక్షతన మండలం పంచాయతీ కార్యదర్శులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్స్, ఏఎన్ఎం స్ లు,ఐసీడీస్ సిబ్బంది మరియు పారిశుధ్య కార్మికులతో పారిశుధ్య నిర్వహణ పై సమన్వయ సమావేశం నిర్వహించడం జరిగినది.ఈ సందర్భంగా ఎంపీడీవో జి రాజ్ కుమార్ మాట్లాడుతూ గ్రామాలలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పారిశుధ్య నిర్వహణ కార్యక్రమాలు నిర్వహించాలని అదేవిధంగా గ్రామ పంచాయతీలలోని పాఠశాలలో వసతి గృహాలలో మరియు అంగన్వాడీ కేంద్రాలలో సురక్షిత త్రాగు నీరు పరిశుభ్రమైన మధ్యాహ్న భోజనం అందించాలని మరియు గ్రామాలలో వీధి దీపాల ఉండేటట్లుగా కూడా చేపట్టాలని అధికారులను ఆదేశించారు.ఈకార్యక్రమంలో ఈపీ ఓఆర్డి, రామ సుబ్బయ్య,మండల విద్యా%ఇ% వైద్య శాఖల అధికారులు, ఆర్డబ్ల్యుసిఏఈ , సంక్షేమ వసతి గృహాల వార్డెన్స్, ఐసీడీఎస్ సూపర్వైజర్స్ మరియు ఇతర శాఖల అధికారులు పాల్గొనడం జరిగింది.

# తలలు పట్టుకుంటున్న పత్తి రైతులు



**కరీంనగర్, అక్టోబరు 22, పెన్ పవర్:** కరీంనగర్ జిల్లా జమ్మికుంట కాటన్ వ్యవసాయ మార్కెట్ యార్డ్‌కు గత వారం నుండి కొత్త పత్తి కొనుగోళ్లు ప్రారంభమయ్యాయి. అయితే..ఇప్పుడు..ఇప్పుడే పత్తి మార్కెట్‌లోకి వస్తుంది. అయితే..పత్తికి కనీస మద్దతు ధరను కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.. క్వింటల్‌కు రూ.7521 ప్రభుత్వం ప్రకటించింది.అయితే ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకు కూడా కొనుగోలు చేయడం లేదని రైతుల నుంచి విమర్శలు వ్యక్తమవుతున్నాయి. నాణ్యత పేరుతో 7 వేల లోపే కొనుగోలు చేస్తున్నట్లు రైతులు పేర్కొన్నారు. అయితే గత సంవత్సరంతో పోలిస్తే పత్తి ధరలు తక్కువగా ఉన్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఆరుగాలం కష్టపడి పండించిన పంటకు గిట్టుబాటు ధర రావడం లేదంటూ ఆందోళన చెందుతున్నారు. కూలి రేట్లు పురుగుమందుల ధరలు ఎరువుల ధరలు అధికంగా పెరిగిపోయాయి. అంతేకాకుండా ప్రతికూల వాతావరణంతో దిగుబడి తగ్గింది. మద్దతు ధర రూ.8 వేల నుంచి 9వేల వరకు ఉండే విధంగా ప్రభుత్వం చొరవ తీసుకోవాలని రైతుల కోరుతున్నారు. అయితే మార్కెట్లో ఇప్పటికీ సీసీఐ కొనుగోలు ప్రారంభించలేదు. టెండర్లు పూర్తి అయ్యాయని 10 కాటన్ మిల్లులలో సీసీఐ కొనుగోలు వారం రోజుల్లో ప్రారంభిస్తామని అధికారులు చెబుతున్నారు. అయితే ప్రైవేట్ వ్యాపారులు ఇష్టరాజ్యంగా కొనుగోలు చేస్తున్నారు. ఈ ధరతో పెట్టుబడి కూడా రావడం లేదని రైతులు చెబుతున్నారు. మెజారిటీ మార్కెట్లలో ఇంకా పత్తి కొనుగోలు చేయలేదు. పత్తి ధర తగ్గడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.